RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత్ శక్తి®



తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN
Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal
సంపుటి: 19 సంచిక:233 హైదరాబాద్, శుక్రవారం, 21 మార్చి 2025 పేజీలు: 12 వెల: 1.00



## నెల రోజుల్లో గ్రూప్-2, 3 నియామకాలు పూర్తి చేస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: సీఎం పదవి చేపట్టడం కన్నా.. జడ్పీటీసీగా గెలిచినప్పుడే ఎక్కువ ఆనందం కలిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మొదటిసారిగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన 'ప్రజాపాలనలో కొలువుల పండగ' కార్యక్రమంలో ఆయన పాల్గొని 'బిల్డ్ నౌ పోర్టల్'ను ప్రారంభించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక శాఖల్లో కారుణ్య నియామకాలకు సంబంధించి 922 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. కారుణ్య నియామకాలు క్రమం తప్పకుండా చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు.

"కారుణ్య నియామకాలు మీ హక్కు. గత ప్రభుత్వం కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం వల్ల మీరు పదేళ్లు నష్టపోయారు. జాబ్ క్యాలెండర్‌తో పాటుగా కారుణ్య నియామకాలు కూడా ఇవ్వాల్సిందే. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిది. స్వరాష్ట్రం వచ్చినా నిరుద్యోగుల కల నెరవేరలేదు. పేదలు, బడుగుబలహీన వర్గాలవారే పోటీ పరీక్షలకు సిద్ధమవుతారు. నిరుద్యోగుల బాధలను ప్రజా ప్రభుత్వం గుర్తించింది. అందుకే ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చాం.

నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే భారాస ఓడిపోయింది. మాకు ఉద్యోగాలు ఇవ్వని మీకు ఉద్యోగాలు ఎందుకని నిరుద్యోగులు భారాసను ఓడించారు. కారుణ్య నియామకాలపై మాట్లాడే హక్కు భారాసకు లేదు. నిరుద్యోగుల బాధలు నాకు తెలుసు. ఉద్యోగ ఖాళీలను పెండింగ్ పెట్టొద్దని ఆదేశాలిచ్చా. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలోనే ఫలితాలు ఇచ్చాం. 30, 40 రోజుల్లో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగాల నియామకాలు పూర్తి చేస్తాం. ఉద్యోగాలు ఇచ్చినా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయి"అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.




## బెట్టింగ్ యాప్స్ వ్యవహారం.. రానా, విజయ్ దేవరకొండ సహా పలువురు సినీ ప్రముఖులపై కేసు

%హైదరాబాద్: బెట్టింగ్ యాప్స్ (వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆ యాప్‌లను ప్రమోట్ చేసిన వారిలో ఉన్న ప్రముఖ నటీనటులపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. నటీనటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు సహా మొత్తం 25 మంది ఈ జాబితాలో ఉన్నారు.

సినీ ప్రముఖుల జాబితాలో రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, ప్రణీత, నిధి అగర్వాల్ ఉన్నారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లలో అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, శ్రీముఖి, వర్షిణి సౌందరరాజన్, వాసంతి కృష్ణన్, శోభా శెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పండు, పద్మావతి, ఇమ్రాన్‌ఖాన్, విష్ణు ప్రియ, హర్ష సాయి, బయ్యా సన్నీ యాదవ్, యాంకర్ శ్యామల, టేస్టీ తేజ, రీతూ చౌదరి, బండారు సుప్రీత ఉన్నారు. మియాపూర్ వాసి ప్రమోద్ శర్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## 2026 నాటికి మావోయిస్టు రహితంగా భారత్: ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్లపై అమిత్ షా

%దిల్లీ: ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన కాల్పుల్లో ( 22 మావోయిస్టులు ( మృతి చెందిన ఘటనపై కేంద్రమంత్రి అమిత్ షా ( స్పందించారు. భారత్‌ను నక్సల్ రహిత దేశంగా మార్చేందుకు చేపట్టిన ఆపరేషన్‌లో ఇది మరో పెద్ద విజయమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నక్సలైట్ల పట్ల కఠిన వైఖరి అవలంబిస్తోందని పేర్కొన్నారు. "అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తున్నా కొందరు నక్సలైట్లు లొంగిపోవడం లేదు. అలాంటి వారి పట్ల మోదీ సర్కార్ కఠిన వైఖరి అవలంబిస్తోంది. ఈనాడు మన సైనికులు 'నక్సల్ ముక్త్ భారత్ అభియాన్' దిశలో మరో పెద్ద విజయాన్ని సాధించారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాంకెర్‌లలో మన భద్రతా దళాలు నిర్వహించిన రెండు వేర్వేరు ఆపరేషన్లలో 22 మంది నక్సలైట్లు హతమయ్యారు. 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుంది" అని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా అమిత్ షా పేర్కొన్నారు. కాగా.. ఒకే రోజు బీజాపూర్, కాంకెర్ జిల్లాల్లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఈ కాల్పుల్లో 22 మంది నక్సలైట్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఎదురు కాల్పుల్లో ఓ జవాను అమరుడయ్యారు. ఈ విషయాన్ని అధికారులు వెల్లడించారు. బీజాపుర్ - దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న గంగలూరు పరిధి అండ్రి అడవుల్లో నక్సల్స్ నక్కినట్లు నిఘా సమాచారం వచ్చింది. దీంతో జిల్లాల నుంచి సంయుక్త బలగాలు గురువారం ఉదయం నుంచి అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య భారీ ఎదురుకాల్పులు జరిగాయి. ఈ నేపథ్యంలోనే స్పందించిన అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు.



## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్లు.. 30 మంది మావోయిస్టుల మృతి

ఛత్తీస్‌గఢ్, మార్చి 20: మావోయిస్టులకు (%వీఖశీఅర్%) మరోసారి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ - దంతేవాడ జిల్లా సరహిద్దులో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 22 మంది మావోయిస్టులు మృతి చెందారు. బీజాపూర్ - దంతేవాడ జిల్లా సరిహద్దులోని గంగలూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్‌కు జాయింట్ టీమ్ బయలుదేరింది. ఆపరేషన్ సమయంలో భద్రతబలగాలకు మావోయిస్టులు ఎదురుపడ్డారు. దీంతో ఈరోజు (గురువారం) ఉదయం 7 గంటల నుంచి మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య నిరంతర కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 22 మంది మావోయిస్టులు మరణించగా.. ఘటనస్థలంలో భారీగా ఆయుధాలు లభ్యమయ్యాయి.

ఎన్‌కౌంటర్ స్థలం నుంచి భారీ మొత్తంలో ఆటోమేటిక్ ఆయుధాలు, మందుగుండు సామగ్రితో పాటు పద్దెనిమిది మంది నక్సలైట్ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే బీజాపూర్ డీఆర్జీకి చెందిన ఒక సైనికుడు ఎన్‌కౌంటర్‌లో వీరమరణం పొందాడు. ఘటనా స్థలంలో ఎన్‌కౌంటర్, సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి. ఇక... వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బతగులుతోంది. ఆపరేషన్ ఖగార్



పేరుతో మావోయిస్టు పార్టీని పూర్తిగా నిర్మూలించేందుకు చేపట్టిన ఆపరేషన్ దూకుడుగా కొనసాగుతోంది. ఈరోజు బీజాపూర్‌లో అతిభారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఇప్పటి వరకు 22 మంది మావోలు హతమవగా.. ఇంకా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనా స్థలం చుట్టూ సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది.

దేశంలో మావోయిస్టు పార్టీలను వచ్చే ఏడాది మార్చి 31 నాటికి పూర్తిగా నిర్మూలిస్తామన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా శపథంలో భాగంగా గత ఏడాది జనవరిలో ఆపరేషన్ కగార్ మొదలైంది. ఇప్పటి వరకు 300లకు పైగా మావోయిస్టులు హతమైనట్లు కేంద్ర హోంశాఖ అధికారులు చెబుతున్నారు. తెలంగాణ సరిహద్దుగా ఉన్న బీజాపూర్ జిల్లాలో పెద్దఎత్తున ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది. ముఖ్యంగా మావోయిస్టు కంచుకోటగా ఉన్న బస్తర్ ప్రాంతమే టార్గెట్‌గా ఆపరేషన్ కొనసాగుతోంది. అటు తెలంగాణలో కూడా భారీ హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఛత్తీస్‌గఢ్‌లో భారీగా అణచివేత ఉండటంతో తెలంగాణలో మావోయిస్టులు ప్రవేశించకుండా గ్రేహౌండ్స్ బలగాలు కూంబింగ్ చేస్తున్నారు.

## ఎంఐఎంపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందా..? : కేటీఆర్

ఎ సూర్యాపేట : సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి చెప్పిన ఏతుల వెంకటయ్య కథ విని కాంగ్రెస్ ప్రభుత్వానికి బర్దాష్ కాలేదు.. అందుకే ఆయనను సస్పెండ్ చేశారు అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మరి ఇది అసెంబ్లీ.. గాంధీ భవన్ కాదు అన్న ఎంఐఎం ఎమ్మెల్యేపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందా..? అని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

స్పీకర్ పదవికి కుల, మత పట్టింపులు ఉండవు. స్పీకర్ పదవి అంటే బీఆర్ఎస్‌కు ఎంతో గౌరవం. ప్రసాద్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంలో మా పాత్ర కూడా ఉంది. శాసనసభ మన అందరిదీ అన్న జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేస్తే, గాంధీభవన్ లెక్క సభను నడుపుతున్నారని అన్న అక్బరుద్దీన్ ఓవైసీ మీద చర్యలు తీసుకోలేదు. మజ్లిస్ మీద చర్య తీసుకునే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదా..? పంచ పాండవుల మాదిరి ఆ కౌరవసభలో 100 మందిని ఎదుర్కొంటున్నది కేసీఆర్ గులాబీ దండు మాత్రమే అని కేటీఆర్ తెలిపారుప్రతి గ్రామం నుంచి వరంగల్ సభకు కార్యకర్తలు తరలి రావాలి. గులాబీ జెండా కప్పుకున్న ప్రతి బిడ్డ వరంగల్ రావాలి. వరంగల్ సభ తర్వాత మే నెలలో పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభమవుతుంది. కొత్త కమిటీలను పటిష్టంగా నిర్మించుకుందాం. గ్రామస్థాయి వార్డు స్థాయి, బూత్ స్థాయి, రాష్ట్ర కమిటీ దాకా అద్భుతంగా కమిటీలను ఏర్పాటు చేసుకుందాం. కష్టకాలంలో పార్టీనే నమ్ముకొని ఉన్న వారికే పెద్దపీట వేస్తాం. వారికే అవకాశాలు ఇస్తాం. చిన్న పెద్ద అనే తేడా పార్టీలో లేదు. పార్టీ ఆఫీసులను చైతన్య కేంద్రంగా మార్చుకొని కార్యకర్తలకు అద్భుతంగా శిక్షణ ఇస్తాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## హైడ్రాకు హైకోర్టు తలంటు... పెద్దవాళ్లవి మీకు కనపించవా...

హైదరబాద్, మార్చి 20,



గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం హైడ్రా వ్యవస్థను తీసుకొచ్చారు. ఇప్పటికే వందల అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు నేలమట్టం చేశారు. అయితే హైడ్రా పూర్తిగా పక్షపాతంగా వ్యవహరిస్తుందని.. డబ్బున్న బిల్డర్లను వదిలేసి పేదల ఇండ్లను కూల్చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయమై పలువురు హైకోర్టును ఆశ్రయించగా.. పలు సందర్భాల్లో హైకోర్టు హైడ్రా తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. తాజాగా మరోసారి హైడ్రాపై తెలంగాణ హైకోర్టు ఫైరయిందిపేదలకు చెందిన అక్రమ నిర్మాణాలను కూల్చివేయడంతో సరిపెట్టడం కాదని.. పెద్దల నిర్మాణాలను తాకి చూడాలని హైడ్రాను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేసింది. పేదలకు వర్తించే చట్టాలు పెద్దలకు వర్తించవా? అని నిలదీసింది. సంపన్నులకు ఏమైనా ప్రత్యేక చట్టాలున్నాయా అని ప్రశ్నించింది. రికివాడల్లో అక్రమ నిర్మాణాలను కూల్చివేసి పేపర్లలో ఫొటోలు వేయించుకోవడం కాదని.. సంపన్నులు ఉండే దుర్గం చెరువు, మియాపూర్ చెరువుల్లో ఆక్రమణలనూ తొలగించాలని.. అప్పుడే ప్రజాప్రయోజనాలను పరిరక్షించినట్లవుతుందని అన్నారుహైదరాబాద్ శివారు రాజేంద్రనగర్ మండలం అత్తాపూర్‌లోని పలు సర్వే నంబర్లలో ఉన్న 6.10 ఎకరాల స్థలానికి సంబంధించి అక్రమ నిర్మాణాలంటూ స్థానిక ఎమ్మార్వో జారీ చేసిన నోటీసులను సవాలు చేస్తూ షామ్స్ ఫాతిమాఖాన్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సి.వి.భాస్కర్‌రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. వక్ఫ్ బోర్డు సీఈవో రాసిన లేఖ ఆధారంగా వాల్టా చట్టం కింద ఎమ్మార్వో నోటీసులు జారీ చేయటం చెల్లదని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు. ప్రభుత్వ న్యాయవాది కలుగజేసుకొని.. మీరాలం చెరువు ఆక్రమణలపై ఇప్పటికే ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైందన్నారు. ఆ పిటిషన్‌లోని ఉత్తర్వుల ప్రకారం సదరు సర్వే నెంబర్లలోని ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.దీనిపై న్యాయమూర్తి జస్టిస్ భాస్కర్ రెడ్డి స్పందిస్తూ.. ఒకప్పుడు హైదరాబాద్ సిటీ ఆఫ్ లేక్స్‌గా ఉండేదని.. అప్పుడు 2,200 చెరువులుటే ప్రస్తుతం 180 కూడా లేవని అసహనం వ్యక్తం చేశారు. ప్రస్తుతం చెరువుల పరిరక్షణకు హైడ్రా చర్యలు తీసుకుంటోందని.. కాకపోతే మురికివాడల్లోని పేదల అక్రమ నిర్మాణాలనే కాకుండా పెద్దలు చేపట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చాలని సూచించింది. అప్పుడే ప్రజలకు మేలు చేసినట్లవుతుందన్నారు. మీరాలం చెరువుకు సంబంధించి పిటిషనర్ అభ్యంతరాలు లేవనెత్తగా.. ఇరిగేషన్, రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్త సర్వే నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. ఆ భూమి వక్ఫ్‌బోర్డుదని తేలితే ఆక్రమణల తొలగింపు బాధ్యతలను హైడ్రాకు కాకుండా వక్ఫ్‌బోర్డుకు వదిలేయాలంటూ పిటిషన్‌పై విచారణను హైకోర్టు మూసేసింది.

భారత శక్తి
VOICE OF INDIAN

# బెట్టింగ్ మాఫియాలకు చెక్....

ఒకర్ని చూసి మరొకరు. ఈజీ మనీ. ప్రమోషన్ చేసేద్దాం, పైసలు పట్టేద్దాం. ఇదీ గత కొన్నాళ్లుగా సోషల్ మీడియాలో ఇన్ ఫ్లుయెన్సర్లు వ్యవహరిస్తున్న తీరు. తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ పుట్ట పగలడంతో చాలా మంది ఫోన్లు స్విచాఫ్ చేసుకుని అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఇంకొందరైతే.. తమకు తెలియకుండా చేశాం.. క్షమించాలంటూ వీడియోలు రిలీజ్ చేస్తున్నారు. ఇంకొందరు బెట్టింగ్ యాప్ ప్రమోషన్లు చేసినా చేయలేదని ఇంకా బుకాయించే పరిస్థితిలో ఉన్నారు. తెలిసి చేసినా తెలియక చేసినా తప్పు తప్పే. కొందరు సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు ఫేక్ ప్రమోషన్ చేసిన వారున్నారు. సక్సెస్ స్టోరీలంటూ కబుర్లు చెప్పిన వాళ్లున్నారు. లింకులు ఇచ్చి జాయిన్ అవ్వాలంటారు. ఫేక్ ప్రామిస్ లు కూడా చేస్తుంటారు. డబ్బులు గ్యారెంటీ నాది పూచీ అంటారు. సో ఇవన్నీ బెట్టింగ్ రొంపిలోకి దింపడమే. కేవలం మాటతో చెప్పకుండా అన్నీ ఫేక్ ప్రచారాలతో జనం నిండా మునిగేలా చేసిన వారెందరో. ఇప్పుడు వారందరి భరతం పట్టేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. మోసపోయిన వారు, సామాజిక కార్యకర్తలు చాలా మంది కంప్లైంట్లు కూడా చేస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న సోషల్ ఇన్ ఫ్లుయెన్సర్లది ఒక తప్పైతే.. ఈ గేమింగ్ ను నడిపిస్తున్న వారిది మరో ఇష్యూ. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై తెలంగాణలో బ్యాన్ ఉన్నప్పటికీ ఆయా వెబ్‌సైట్ల వినియోగానికి ఇక్కడి ప్రజలను ఎలా అనుమతిస్తున్నారంటూ సంబంధిత వెబ్‌సైట్ల నిర్వాహకులు, ఇంటర్నెట్ ప్రొవైడర్లను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇటీవలే నిలదీసింది. పలు బెట్టింగ్, గేమింగ్ కంపెనీలకు నోటీసులు జారీ చేసింది. తెలంగాణలో నమోదైన ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు, లోకల్ బ్యాంకు ఖాతా ఉన్న వ్యక్తులకు నిషేధిత గేమింగ్ సైట్లలో లాగిన్ అయ్యేందుకు అవకాశం ఎందుకిస్తున్నారని ప్రశ్నలు సంధించారుఇదీ గత కొన్ని రోజులుగా అందరినీ పోలీసులు అలర్ట్ చేస్తూ ఇస్తున్న మెసేజ్. ఎందుకంటే తెలుగు రాష్ట్రాల్లో సిచ్యువేషన్ చేయిజారిపోయింది. బెట్టింగ్ యాప్ లతో పరిచయం లేకపోయినా తాము ఇన్ స్టాగ్రామ్, యూట్యూబ్, ఫేస్ బుక్ వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫాంలలో ఫాలో అయ్యే వారు చెప్పుడు మాటలు విని జేబులు, ఇల్లు గుల్ల చేసుకుంటున్నారు. కొందరైతే అప్పుల పాలై వాటిని కట్టలేక ప్రాణాలు తీసుకున్నారు. ఇంకొందరైతే అప్పుల ఊబి నుంచి బయటపడలేకపోతున్నారు. సక్సెస్‌కు, సంపాదనకు షార్ట్ కట్స్ అంటూ ఏవీ లేవు. షార్ట్ కట్స్ లో వెళ్తే చివరకు మిగిలేది కష్టాలు, నష్టాలే. డ్రగ్స్, బెట్టింగ్స్ ఒకదానికొకటి ఇంటర్ లింక్. ఎలా ఉందో చూద్దాం అని ఒక్కసారి ముట్టుకుంటే వదిలి పెట్టవు. వ్యసనంగా మారుతాయి. చివరికి బానిసలుగా చేసుకుంటున్నాయి. ఫైనల్ గా నిండా ముంచేస్తాయి. జీవితాన్ని ఆగం చేస్తాయి. చక్కగా సంపాదించుకునే వారు కూడా చిన్న గేమ్ చిటికెలో ఆడేద్దాం, లక్షలు కోట్లు కొల్లగొడుదాం అనుకుంటున్నారు. చివరికి అన్నీ కోల్పోతున్నారు. ఆ భ్రమల నుంచి బయటపడేసరికి ఏమీ లేకుండా చేసుకుంటున్నారు. ఇదీ తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ మాయలో పడిన వారి దుస్థితి. సో ఇప్పుడు అసలు మ్యాటర్ ఏంటంటే నిషేధిత బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేసిన వారి భరతం పడుతున్నారు పోలీసులు. సబ్ స్క్రైబర్లు ఎక్కువగా ఉంటే చాలు.. ఒకరిని చూసి మరొకరు బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తూ ఎవరు ఎటు మునిగితే మాకేంటి అనుకుంటూ వీడియోలు చేశారు. ఏపీ, తెలంగాణలో బెట్టింగ్ యాప్స్ పై బ్యాన్ ఉంది. కానీ తమ ఫాలోవర్లను తెలివిగా ట్రాప్ చేసి టెలిగ్రామ్ గ్రూప్ లో చేరాలని చెప్పి.. అక్కడ నిషేధిత లింకులు వేస్తూ ఇన్ స్టాల్ చేసి ఆడిస్తూ.. డబ్బులు లేకపోతే మొదటగా ప్రమోషన్ గా కొంత ఇప్పిస్తూ రొంపిలోకి దింపి నిలువుదోపిడీ జరిగిపోయేలా చేస్తున్నారు. ఏదో ఒక రోజు పాపం పండుతుంది కదా.. ఇప్పుడు తెలుగు నాట బెట్టింగ్ యాప్స్ ఇష్యూ హాట్ డిబేట్ గా మారింది. లేటెస్ట్ గా 11 మంది యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. అందరి సోషల్ మీడియా అకౌంట్లు చెకింగ్ నడుస్తోంది. డిలీట్ చేసినా సరే యూట్యూబ్, గూగుల్, ఫేస్ బుక్ కంపెనీలతో మాట్లాడి వాటిని రిట్రైవ్ చేయిస్తారు. ఆధారాలన్నీ సేకరించి చర్యలకు రెడీ అవుతున్నారు పోలీసులు. ఇమ్రాన్ ఖాన్ అనే యూట్యూబర్ ఎథిక్స్ లేని చెత్త వీడియోలు చేస్తున్నాడని పోలీసులు అంటున్నారు. సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్ల ముసుగులో ఏది చేస్తామన్నా కుదరదు అంటున్నారు. ప్రెజెంట్ కొందరు ఫోన్లు స్విఛాఫ్ చేసుకుని పరారయ్యారు. ఇంకొందరు అండర్ గ్రౌండ్ కు వెళ్లిపోయారు. కానీ ఎప్పటికైనా బయటకు రావాల్సిందే కదా. మొన్నటిదాకా లోన్ యాప్ లు, వేధింపులు, ఆత్మహత్యలు. ఇప్పుడు బెట్టింగ్ యాప్ ల గొడవ. చిన్నా చితకా ఇన్ ఫ్లుయెన్సర్లే ఈ బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్నారని అనుకున్నారంతా. కానీ డీప్ గా వెళ్తే డీల్స్ అన్నీ డీకోడ్ అవుతున్నాయి. హీరోయిన్లు, సెలబ్రిటీలు, యూట్యూబ్ స్టార్లు ఒక్కరేమిటి చాలా మందికి బెట్టింగ్ మాఫియా లింకులు తెరపైకి వస్తున్నాయి. అంతా ఇల్లీగల్. అయినా సరే డబ్బులకు కక్కుర్తి పడి.. భయం లేకుండా ప్రమోట్ చేసేశారు. కానీ ఇప్పుడు అందరి మ్యాటర్ బయటికొస్తోంది. ఇల్లీగల్ బెట్టింగ్ యాప్స్ కామన పబ్లిక్ కు అందుబాటులో ఉండవు. వాటి పేర్లు కూడా చాలామందికి తెలియవు. ఎక్కడుంటాయి, ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలన్నవి పబ్లిక్ డొమైన్ లో ఉండవు. జీజూని ఫైల్స్ రూపంలో, సైబర్ సెక్యూరిటీకి దొరక్కుండా ఫోన్లలోకి చొరబడేలా డీల్ చేస్తుంటారు. ఇవన్నీ ఇల్లీగల్ వ్యవహారాలను అరటిపండు ఒలిచినట్టు చెప్పేది ఈ ఘనత వహించిన సోషల్ మీడియా స్టార్లు, సెలబ్రిటీలే. కొందరు యూట్యూబ్ లో వెబ్ సిరీస్ లు రిలీజ్ చేసే వారు కూడా వీడియోకు ముందు ఇలాంటిదే పిచ్చి యాప్ ను పరిచయం చేసి రొంపిలోకి దింపుతుంటారు. గతంలో దగ్గుబాటి రానా ? ప్రకాశ్ రాజ్ కలిసి ఆన్ లైన్ రమ్మీ యాడ్ లో నటించారు. ఈ యాడ్ ద్వారా ఈ ఇద్దరూ గ్యాంబ్లింగ్ ను ప్రోత్సహిస్తున్నారని కోయంబత్తూర్ కు చెందిన ఓ సామాజిక కార్యకర్త కేసు వేశాడు. అంతే కాదు అప్పట్లో ఈ ఇద్దరి తీరుపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు కూడా వచ్చాయి. ఇప్పుడు లేటెస్ట్ ఎపిసోడ్ తో మరోసారి విమర్శలు పెరుగుతున్నాయివీళ్లే కాదు గతంలో మంచు లక్ష్మి, హీరోయిన్ నిధి అగర్వాల్ ప్రమోట్ చేసిన బెట్టింగ్ యాప్స్ ఇష్యూస్ తెరపైకి వస్తున్నాయి. వారందరిపైనా చర్యలు తీసుకోవాల్సిందే అని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసిన వారిలో యాంకర్ శ్యామల కూడా ఉండడంతో ఆమెను అధికార ప్రతినిధి పోస్ట్ నుంచి వైసీపీ సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు జనసేన నేత కిరణ్ రాయల్. ఆలిండియా గేమింగ్ ఫెడరేషన్, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫాంటసీ స్పోర్ట్స్, పలు గేమింగ్ కంపెనీల సీఈఓలు, ఇంటర్నెట్ సర్వీసు ప్రొవైడర్లు, టెలికాం సర్వీసు ప్రొవైడర్లు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికాం ప్రతినిధులతో ఇటీవలే మీటింగ్ కూడా పెట్టి స్ట్రిక్ట్ గా చెప్పేశారు.

ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్‌కు బానిసలై పలువురు ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని ప్రస్తావించారు. గేమింగ్ సంస్థలు జియో ఫెన్సింగ్ పాటించకపోవడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. నిషేధిత గేమింగ్ యాప్‌ల్లో బెట్టింగ్‌లకు పాల్పడుతున్న వారిపై 1930కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పిలుపునిచ్చింది.

# బెజవాడలో సేవ్ బీసెంట్ రోడ్...

విజయవాడ, మార్చి 20, (

విజయవాడలో ప్రధాన వాణిజ్య ప్రాంతమైన బీసెంట్ రోడ్డులో అనధికారిక వ్యాపారాలు రాజకీయ నాయకులకు కాసులు పండిస్తున్నాయి. మునిసిపల్ రోడ్డును హాకర్లకు అద్దెలకిస్తూ ప్రతి నెల లక్షలు పోగేసుకుంటున్నారు. ఈ దందా శృతి మించడంతో వ్యాపారులు సేవ్ బీసెంట్ రోడ్డు కాంపెయిన్ ప్రారంభించారు. విజయవాడ బీసెంట్ రోడ్డులో వ్యాపారులు ప్రారంభించిన సేవ్ బీసెంట్ రోడ్డు ఉద్యమం చర్చనీయాంశంగా మారింది. పేదల ఉపాధి మాటున సాగుతున్న దందాను తెరపైకి తెచ్చింది. దశాబ్దాలుగా సాగుతున్న వ్యవస్థీకృత దందాను బయటపెట్టింది. సొంత భవనాల్లో పరాయి వారిలా వ్యాపారాలు చేసుకునే దుస?థితి యజమానులదైతే, పొట్ట కూటి కోసం రోడ్లపై వ్యాపారాలకు కూడా అద్దె చెల్లించాల్సిన పరిస్థితి బడుగు జీవులది. విజయవాడ వీధుల్లో వ్యాపారాలు కూడా రోజుకు లక్షలు సంపాదించి పెడతాయంటే నమ్మశక్యం కాదు. ఈ లాభాలు వ్యాపారాలు చేసే వారికి కాకుండా వారికి అండగా ఉంటామని చెప్పే నేతలకు కావడం విశేషం. ఏళ్ల తరబడి వ్యవస్థీకృతంగా సాగుతోన్న ఈ దందాలో తాజాగా రాజకీయ పోరు మొదలైంది. విజయవాడలో ప్రధాన మార్గలైన ఏలూరు రోడ్డు-బందరు రోడ్డులను కలుపుతూ ఉండే బీసెంట్ రోడ్డులో వందలాది వాణిజ్య సంస్థలు ఉంటాయి. గుండు సూది మొదలుకుని వస్త్రాలు, ఆభరణాలు ఇలా ఏమి కావాలన్నా ఈ మార్కెట్‌కు వెళితే దొరుకుతాయి. రోడ్డుకు ఇరువైపులా ఉండే దుకాణాల ముందు మరో దందా ఉంటుంది. ఈ రోడ్డులో ప్రతి దుకాణం ముందు నాలుగైదు బుట్టలు, టేబుళ్లు, తోపుడు బళ్లు ఉంటాయిబీసెంట్ రోడ్డులో ఉండే రద్దీతో పాటు ఆ తాత్కలిక దుకాణాలకు కూడా దశాబ్దాల చరిత్ర ఉంది. భవనాల్లో సాగే వ్యాపారాలకు మునిసిపల్, కమర్షియల్ టాక్సులు, ఎలక్ట్రికల్ బిల్లులు ఉంటే రోడ్లపై సాగే వ్యాపారాలకు ప్రజాప్రతినిధుల టాక్స్ ఉంటుంది. వ్యాపారం స్థాయిని బట్టి రోజు వారీ అద్దెను వసూలు చేస్తుంటారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపారాలను కొందరు కార్మిక సంఘాల నాయకులతో పాటు మాజీ ప్రజా ప్రతినిధి పంచేసుకుని.. వాటిని విభజించి తమ అనుచరులకు ప్రాంతాల వారీగా అప్పగించారు. ఇలా ఒక్కో వ్యాపారానికి రోజుకు రూ.500 నుంచి రూ.1500 వరకు అద్దె వసూలు చేస్తారు. దాదాపు కిలోమీటరు పొడవు ఉండే బీసెంట్ రోడ్డుకు ఇరువైపులా 200వందల మందికి పైగా చిరు వ్యాపారులు ఉంటారు. ఈ వీధి వ్యాపారులపై భవనాల్లో వ్యాపారాలు చేసే వారికి అక్కసుగా ఉన్నా వారి వెనుక ఉన్న నేతలకు భయపడి ఎవరు ప్రశ్నించే సాహసం కూడా చేసేవారు కాదు. బీసెంట్ రోడ్డుకు ఇరువైపులా రెండు మూడు ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన నేతలు సొమ్ము చేసుకోవడం కూటమి ప్రభుత్వంలో ఓ నాయకుడికి ఆగ్రహం కలిగించింది. తాము అధికారంలో ఉంటే ప్రతిపక్షంలో ఉన్న వారు దందా చేయడం ఏమిటని భావించడంతో తాజా రగడ మొదలైంది. ప్రజా ప్రతినిధి అండతో రోడ్డు మధ్యలో కొత్తగా తోపుడు బళ్లను ఏర్పాటు చేయించడంతో వివాదం మొదలైంది. మార్చి 12న కొత్తగా 20 తోపుడు బళ్లను రోడ్డు మధ్యలో ఏర్పాటు చేయడంతో వివాదం ముదిరింది. నిజానికి బీసెంట్ రోడ్డులో షోరూమ్‌లలో చేసే వ్యాపారాలకు, రోడ్లపై చేసే వ్యాపారాలకు సంబంధం ఉండదు. రోడ్లపై విక్రయించే వస్తువులు ప్రధానంగా పేదలు, మధ్య తరగతి వర్గాలకు అవసరమైనవి ఉంటాయి. దుస్తులు, చెప్పులు, పళ్లు, అలంకార వస్తువులు, ఫ్యాన్సీ వస్తువులు, గార్మెంట్స్ విక్రయాలు జరుగుతుంటాయి. చిరు వ్యాపారులకు ఉపాధి కావడంతో వ్యాపారులు కూడా సర్దుకుపోతూ వచ్చారు. చివరకు పరిస్థితి కాస్త ఒంటె, గుడారం తరహాలో తయారైందిఇన్నాళ్లు రెండు వరుసల వ్యాపారాలతో రోడ్డు అడుగు తీసి అడుగు వేయలేనంత రద్దీగా ఉంటే తాజాగా మూడో వరుసలో వ్యాపారాలు ప్రారంభించడంతో పరిస్థితి దారుణంగా తయారైంది. ఈ వివాదం వెనుక ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు ఉండటంతో అధికారులు కూడా వేచి చూసే ధోరణి అవలంబిస్తున్నారు. మార్చి 12 నుంచి బీసెంట్ రోడ్డులో వ్యాపారాలపై పట్టు కోసం ఘర్షణలు జరుగుతున్నాయి. కొత్తగా 20 తోపుడు బళ్లను స్థానిక ప్రజా ప్రతినిధి అనుచరులు ఏర్పాటు చేయడంతో వివాదం మొదలైంది. రోడ్డు వ్యాపారాల వివాదంపై అధికారులకు పూర్తి సమాచారం ఉన్నా చోద్యం చూస్తున్నారు. ఈ రోడ్డులో అనధికారిక వసూళ్లలో విజయవాడ పోలీసులకు కూడా భాగం ఉండటంతో వివాద పరిష్కారం జోలికి పోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. రోడ్లపై అనధికారిక వ్యాపారాలను తొలగిస్తే అందరి జేబులకు చిల్లు పడుతుందనే ఉద్దేశం నాయకులకు ఉంది. దీంతో ఎవరు వెనక్కి తగ్గడం లేదు. కొత్తగా వ్యాపారాల కోసం తీసుకొచ్చిన బళ్లపై దాడులు, ప్రతి దాడులు జరుగుతున్నాయి. బీసెంట్ రోడ్డు వివాదంపై వ్యాపారులు, భవన యజమానులు మంత్రి నారా లోకేష్‌ను ఆశ్రయించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. నారా లోకేష్ వివాద పరిష్కార బాధ్యతను విజయవాడ ఎంపీకి అప్పగించారు. పగలు, రాత్రి తేడా లేకుండా రోడ్లను పూర్తిగా ఆక్రమించి ఉంచడంతో దుకాణాలకు సరుకు తెచ్చుకునే పరిస్థితి కూడా లేదని వాపోతున్నారు. వీధి వ్యాపారుల నుంచి వసూళ్లు ప్రతి నెల రూ.40.50లక్షల వరకు ఉండటంతో వాటి మీద పట్టుకోసం పార్టీల మధ్య యుద్ధం జరుగుతోంది. పేరుకు పేదల బతుకు దెరువు ఉన్నా వాటి వెనుక రాజకీయ నాయకుల వసూళ్ల దందా ఉండటంతో ప్రభుత్వ యంత్రాంగం చూసి చూడనట్టు వ్యవహరిస్తోంది. వివాదం పరిష్కారమైనా ఉన్న దాంట్లో అందరి వాటాల లెక్క తేలినా చాలని భావిస్తున్నారు. మరోవైపు ఆక్రమణలు పెరిగి పోవడంతో వ్యాపారులు సేవ్ బీసెంట్ రోడ్డు అంటూ తమ దుకాణాల ముందు ప్రచారం చేస్తున్నారు. బ్రాండ్ ఏపీ అని ప్రచారం చేస్తోన్న ప్రభుత్వం అక్రమ వసూళ్ల దందాకు ఎలా ముగింపు పలుకుతుందో చూడాలి.

# వైసీపీ గూటికి కాపు రామచంద్రారెడ్డి

అనంతపురం, మార్చి 20,

వైసీపీలో నుంచి బయటకు వెళ్లిపోయే నాయకులు తప్పించి ఆ పార్టీలోకి కొత్తగా వచ్చే నేతలే కనిపించడం లేదు. పలు నియోజకవర్గాల్లో ఇన్చార్జుల కోసం ఆ పార్టీ వెతుక్కుంటున్న పరిస్థితి కనిపిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆ పార్టీని వీడిన నేతలు తిరిగి రీ ఎంట్రీకి ప్రయత్నిస్తుండటం జగన్‌కు ఊరటగా మారిందంటున్నారు గతంలో ఎప్పుడు చూడని విపత్కర పరిస్థితులను వైసీపీ చూస్తోంది. గత ఎన్నికల్లో ఓడిపోయిన దగ్గర నుంచి ఆ పార్టీ గడ్డుకాలాన్ని ఎదుర్కొంటుంది. 151 స్థానాల్లో ఘన విజయం సాధించిన ఆ పార్టీ , 2024 ఎన్నికల్లో కేవలం 11 స్థానాలకు పరిమితం అయింది. 175 అసెంబ్లీ స్థానాలకు గానూ కూటమి ఏకంగా 164 ఎమ్మెల్యే సీట్లను కైవసం చేసుకుంది. అధికార వైసీపీ కేవలం 11 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. వైసీపీ కీలక నేతలు, మంత్రులు ఈ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోవడం జరిగింది. 11 సీట్లలో మాత్రమే విజయం సాధించి ప్రతిపక్ష హోదా కూడా సాధించ లేకపోయింది. నాలుగు పార్లమెంట్ స్థానాలకు మాత్రమే ఆ పార్టీ పరిమితం అయింది. ప్రభుత్వ వ్యతిరేకత, ప్రజా ఆగ్రహంతో వైసీపీ కంచుకోటలు కూడా బద్దలయ్యాయి. వైసీపీ ఘోర ఓటమితో ఆ క్యాడర్ డీలా పడిపోయింది. మరోవైపు పార్టీకి కీలక నేతలంతా కూడా రాజీనామా చేస్తున్నారు. పార్టీ అధికారంలో ఉన్న సమయంలో పదవులు అనుభవించిన నేతలంతా కూడా రాజీనామా చేసి బయటకు వచ్చేస్తున్నారు. పార్టీలో నెంబర్ 2గా ఉన్న విజయసాయిరెడ్డి సైతం ఇటీవలే పార్టీతో పాటు, తన రాజ్యసభ పదవికి సైతం రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. పార్టీ నుంచి వెళ్లే వారు తప్పిస్తే.. పార్టీలోకి వచ్చే నేతలెవ్వరూ కనిపించడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో గత ఎన్నికల ముందు పార్టీని వీడిన నేత , తిరిగి వైసీపీలోకి ఎంట్రీ ఇవ్వాలని భావిస్తున్నారని తెలుస్తోంది. ఆ నేత మరెవరో కాదు.. సీనియర్ నేత కాపు రామచంద్రారెడ్డి. గత సార్వత్రిక ఎన్నికల ముందు ఆయన వైసీపీని వీడి బీజేపీలో చేరారు. రాయలసీమలోని అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం నుంచి పలుమార్లు ఎమ్మెల్యేగా కాపు రామచంద్రారెడ్డి విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో వైసీపీ నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఆయనకు , తిరిగి టికెట్ ఇవ్వడానికి జగన్ నిరాకరించారు. దీంతో ఆయన వైసీపీకి రాజీనామా చేసి చేశారు. వైసీపీకి దూరమయ్యాక కాపు రామచంద్రారెడ్డి కాంగ్రెస్ లోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి ఏమాత్రం మెరుగు పడకపోవడం, అదే సమయంలో బీజేపీ, టీడీపీ, జనసేన పొత్తు కుదరడంతో ఆయన బీజేపీలోకి ఫిరాయించారు. గత ఎన్నికల్లో ఏపీఐఐసీ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్న మెట్టు గోవింద రెడ్డి రాయదుర్గం నుంచి వైసీపీ తరుపున పోటీ చేసి ఓడిపోయారు. టీడీపీ నుంచి కాల్వ శ్రీనివాసులు ఇక్కడ నుంచి విజయం సాధించారు. ఓడిపోయిన తర్వాత మెట్టు గోవింద రెడ్డి పార్టీలో పెద్దగా యాక్టివ్‌గా లేరు. మెట్టు గోవిందరెడ్డి బెంగళూరులో ఉంటూ వ్యాపారాలు చూసుకుంటున్నారు. పార్టీ కార్యక్రమాల్లో సైతం పెద్దగా పాల్గొనడం లేదు. దీంతో పార్టీ క్యాడర్ తీవ్ర నిరాశలో మునిగిపోయింది. ఇదే సమయంలో కాపు రామచంద్రారెడ్డి సైతం తిరిగి వైసీపీలో చేరాలని చూస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. బీజేపీలో పెద్దగా ప్రాధాన్యత లేకపోవడంతో తిరిగి ఆయన తన సొంత గూటికి చేరుకోవాలని చూస్తున్నారని తెలుస్తోంది. జగన్‌తో తనకున్న సాన్నిహిత్యం కారణంగా ఆయన తిరిగి వైసీపీలో చేరాలని చూస్తున్నట్టు సమాచారం. అన్ని అనుకున్నట్టు జరిగితే జగన్ జిల్లాల పర్యటన సమయంలో ఆయన వైసీపీ తీర్థం పుచ్చుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఆమత్యా... ఇంకా టైముందే...


ఏలూరు, మార్చి 20

ఎమ్మెల్సీ నాగబాబు. సైలెంట్‌గా రాజకీయాల్లోకి వచ్చారు. తమ్ముడికి అండగా నిలిచారు. తెర వెనుక కష్టపడ్డారు. జనసైన్యాన్ని నడిపించారు. ఇన్నాళ్లూ పార్టీకే పరిమితం అయ్యారు. ఇప్పుడు ఎమ్మెల్సీగా పొలిటికల్ స్క్రీన్ మీద మెగా రోల్‌కు రెడీ అయ్యారు. ఇటు పార్టీ, అటు ప్రభుత్వం.. జన సైనికులకు డబుల్ ధమాకా. నాగబాబును ఎమ్మెల్సీని చేసిందే మంత్రి పదవి ఇవ్వడానికి అని అంటున్నారు. ఆయనకు ఇచ్చే కేబినెట్ బెర్త్ ఇదే అంటూ రకరకాల ప్రచారమూ జరుగుతోంది. అదిగో ఉగాదికే కేబినెట్ విస్తరణ.. లేదులేదు జూన్లో తొలకరి తర్వాత అంటూ మరో వాదన. ఇలా రకరకాల డేట్స్ వినిపిస్తున్నాయి. అన్నయ్య తనకు మొదటినుంచి బలమైన అండాదండాగా ఉన్నారని.. ఆయనకు సముచిత న్యాయం చేయడం ధర్మమని పవన్ కల్యాణ్ బహిరంగంగానే చెప్పారు. అందుకే, ఎమ్మెల్సీతో పాటు మంత్రి పోస్ట్ కూడా పక్కా అంటున్నారు. ఇక్కడే కాస్త ట్విస్ట్ ఇస్తూ సోషల్ మీడియాలో మరో రకమైన ప్రచారం కూడా జరుగుతోంది. నాగబాబుకు కాస్త నోరు ఎక్కువ. దురుసుతనమూ ఎక్కువే. ఉన్నది ఉన్నట్టు మాట్లాడే నైజం. పోస్టులతో ప్రత్యర్థులను గిల్లడంలో ఎక్స్‌పర్ట్. లౌక్యం కంటే ముక్కుసూటితనం మెండు. ఇలా నవరసభరితంగా ఉండే నాగబాబు.. ఇప్పుడు ఎమ్మెల్సీగా ఎలా ఉండబోతున్నారనేదే ఇంట్రెస్టింగ్ పాయింట్. ఒకవేళ మంత్రి కూడా అయితే.. అప్పుడుంటుంది అసలు మజానాగబాబుకు ఉన్న ఈ ప్రత్యేక నేచరే ఆయనకు ప్లస్ అండ్ మైనస్. ఇటీవల పిఠాపురంలో జరిగిన జనసేన జయకేతనం సభలో నాగబాబు మాట్లాడిన తీరుపై మిక్స్‌డ్ టాక్ వచ్చింది. పవన్ గెలుపునకు రెండు ఫ్యాక్టర్స్ మాత్రమే కారణమంటూ.. మిగతా లీడర్ల స్థాయి తగ్గించినట్టు మాట్లాడారనే విమర్శ వచ్చింది. మెయిన్‌గా వర్మ టార్గెట్‌గానే నాగబాబు అలా అన్నారని టీడీపీ వర్గాల్లో అసంతృప్తి ఉందట. పిఠాపురంలో జనసేనాని గెలుపులో టీడీపీ, వర్మ పాత్రను తక్కువ చేసి మాట్లాడటం ఏంటని? నాగబాబు అలా మాట్లాడటం తగదనే చర్చ నడిచింది. ఎమ్మెల్సీ కాగానే ఆయన ఇలా అంటే.. ఇక మంత్రి అయితే.. నాగబాబు జోరు ఇంకెలా ఉంటుందోననే ఆలోచనలో టీడీపీ ఉందని తెలుస్తోంది. ఆ పాయింట్ బేస్ చేసుకుని.. నాగబాబుకు మంత్రి పదవి ఇవ్వరంటూ ఓ వర్గం సోషల్ మీడియాలో నెగటివ్ పబ్లిసిటీ కూడా చేస్తోంది. ఈ ప్రచారం రెండు పార్టీలకూ కాస్త ఇబ్బందిగా మారింది. పవన్ కల్యాణ్ అంత కాకున్నా.. నాగబాబు కూడా ఫైర్ బ్రాండ్. మెగా బ్రదర్ కూడా ఇకముందు ఫుల్ యాక్టివ్ అయితే.. ఇక జనసేన దూకుడుకు పగ్గాలుండకపోవచ్చు. పార్టీలో, పబ్లిక్ లో మరింత జోష్ రావొచ్చు.

# సజ్జలకు జగన్ వార్నింగ్

విజయవాడ, మార్చి 20,

వైసీపీ ప్రస్తుత ఉన్న పరిస్థితికి కారణం వైయస్ జగన్ తో పాటుగా సజ్జల రామకృష్ణారెడ్డి అనేది రాజకీయ వర్గాల్లో ఉన్న అభిప్రాయం. 2019లో 151 స్థానాలతో అత్యంత ఘనవిజయం సాధించిన పార్టీ? 2024 ఎన్నికల్లో కేవలం 11 స్థానాలకు మాత్రమే పరిమితం కావడాన్ని వైసిపి కార్యకర్తలు అసలు



జీర్ణించుకోవడం లేదు. అటు వైసీపీ నేతలకు కూడా ఈ ఓటమి ఇంకా మింగుడు పడటం లేదని చెప్పాలి. 2010 నుంచి కష్టపడి 2019లో పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన వైయస్ జగన్? అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకున్న నిర్ణయాలు, మాట్లాడిన మాటలు వైసీపీని బాగా ఇబ్బంది పెట్టాయి. దానికి తోడు పార్టీ నేతలు కూడా ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం? పార్టీని మరింత ఇబ్బందులకు గురిచేసిందని చెప్పాలి. ఇంకా పార్టీ నేతలను జగన్ కు దూరం చేయడం కూడా వైసిపి పతనానికి కారణమనే అభిప్రాయాలు చాలామంది నుంచి వినిపించాయి. ముఖ్యంగా వైసీపీ కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డి? వైయస్ జగన్ కు పార్టీ కార్యకర్తలకు మధ్య వారధిగా వ్యవహరిస్తూ? జగన్ ను కార్యకర్తలకు, పార్టీ నాయకులకు దూరం చేశారనే అభిప్రాయాలు అప్పట్లో చాలా వరకు వైసిపి నేతల నుంచే వినిపించాయి. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు ఏం చేయాలన్నా సరే సజ్జల రామకృష్ణారెడ్డి అనుమతి ఉండాల్సిన పరిస్థితి తీసుకొచ్చారు అప్పట్లో. ఇక వైసిపి సోషల్ మీడియా కూడా విజయసాయిరెడ్డి నుంచి సజ్జల రామకృష్ణారెడ్డి లాక్కున్నారు. వైసీపీలో రామకృష్ణారెడ్డి ఆయన కుమారుడు భార్గవ్ రెడ్డి పెత్తనమే ఎక్కువగా కనపడింది. దీనితో విజయసాయిరెడ్డి విసిగిపోయి జగన్ కు దూరమయ్యారు. సాయిరెడ్డి రాజకీయాల నుంచి తప్పుకోవడానికి ప్రధాన కారణం అదే. ఈ విషయాన్ని స్వయంగా విజయ సాయి రెడ్డి వెల్లడించారు. అయితే ఇప్పుడు సజ్జల రామకృష్ణారెడ్డి విషయంలో వైయస్ జగన్ జాగ్రత్త పడుతున్నట్లు సమాచారం. పార్టీ కార్యక్రమాలకు రామకృష్ణారెడ్డిని దూరంగా ఉంచాలని జగన్ భావిస్తున్నారట. పార్టీ నేతలతో కూడా ఎటువంటి సమావేశాలు నిర్వహించొద్దని? పార్టీ నేతలతో కూడా టచ్ లో ఉండవద్దని సజ్జల రామకృష్ణారెడ్డికి? జగన్ స్పష్టంగా చెప్పినట్లు సమాచారం. గతంలో ఆయన సాక్షిలో కీలకపాత్ర పోషించారు. ఇప్పుడు కూడా సాక్షికి పరిమితం కావాలని జగన్ చెప్పినట్లు సమాచారం. సాక్షిలో ఎడిటర్ గా సజ్జల వైసీపీ అనుకూలంగా ఎన్నో కథనాలు రాసేవారు. పార్టీ ప్రజల్లోకి వెళ్ళడానికి ఇది బాగా ఉపయోగపడేది. ఇప్పుడు దానికి మాత్రమే ఆయన పరిమితం కావాలని? కొన్నాళ్లపాటు పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉంటే మంచిది అని జగన్ సున్నితంగా హెచ్చరించినట్లు సమాచారం. అలాగే తాడేపల్లి నివాసంలో కూడా సజ్జల రామకృష్ణారెడ్డి ఉండకూడదు అని జగన్ చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి. విజయసాయిరెడ్డి వ్యవహారంతో కంగుతిన్న వైయస్ జగన్? మరిన్ని ఇబ్బందులు రాకుండా ఉండేందుకు రామకృష్ణారెడ్డిని దూరంగా పెడుతున్నట్లు సమాచారం.

# బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో కొనసాగుతున్న దర్యాప్తు

హైదరాబాద్

బెట్టింగ్ యాప్స్కు ప్రచారం చేసిన 11 మంది యూట్యూబ్ ఇన్ఫ్లుయెన్సర్లకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. విచారణకు హాజరు కావడానికి కొందరు యూట్యూబర్లు సమయం కోరారు. ఇకపై యాప్స్కు ప్రచారం చేయబోమని మరికొందరు పోస్టులు పెట్టారు. మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ అధికారులు అనుమానిస్తున్నారు. ఇంకా బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

పోలీసుల విచారణకు హాజరైన నటి విష్ణుప్రియ,

బెట్టింగ్ యాప్స్ ప్రచారం వ్యవహారానికి సంబంధించి పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. తాజాగా ఈ వ్యవహారంలో పోలీసుల విచారణకు నటి విష్ణుప్రియ పంజాగుట్ట పీఎస్లో హాజరయ్యారు. కాగా విచారణకు హాజరు కావాలని ఆమెకు ఇప్పటికే పోలీసులు నోటీసులు జారీ చేశారు.

# పెద్దిరెడ్డికి వరుస కష్టాలు



తిరుపతి, మార్చి 20,

మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజకీయ పునాదులు కదులుతున్నాయి. ముసలికి నీళ్లలో బలం ఉన్నట్టు.. పుంగనూరు అడ్డాగా దశాబ్దాలుగా పెద్దిరెడ్డిదే పెత్తనం కొనసాగింది. మైనింగ్ నుంచి లిక్కర్ వరకు.. ఆయనదే హవా. ఆయన చెప్పిందే శాసనం. కను సైగలతో పుంగనూరు నియోజకవర్గాన్ని, ఉమ్మడి చిత్తూరు జిల్లాను ఏలారు పెద్దిరెడ్డి. ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం పతనం కావడంతో.. పెద్దిరెడ్డి పాపాల పుట్ట పగులుతోంది. వరుస కేసులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రెడ్ బుక్ పేర్లను బయటకు తీస్తుండటంతో.. పెద్దిరెడ్డితో పాటు ఇన్నాళ్లూ ఆయన అడుగులకు మడుగులు ఒత్తిన కొందరు ఖాకీల కూసాలు సైతం కదులుతున్నాయి. తాజాగా జరిగిన ఓ మర్డర్.. చిత్తూరు పోలీస్ డిపార్ట్‌మెంట్‌నే షేక్ చేసింది. ఇన్నాళ్లూ పొలిటికల్ పెద్దలకు ఊడిగం చేసిన పోలీసుల స్థానాలు మారాయి. పనిలో పనిగా.. చిత్తూరు జిల్లా యంత్రాంగం మొత్తాన్ని ప్రక్షాళన చేస్తోంది పోలీస్ శాఖ. ఒకరు, ఇద్దరూ కాదు. ఏకంగా చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ఏకంగా 264 మంది పోలీసులను రాత్రికి రాత్రే బదిలీ చేసింది ప్రభుత్వం. కౌన్సిలింగ్ గట్రా లేకుండా.. ఒక్క ఆర్డర్‌తో అందరినీ ఆర్డర్ లో పెట్టింది. జిల్లాలోని ప్రతీ పీఎస్‌లోనూ ట్రాన్స్‌ఫర్స్ జరిగాయి. పుంగనూరు పోలీస్ స్టేషన్ లో ఏకంగా 20 మందిపై వేటు పడింది. పుంగనూరు నియోజకవర్గం వ్యాప్తంగా 60 మంది ఖాకీలు బదిలీ అయ్యారు. తీవ్ర ఆరోపణలు ఉండి, పెద్దిరెడ్డి మనుషులుగా ముద్ర ఉన్న సిబ్బందిని సుదూర ప్రాంతాలకు పంపించారు. కొందరిని కుప్పం, రాళ్ల బూదుగూరుల ఖూలకు బదిలీ చేశారు. చిత్తూరు మహిళా స్టేషన్లో పని చేస్తున్న వారికి, రిటైర్మెంట్‌కు దగ్గరలో ఉన్న పలువురికి.. పుంగనూరులో పోస్టింగ్ ఇచ్చారు. ఇంతటి సంచలన నిర్ణయానికి కారణం ఇటీవల చిత్తూరులో జరిగిన టీడీపీ కార్యకర్త రామకృష్ణ దారుణ హత్య. ఈ మర్డర్ ను ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. ఇంకా వెయిట్ అండ్ సీ విధానం సరికాదని.. బదిలీ కొరడా ఝులిపించింది. ఏకకాలంలో.. ఏకంగా 264 మంది పోలీసులను బదిలీ చేయడం మాత్రం మామూలు విషయం కానే కాదు.

శాంతిభద్రతల మేటర్ లో సర్కారు ఎంత సీరియస్ గా ఉందో చెప్పకనే చెప్పింది. చిత్తూరు జిల్లాలో పోలీసుల పని తీరుపై ప్రభుత్వం కొంతకాలంగా తీవ్ర అసంతృప్తితో ఉంది. శాంతిభద్రతల విషయంలో పోలీసులు చాలా నిర్లక్ష్యంగా ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయి. టీడీపీ నేతలపై దాడులు జరుగుతున్నా పోలీసులు పట్టనట్టు ఉంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అందుకే.. ఈ సంచలన నిర్ణయం అంటున్నారు. కానిస్టేబుల్ లతో పాటు సీఐ, ఎస్సై స్థాయి అధికారులు కూడా ఈ లిస్ట్ లో ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో జిల్లాలో పని చేసిన నర్సింహులు అనే ఎస్సై తీరు తీవ్ర వివాదాస్పదమైంది. ఆనాటి పెద్దల అండ చూసుకుని రెచ్చిపోయాడని అంటారు. ఓ ఎన్నారైని అక్రమ అరెస్ట్ చేసి.. అతను విదేశాలకు వెళ్లకుండా అడ్డుకున్నాడని.. అతని నుంచి 3 లక్షలు బలవంతంగా వసూల్ చేశారనే ఆరోపణ ఉంది. ఓ భార్యాభర్తల గొడవలో జోక్యం చేసుకుని.. ఆ భార్యతో పుస్తెలతాడు అమ్మించి మరీ డబ్బులు లాగేసుకున్నాడని అంటారు. ప్రభుత్వం మారాక ఆ అరాచక ఎస్సై నర్సింహులుపై సస్పెన్షన్ వేటు పడింది. లేటెస్ట్ గా.. 264 మంది పోలీసుల బదిలీలతో.. పుంగనూరుతో పాటు చిత్తూరు జిల్లా వ్యాప్తంగా లా అండ్ ఆర్డర్ ను ఆర్డర్ లో పెట్టే పని ప్రారంభించింది. ఈ బదిలీల వేటుతో పరోక్షంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పెత్తనానికి చెక్ పెట్టినట్టేనని అంటున్నారు. రెడ్ బుక్ ఎఫెక్ట్ ఎట్టా ఉంటాదో ఇప్పటికైనా పెద్దిరెడ్డికి తెలిసొచ్చుంటుందిగా? పోలీసులు సరే.. మరి నెక్స్ట్ టార్గెట్ పెద్దాయనేనా?

## పట్టణ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చింతకుంట శ్రీకారం

పెద్దపల్లి

మున్సిపల్ పరిధిలోని 15 వ వార్డు చందపల్లిలో టియూఎఫ్ ఐడీసి ప్యాకేజి నెంబర్ - 7 ద్వారా రూ. 35,60,000 నిధులతో నూతనంగా నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్డు పనులకు మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ పట్టణంలో మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులను అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ప్రస్తుతం ప్రారంభోత్సవం చేసుకున్న రోడ్డు పనులు గత వర్షాకాలంలో 15వ వార్డు ప్రజలు, స్కూల్ పిల్లలు, హాస్పిటల్ వెళ్లే వారు నడవాలంటే నడవలేని పరిస్థితి ఉండేదని తెలిపారు. త్వరలోనే సమస్య తీరనుందని పేర్కొన్నారు. కాగా ఈ నిధుల ద్వారా 500 మీటర్ల సిసి రోడ్డును ప్రారంభించుకోవడనీ జరిగిందని, అలాగే చందపల్లి నుండి తుర్కలమందికుంట వరకు ఇటీవలే బిటి రోడ్ పూర్తి చేసుకోగా దానికి లింక్ అయిన 500 మీటర్ల సీసీ రోడ్, బిటి రోడ్ సంబంధిత అధికారులతో మాట్లాడి పూర్తి చేయడం జరుగుతుందన్నారు. చందపల్లిలో దాదాపు మంచినీటి సరఫరా 90% పూర్తి చేయడం జరిగిందని, ఇంకా 10% సరఫరా ఏమైనా ఇబ్బంది ఉన్నట్లయితే పూర్తిగా మరమ్మతులు చేసి వేసవి కాలంలో మంచినీటి సరఫరా ఇబ్బంది లేకుండా చూస్తామని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో దాదాపుగా 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నార. ఇప్పటివరకు 10 కోట్ల రూపాయలతో మురికి కాలువలు, సీసీ రోడ్ల పనులు పూర్తి చేసుకోవడం జరిగిందని, ఇంకా 20 కోట్ల రూపాయల పనులు పురోగతిలో ఉన్నాయని అవి కాకుండా 15 కోట్ల రూపాయల పనులను అంచనా వేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా పెండింగ్ ఉన్నటువంటి పనులను అన్ని వార్డుల్లో పూర్తి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ , వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, తాజా మాజీ కౌన్సిలర్ నేతెట్ల స్వరూప కొమురయ్య, వెంకటేష్, శ్రీనివాస్, నూగిల్ల మల్లయ్య, సంపత్, శ్రీను, శంకరయ్య , ఏఈ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్, మాజీ కౌన్సిలర్లు,వార్డు ప్రజలు మున్సిపల్ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారులకు ప్రత్యేక స్థలం
## మిర్యాలగూడ ఎమ్మెల్యే చొరవ

మిర్యాలగూడమిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్ పేట ఫ్లైఓవర్ కింద వృధాగా ఉన్న స్థలాన్ని వీధి వ్యాపారులకు కేటాయించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి. సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ , డి.ఎస్.పి రాజశేఖర్ రాజు లతో కలిసి అయన స్థల పరిశీలన చేసారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఉన్న పరిస్థితులు ఇప్పుడు లేవు. హౌసింగ్ బోర్డ్ నుండి హనుమాన్ పేట ఫ్లైఓవర్ వరకు ముఖ్యంగా సాగర్ రోడ్లో విపరీతమైన ట్రాఫిక్ పెరిగినందువలన వీధి వ్యాపారులతోపుడు బండ్లతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని ప్రజల నుండి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయక తప్పడం లేదని అన్నారు. తోపుడుబండ్ల వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, ఫ్లైఓవర్ కింద అన్ని సౌకర్యాలతో ప్రత్యన్న ఏర్పాట్లు చేసేందుకు నిశ్చయించాం. కొన్ని ఖానాలలో డీసీఎంలు, బొలేరోలు, జెసిబిలు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నాం మిర్యాలగూడ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యేలా ప్రభుత్వ నిర్ణయానికి సహకరించాలని కోరుతున్నాం . ప్రతి అంశాన్ని రాద్ధాంతం చేయడమే పనిగా ప్రతిపక్షాలు ఉండటం శోచనీయం . విపరీతంగా పెరిగిన పట్టణ ప్రజల సౌకర్యం కోసం విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ప్రత్యేక ఫీడర్లు ఏర్పాటు చేయాలని తాను అసెంబ్లీలో ప్రస్తావించగా, దానిని తప్పుడు ప్రచారం చేయటం ప్రతిపక్ష పార్టీల విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. మిర్యాలగూడ అభివృద్ధి కోసం తమ అనుభవంతో ఎలాంటి సలహాలు ఇచ్చిన పాటించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

## ఆవేర్ గ్లోబల్ ఆసుపత్రిలో టీబీ అవగాహన వారోత్సవం

ఎల్బీనగర్ఎల్ బి నగర్ లోని గ్లేనీగల్స్ అవేర్ గ్లోబల్ ఆసుపత్రిలో టీబీ వ్యాధి అవగాహన వారోత్సవాలు నిర్వహించారు. ప్రపంచంలో సంవత్సరానికి కోటి పైగా ప్రజలు టీబీ వ్యాధిపై అవగాహన లేకపోవడం వలన వ్యాధి బారిన పడి మృతి చెందుతున్నారని, రెండు వారాల పాటు దగ్గు, ఉబ్బరం, ఆకలి కాకపోవడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే వాటిని గుర్తించి వెంటనే డాక్టర్ను సంప్రదించి సరైన పరీక్షలు చేయించుకోవాలి. ఆరు నెలలు ట్రీట్మెంట్ తీసుకుంటే నయమవుతుందని సూచించారు వైద్యులు. ,ముందస్తుగానే టీబీ వ్యాధి నివారణ చర్యలతో ప్రాణాపాయం ఉండదని తెలిపారు గ్లేనీగల్స్ అవేర్ గ్లోబల్ ఆసుపత్రి వైద్యులు...

## విద్యార్థులే కేంద్రంగా విద్యా బోధన జరగాలి
## జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి

కోహెడ కోహెడ మండలకేంద్రంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. 50 లక్షల రూపాయలతో శనిగరం, కోహెడ, అంతక్కపేట జెడ్పి హై స్కూల్ లలో ల్యాబ్ ను ఏర్పాటు చేసేందుకు సహకరించిన టిఎస్ ఐజీ డైరెక్టర్ అర్చన సురేష్, సేల్స్ ఫోర్సెస్ సంస్థ ప్రతినిధి కిరణ్మై, నిర్మాన్ ఎన్జీఓ ప్రతినిధి మధురీ కనకాల లకు ధన్యవాదములు.

# వైసీపీకి ఎమ్మెల్సీ మర్రి రాజీనామా...

గుంటూరు మార్చి 20

అసలే ఎండాకాలం.. ఆపై విపరీతమైన ఉక్కపోత. ప్రస్తుతం ఫ్యాన్ పార్టీలో అదే జరుగుతోంది. ఫ్యాన్ గాలి సరిగా తగలక ఫ్యాన్‌కు దూరంగా ఉండాలని డిసైడ్ అయ్యారు కొందరు నేతలు. తాజాగా పల్నాడుకు చెందిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ ఆ పార్టీకి రాంరాం చెప్పేశారు. తన లేఖను అధినేత జగన్‌కు పంపించారు. దీంతో ఇప్పటివరకు ఆ పార్టీలో రాజీనామాలు చేసిన ఎమ్మెల్సీల సంఖ్య ఐదుకు చేరింది. పల్నాడు జిల్లాలో వైసీపీకి ఊహించని షాక్ తగిలింది. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా చేశారు. ఎమ్మెల్సీ పదవికి సైతం ఆయన రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది. కొన్నాళ్లుగా ఆయన పార్టీపై అసంతృప్తితో రగిలిపోతున్నారు. ముఖ్యంగా అధినేతతోపాటు కొందరి వ్యవహారశైలి నచ్చక రాజీనామా చేయాలనే నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. వైసీపీలో కీలక నేతల్లో మర్రి రాజశేఖర్ ఒకరు. 2004 చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలుపొందిన చరిత్ర ఆయనది. ఆ తర్వాత మారిన రాజకీయాల నేపథ్యంలో సీఎం రాజశేఖర్‌రెడ్డికి దగ్గరయ్యారు. ఆ తర్వాత గుంటూరు నుంచి కీలక నేతల్లో ఒకరిగా పేరు తెచ్చారు. 2009 ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు. అయినా సరే కాంగ్రెస్ పార్టీ ప్రయార్టీ ఇచ్చింది. ఆ తర్వాత జరిగిన పరిణామాలతో వైఎస్ అభిమానంతో జగన్ పార్టీలోకి వెళ్లారు. పార్టీ పెట్టిన నుంచి వైసీపీలో కంటిన్యూగా ఉన్న నేతల్లో ఆయన కూడా ఒకరు. 2014లో వైసీపీ తరపున పోటీ చేసి ఓటమి పాలయ్యారు రాజశేఖర్. 2019 ఎన్నికల సమయంలో మర్రి రాజశేఖర్‌కు ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రిని చేస్తానని జగన్ హామీ ఇచ్చారు. ఈసారి విడుదల రజనీని గెలిపించాలని చిలుకలూరి పేట బహిరంగసభలో చెప్పారు. చెప్పినట్టుగా రజనీ గెలిచింది. వైసీపీ అధికారంలోకి వచ్చింది. కాకపోతే మర్రి రాజశేఖర్‌కు ఎమ్మెల్సీ ఇవ్వడానికి దాదాపు మూడేళ్లు పట్టింది. కానీ మంత్రి పదవి మాత్రం ఆయనకు అందని ద్రాక్ష అయ్యింది. 2024 చిలకలూరిపేట నుంచి పోటీ చేయాలని భావించారు మర్రి రాజశేఖర్. అయితే అక్కడి నుంచి వైసీపీ తరపున మనోహర్ నాయుడు పోటీ చేశారు. టీడీపీ అభ్యర్థి చేతిలో ఓటమి పాలయ్యారు. మొన్నటి ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలైంది. చిలుకలూరిపేట పార్టీ ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు అప్పగిస్తారని ఆయన భావించారు. మరోసారి విడుదల రజినీని నియమించారు. అప్పటి నుంచి ఆయన ఆగ్రహంతో రగిలిపోతున్నారు. రాజకీయాల్లోకి వచ్చి తన కెరీర్ నాశనం చేసుకున్నానని పలుమార్లు తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. పార్టీలోకి వచ్చి తాను ఆర్థికంగా నష్టపోయానని, పార్టీ తనను ఆదుకోలేదని తన సన్నిహితుల వద్ద వాపోయారు. ఒకానొక దశలో రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించారు కూడా. గుంటూరు కోర్టులో న్యాయవాదిగా దర్శనమిచ్చారు మర్రి రాజశేఖర్. ఈ విషయం తెలియగానే అప్పటి సీఎం జగన్ వెంటనే పిలిచి ఆయనకు ఎమ్మెల్సీ ఇచ్చారు. రెండేళ్ల కిందట ఆయనకు ఆ పదవి ఇచ్చారు. తాజాగా పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. రేపోమాపో ఎమ్మెల్సీ పదవికి ఆయన రాజీనామా చేస్తారని అంటున్నారు. ఆయన టీడీపీ నేతలతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు నలుగురు ఎమ్మెల్సీలు వైసీపీ రాజీనామా చేశారు. మర్రి రాజశేఖర్ ఐదో వ్యక్తి. ఎమ్మెల్సీల రాజీనామాలను మండలి ఛైర్మన్ మోషేన్ రాజు ఆమోదించలేదు. వీరితోపాటు మరి కొంతమంది నేతలు రాజీనామాలకు రెడీగా ఉన్నట్లు ఓ ఫీలర్ బయటకు వచ్చింది. రాబోయే రోజుల్లో ఇంకెంత మంది బయటకు వస్తారో చూడాలి.

# బీజేపీతో టచ్ లోకి జూనియర్...

విజయవాడ, మార్చి 20,

నందమూరి కుటుంబం పై గాసిప్స్ నడుస్తుంటాయి. కుటుంబ సభ్యుల మధ్య విభేదాలు ఉన్నాయని పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తుంటుంది. సోషల్ మీడియా వేదికగా అనేక రకాలుగా ప్రచారం నడుస్తూ ఉంటుంది. అయితే దానిపై స్పందించారు ఎన్టీఆర్ కుమార్తె, బిజెపి రాష్ట్ర చీఫ్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి. ముఖ్యంగా జూనియర్ ఎన్టీఆర్ ను నందమూరి కుటుంబం దూరం పెట్టిందంటూ గత కొంతకాలంగా వార్తలు వస్తూనే ఉన్నాయి. బాలకృష్ణకు, ఎన్టీఆర్ కు మధ్య దూరం బాగా పెరిగిందని.. జూనియర్ ఎన్టీఆర్ తో ఉండడం వల్ల కళ్యాణ్ రామ్ ను సైతం బాలకృష్ణ పక్కన పెట్టారని వార్తలు గుప్పుమన్నాయి. నందమూరి కుటుంబమంతా ఒకవైపు.. జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్ ఒకవైపు అన్నట్టు వార్తలు వచ్చాయి. కానీ ఇటువంటి సమయంలోనే పురందేశ్వరి జూనియర్ ఎన్టీఆర్ పై వ్యాఖ్యానించారు. బాలకృష్ణదూకుడుగా ఉన్నారు. ఒకవైపు సినిమాలు చేస్తూనే మరోవైపు రాజకీయాల్లో కొనసాగుతున్నారు. మరోవైపు అన్ స్టాపబుల్ అంటూ సందడి చేస్తున్నారు.

అయితే ఈ కార్యక్రమానికి స్టార్ హీరోలంతా వచ్చారు. కానీ నందమూరి కుటుంబానికి చెందిన జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్ మాత్రం రాలేదు. దీంతో ఆ కుటుంబంలో విభేదాలు చర్చకు వచ్చాయి. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పురందేశ్వరి మాట్లాడారు. నందమూరి కుటుంబంలో విభేదాలు లేవని అర్థం వచ్చేలా మాట్లాడారు. అసలు ఆ పరిస్థితి లేదన్నట్టు సంకేతాలు ఇచ్చారు. దీంతో నందమూరి కుటుంబం చుట్టూ జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని తేలిపోయింది. ఓ మీడియా ఇంటర్వ్యూలో పురందేశ్వరి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. జూనియర్ ఎన్టీఆర్ తో మీ అనుబంధం ఎలా ఉంటుంది అన్న ప్రశ్నకు.. అత్తగా తనను తారక్ ఎంతో గౌరవిస్తాడని.. పెద్దలంటే చాలా గౌరవమని.. తనంటే బాగా ఇష్టమని చెప్పారు.

అంతేకాకుండా పిల్లలందరితో ప్రతిరోజు టచ్ లో ఉంటామని.. ప్రతిరోజు ఫోన్ చేస్తుంటామని.. వీడియో కాల్స్ కూడా చేసుకుని మాట్లాడుకుంటామని వివరించారు. సినిమాలకు సంబంధించి తాను తారక్, కళ్యాణ్ రామ్ లకు ఎటువంటి సలహాలు ఇవ్వనని పురందేశ్వరి చెప్పుకొచ్చారు. బాలకృష్ణతో ఆ ఇద్దరూ యువ హీరోలకు గ్యాప్ భారీగా పెరిగిందని.. కోల్డ్ వార్ నడుస్తోంది అంటూ వార్తలు వచ్చాయి. తాజాగా పురందేశ్వరి చేసిన వ్యాఖ్యలతో అటువంటి వార్తలకు ఫుల్ స్టాప్ పెట్టినట్లు అయింది. కొద్దిరోజుల కిందట బాలకృష్ణకు పద్మ అవార్డు ప్రకటించారు. ఆ క్రమంలో జూనియర్ ఎన్టీఆర్ అభినందనలు తెలిపారు. బాలా బాబాయ్ అంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల ఓ సినిమా ఫంక్షన్లో సైతం కళ్యాణ్ రామ్ బాబాయి ప్రస్తావన తీసుకొచ్చారు. మొత్తానికైతే నందమూరి కుటుంబంలో కోల్డ్ వార్ క్లైమాక్స్ కు చేరుకున్నట్టేనని తేలిపోయింది.

======================

## శంషాబాద్లోని ఈకేఏఎం కన్వెన్షన్ హాల్లో అగ్ని ప్రమాదం

రంగారెడ్డి

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న ఈకేఏఎం కన్వెన్షన్ హాల్లో అగ్నిప్రమాదం. జరిగింది. మంటల ధాటికి పొగలు ఆకాశాన్ని అంటాయి. స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. అగ్ని మాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేసారు.

## మార్చి 22న 'ఎర్త్ అవర్' పాటించండి: గవర్నర్ అబ్దుల్ నజీర్

విజయవాడ, మార్చి 20:

వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ (చిచిఈ) ఎర్త్ అవర్ గ్లోబల్ ఉద్యమంలో భాగంగా, మార్చి 22వ తేదీ శనివారం రాత్రి 8.30 గంటల నుండి 9.30 గంటల వరకు ఒక గంట పాటు అన్ని అనవసరమైన లైట్లను స్వచ్ఛందంగా ఆపివేసి 'ఎర్త్ అవర్' పాటించాలని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. చిచిఈ యొక్క ఎర్త్ అవర్ ప్రచారం ప్రపంచవ్యాప్తంగా ఒక గంట పాటు అనవసరమైన లైట్లను స్వచ్ఛందంగా ఆపివేయడం ద్వారా వాతావరణ పరిరక్షణ ఉద్యమంలో ప్రజలను ఏకం చేస్తూ, భవిష్యత్ తరాలకు మెరుగైన ప్రపంచాన్ని అందించడంలో సహాయపడుతుందని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు.

## బీదత్వం పోవాలంటే సమసమాజ నిర్మాణం కావాలి

అట్టగుడు వర్గాల అభివృద్ధికి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కేఎల్ఆర్

సమసమాజ నిర్మాణంతోనే అభివృద్ధి సాధ్యమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.

ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42శాతం రిజర్వేషన్ల పెంపు, రాజీవ్ యువ వికాసం మూడు కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోనున్నాయని కిచ్చెన్న అన్నారు.

తుక్కుగూడ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... అణగారిన వర్గాలను అన్ని రంగాల్లో రాణించేందుకు సీఎం రేవంత్ రెడ్డి గారు ఎస్సీ వర్గీకరణ, బీసీ 42శాతం రిజర్వేషన్ల బిల్లులకు చట్టబద్ధత కల్పించారని కొనియాడారు.

ఉన్నత చదువులు, ఉద్యోగాలు, వ్యాపారాల్లో ఒక్క అగ్రవర్ణాలే కాకుండా అన్ని వర్గాలు రాణించేలా స్కిల్ యూనివర్శిటీని నెలకొల్పుతున్నామని లక్ష్మారెడ్డి తెలిపారు.

మహేశ్వరం నియోజకవర్గం తరపున సీఎం రేవంత్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపిన కేఎల్ఆర్... బీసీలకు రాజకీయాల్లోనూ 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు.

దేశానికి ఆదర్శంగా నిలిచిన ఈ రెండు బిల్లులు... కేంద్రం ఆమోదించాలని కేఎల్ఆర్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళానేతలు పాల్గొన్నారు

## లా అండ్ ఆర్డర్ అమలులో వనపర్తి జిల్లా ముందుండాలి
### మెగా వైద్య శిబిరం ప్రారంభ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి

లా అండ్ ఆర్డర్ అమలులో వనపర్తి జిల్లా ముందుండాలని, ఆరోగ్య మంత్రమైన పోలీస్ వ్యవస్థ ఏర్పాటుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.

గురువారం వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లాపోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని ఆయన కలెక్టర్, ఎస్పీలతో కలిసి ప్రారంభించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరు, వారి కుటుంబ సభ్యులు ఆరోగ్యవంతంగా ఉండాలని కోరుకుంటూ ఈ మెఘ వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన జిల్లా పోలీస్ శాఖను ఆయన అభినందించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం, పోలీసు వైద్య సదుపాయాలపై, ప్రజా వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించారని అందుకు అనుగుణంగానే వనపర్తి జిల్లాకు 502 బెడ్డెడ్ హాస్పిటల్ ను మంజూరు చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వనపర్తి జిల్లా ఆస్పత్రిలో అందించే వైద్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించామని కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో అన్ని రకాల సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, ఎస్పీ రావుల గిరిధర్, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పర్వతాపూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఉద్రిక్తత

మేడ్చల్ మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి పర్వతాపూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఉద్రిక్తత నెలకొంది. అసలైన లబ్ధిదారులు కాకుండా ఇతరులు వచ్చి తమ ఇండ్లలో ఉంటున్నారని ఇంటి పట్టాలున్న లబ్దిదారలు ఆగ్రహం వ్యక్తం చేసారు.

# విద్యుత్ శాఖాధికారుల నోటీసులు అక్వా రైతుల అందోళన

అమలాపురం

విద్యుత్ శాఖ అధికారులు ఆకస్మిక దాడుల పేరుతో ఆక్వా రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో జరిగిన ఆక్వా రైతుల సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. విద్యుత్ శాఖాధికారులు ట్రాన్స్ ఫార్మర్ లోడు పెంచుకోవాలని, లక్షలాది రూపాయలు కట్టాలని ఆక్వా రైతులకు నోటీసులు పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లుల బకాయి పేరుతో చెరువుల విద్యుత్ కనెక్షన్ అర్ధాంతరంగా తొలగించడంతో ఆక్సిజన్ అందక చేపలు రొయ్యలు చనిపోయి రైతులకు లక్షలాది రూపాయల నష్టం వస్తోందని రైతులు ఆరోపించారు. మరో పక్క రొయ్య పంట చేతికి వచ్చే సమయానికి ఎగుమతి దారులు మోనోపలీగా ఉంటూ రొయ్యల రేట్లు తగ్గించి ఆక్వా రైతులకు నష్టం చేకూరుస్తున్నారని తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల సమావేశం డిమాండ్ చేసింది.

# క్రికెట్ స్టేడియం పేరు మార్పు వైకాపా అందోళన

విశాఖపట్నం

వైజాగ్ క్రికెట్ స్టేడియానికి వైఎస్ఆర్ పేరును తొలగించడం పట్ల వైసీపీ నేతలు ఆందోళనలకు పిలుపుని చ్చారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు కొందరు వైసీపీ నేతలను హౌజ్ అరెస్ట్ చేశారు. అంతేగాక ఆందోళనలో పాల్గొనేందుకు వస్తు న్న మరికొందరిని అరెస్ట్ చేశారు. ఈ ఆందోళనలో భాగంగా వైసీపీ నాయ కులు, కార్యకర్తలు మధురవాడ లోని ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వద్దకు చేరుకొని, వైఎస్ఆర్ విగ్రహం ముందు నిరసనలు తెలుపుతున్నా రు. ఈ సందర్భంగా వైజాగ్ క్రికెట్ స్టేడియానికి తొలగించిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరును తిరిగి పునరుద్ధరించాలని వైసీపీ శ్రేణులు డిమాండ్ చేస్తున్నారు. అంతేగాక వైఎస్ఆర్ పేరు తిరిగి పెట్టకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరిస్తు న్నారు.

# వరల్డ్ హెడ్ ఇంజూరీ డే సందర్భంగా రెనే హాస్పిటల్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

''ప్రపంచ తల గాయాల అవగాహన దినం''ను పురస్కరించుకొని రెనే హాస్పిటల్, కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు సంయుక్త ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలో బైక్ ర్యాలీనీ నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కరికీ రోడ్డు ప్రమాదాల వల్ల తలకు బలమైన గాయాలు కావడం వల్ల నేడు దేశంలో అనేక మంది ప్రాణాలు కోల్పోవడం లేదా శాశ్వత అంగ వైకల్యంతో నిండు జీవితాలు కోల్పోవడం జరుగుతోంది. కేవలం హెల్మెట్ ధరించడం ద్వారా తలకు ఎటువంటి గాయాలు కాకుండా ఉండొచ్చని ఈ విషయాన్ని ప్రజలందరికీ తెలియజేయాలని, ప్రతి ఒక్కరికీ హెల్మెట్ ధరించడం పట్ల అవగాహన పెంపొందించాలన్న ఒక సదుద్దేశ్యంతో ఈ ర్యాలీ నిర్వహించడం జరిగింది.

ఈ బైక్ ర్యాలికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ ఏసిపి వెంకట్ స్వామి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి మాట్లాడుతూ బైక్ నడిపే ప్రతి క్షణం లేదా పిలియన్ రైడర్‌గా ప్రయాణించే సందర్భంలో విధిగా హెల్మెట్ ధరించాలని, మన కుటుంబం కోసమైనా ఆరోగ్యంగా జీవించాలని అన్నారు. ఈ బైక్ ర్యాలిని రెనే హాస్పిటల్ నుండి ప్రారంభించి ఈ ర్యాలీ మంచిర్యాల చౌరస్తా, గాంధీ రోడ్డు, రాజీవ్ చౌక్, టవర్ సర్కిల్, బస్ స్టాండ్ ద్వారా గీతా భవన్ వద్ద గల తెలంగాణా చౌక్ వద్దకు చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ గౌస్ అలాం చేతుల మీదుగా సుమారు 200 మంది మున్సిపల్ కార్మికులు, అంబులెన్స్ డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది కి ఉచితంగా హెల్మెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపి గౌస్ అలాం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది తల గాయాల కారణంగా ప్రాణాలను కోల్పోతున్నారు. తల గాయాలు అనేవి కేవలం వ్యక్తిగత సమస్యలు కాదు... ఇవి కుటుంబాలను, సమాజాన్ని ప్రభావితం చేసే గొప్ప సమస్య అని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు తప్పకుండా పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. రెనే హాస్పిటల్స్ అధినేత ప్రొఫెసర్ డా.బంగారి స్వామి మాట్లాడుతూ తన వైద్య వృత్తిలో చాలా వరకు ప్రమాదాలు జాగ్రత్తలు పాటించక పోవడం వల్లనే జరిగాయని, ఒక రోడ్ ప్రమాదం జరగడం వల్ల కేవలం ప్రత్యక్షంగా ఒక వ్యక్తి గాయపడడం లేక చనిపోవడం మాత్రమే జరుగుతోందని అందరు అనుకుంటారు అని కానీ ఒక కుటుంబం మొత్తం ప్రభావితం అవుతుందని చిన్న తనంలోనే తల్లితండ్రులను కోల్పోయే పరిస్థితి, సరైన సమయంలో కుటుంబానికి అంది వచ్చే వయసున్న సంతానాన్ని కోల్పోయే తల్లితండ్రులను తన కెరీర్ లో ఎంతో మందిని చూశానని అన్నారు. కేవలం వాహనం నడిపేవారే కాక వెనక కూర్చున్న వారు కూడా హెల్మెట్ ధరించాలని, ఒక వేళ కార్ లో వెళితే తప్పకుండా సీట్ బెల్ట్ ధరించాలని అన్నారు. వాహనం అనేది సుఖవంతమైన ప్రయాణానికి మాత్రమే అని

వేగమంతమైన ప్రయాణానికి కాదు అనే ఈ ఒక్క విషయం అందరు తప్పకుండా గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రెనే హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, సీనియర్ ఇన్ఫర్టిలిటి స్పెషలిస్ట్ డా.బంగారి రజనీ ప్రియదర్శిని, వన్ టౌన్ సిఐ కోటేశ్, టూ టౌన్ సిఐ సృజన్ రెడ్డి, త్రీ టౌన్ సిఐ జాన్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ పర్స రమేష్ , రెనే హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రవీంద్రా చారి, గుండె వైద్య నిపుణులు డా.దినకర్, సీనియర్ ఫీజీషియన్ డా.నిఖిల్ లక్ష్మణ్, డీన్ డా. మునీష్, డా.కృష్ణా రెడ్డి, డా. లతీశ్ రెడ్డి, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్, ఇండియన్ యూత్ సెక్యూర్డ్ ఆర్గనైజేషన్ ప్రతినిధి ఘన్ శ్యామ్, సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు డా.బుర్ర మధుసూదన్ రెడ్డి, తెలంగాణా ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ జనార్ధన్ రెడ్డి , తుమ్మల రమేష్ రెడ్డి, ౹ాఖీ శేఖర్, లతో పాటు సుమారు 300 మంది హెల్మెట్ ధరించిన బైక్ రైడర్ పాల్గొన్ని నగర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు.

======================

# విశాఖ స్టేడియంపై పొలిటికల్ గేమ్

విశాఖపట్టణం, మార్చి 20, (

విశాఖ క్రికెట్ స్టేడియం పేరు మార్పుపై వైఎస్సార్‌సీపీ నేతలు నానా రచ్చ చేస్తున్నారు. అటు, టీడీపీ సైతం స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తుండటంతో రచ్చ రంజుగా మారింది. విశాఖ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంపై ఏపీలో పొలిటికల్ గేమ్ నడుస్తోంది. స్టేడియంకు వైఎస్సార్ పేరు తీసేయడమే లేటెస్ట్ వివాదానికి కారణం. మా నాయకుడి పేరు తొలగిస్తారంటూ వైసీపీ నేతలు తప్పుబడుతున్నారు. మేటర్ విశాఖ స్టేడియం గురించి కాబట్టి మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ రెడ్డి ఈ గొడవను లీడ్ చేస్తున్నారు. మీడియా ముందు గొంతు చించుకోవడంతో పాటు.. పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యక్ష ఆందోళనలకు రెడీ అవుతున్నారు. విశాఖ స్టేడియంకు వైఎస్సార్ పేరు తీసిపడేయడంపై సోషల్ మీడియాలో ఇరు వర్గాలు బౌన్సర్లు, సిక్సర్లతో పొలిటికల్ గేమ్ ఆడుతున్నారు. పేరు మార్చితే.. ఆ నొప్పి ఎలా ఉంటుందో ఇప్పుడు తెలిసొస్తుందా అంటూ వైసీపీని కవ్విస్తున్నారు టీడీపీ, జనసేన వారియర్స్. గతంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో ఎన్టీఆర్ పేరు తీసేసి.. వైఎస్సార్ అని పెట్టడాన్ని గుర్తు చేసి కామెంట్లతో కుమ్మేస్తున్నారు. 1986లో హెల్త్ యూనివర్సిటీని స్థాపించిందే అప్పటి సీఎం నందమూరి తారకరామారావు. అందుకే, ఆయన పేరు మీద ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ అని పెట్టడంలో లాజిక్ ఉంది. అలాంటి ఎన్టీఆర్ పేరును తీసేసి.. గత సీఎం జగన్ తన తండ్రి పేరుతో వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీగా పేరు మార్చిన మేటర్ ను ఇప్పుడు మళ్లీ తెరమీదకు తెస్తున్నారు. ఆనాడు ఆయన చేసింది తప్పు కానప్పుడు.. ఇప్పుడు విశాఖ క్రికెట్ స్టేడియంకు వైఎస్సార్ పేరు తీసేయండం కూడా తప్పు కాదని వాదిస్తున్నారు. వైజాగ్ స్టేడియం వైఎస్సార్ ఏమైనా కట్టించాడా? ఆయన పేరు ఎందుకు పెట్టారంటూ గట్టి ఫైటే నడుస్తోంది సోషల్ మీడియాలో. అది ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కు సంబంధించిన స్టేడియం కాబట్టి ౦అం పేరు మీదుగా ఉండటమే కరెక్ట్ అంటూ వైసీపీకి స్ట్రాంగ్ కౌంటర్లు పడుతున్నాయి. పేరులో ఏముందిలే అని పంతానికి పోకుండా.. పవర్ లేనప్పుడు సైలెంట్‌గా పడుండాలి కానీ.. కాదూ కూడదు.. వైఎస్సార్ పేరు తీయొద్దు.. రోడ్ల మీదకు వస్తాం.. రచ్చ చేస్తాం.. అంటే కుదరదు. ఇక్కడుంది కూటమి ప్రభుత్వం. తాట తీస్తారు జాగ్రత్త.. అంటూ తెలుగు తమ్ముళ్లు, జన సైనికులు జగన్ అభిమానులను ఓ ఆటాడుకుంటున్నారు. దమ్ముంటే విశాఖ స్టేడియంకు రండి.. అసలైన ఆడుదాం ఆంధ్రా అంటే ఏంటో చూపిస్తాం అంటూ సవాళ్లు విసురుతున్నారు.

# ఆటోమొబైల్ మార్కెట్ ను శాసిస్తున్న భారత్

ముంబై, మార్చి 20,

దేశంలో ఆటోమొబైల్ పరిశ్రమలో మారుతీ సుజుకీ అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ. ఇది ప్రధానంగా పేద మధ్య తరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకుని కార్లను విడుదల చేస్తుంది. ధర చాలా వరకు అందుబాటులో ఉంచడం దీని ప్రత్యేకత. అందుకే గత దశాబ్దాల కాలంగా కూడా మారుతీ అంటే ప్రజలకు ఎనలేని అభిమానం. కారు కొనాలని కోరిక ఉండి కొనలేక భాదపడుతున్న వారికీ మారుతీ తక్కువ ధరలోనే తన ప్రసిద్ధ మోడళ్లను అందిస్తూ సొంత కారు కలిగి ఉండాలనే కోరికను నెరవేర్చుతుంది. అమ్మకాల్లో ప్రతేడాది కూడా మొదటి స్థానంలో నిలవడం మారుతీకే చెందుతుంది. మార్కెట్లో చాలా కార్ల తయారీ కంపెనీలు ఉన్నప్పటికీ మారుతి సుజుకీ కార్లంటేనే మన దేశంలో చాలా మందికి ఇష్టం. సాధారణంగా ఏ రంగంలో అయినా పోటీ అనేది కామన్ గా ఉంటుంది. అయితే ఆటోమొబైల్ రంగంలో ఇది మరికాస్త ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే ఉత్పత్తి, ఆదాయం పొందడంలో ఎవరికీ వారు పోటీగానే ఉంటారు. ఆటోమొబైల్ రంగంలో ప్రధాన తయారీదారులుగా యూరోపియన్, అమెరికన్, జపనీస్, కొరియన్, చైనా దేశాలు అగ్రస్థానంలో ఉన్నాయి. ప్రపంచ ఆటోమొబైల్ పరిశ్రమలో అగ్ర స్థానంలో ఉన్న టాప్ కంపెనీలను గురించి తెలుసుకుందాం.

టయోటా : జపాన్లో అత్యధికంగా 40శాతం మార్కెట్ షేర్ తో టయోటా కార్లే ఉంటాయి. కిచిరో టయోడా 1937లో దీన్ని స్థాపించారు. ప్రస్తుతం మన ఇండియాలో మారుతి సుజుకీ భాగస్వామ్యంతో కార్లను విక్రయిస్తుంది.

మెర్సిడెస్ బెంజ్ : కాస్ట్లీ కార్లకు పెట్టింది పేరు మెర్సిడెస్ బెంజ్. జర్మనీకి చెందిన కార్ల్ బెంజ్, గొట్టి లీబ్ డెయిమ్లర్ మెర్సిడెస్ బెంజ్ ను నెలకొల్పారు. 1926లో ఈ కంపెనీ ఉత్పత్తి చేసిన తొలికారు మార్కెట్లోకి వచ్చింది.

బుగాటి : లగ్జరీ కార్లను ఉత్పత్తి చేయడంతో దీనికి సాటి మరొకటి లేదు. 1909లో ఫ్రాన్స్కి చెందిన ఎట్టోర్ బుగాటి ఈ కంపెనీని ఏర్పాటు చేశారు. స్పోర్ట్స్ కార్లను ఈ సంస్థ ఉత్పత్తి చేస్తుంటుంది.

బీఎండబ్ల్యూ : సెలబ్రిటీలు కోరుకునే కారు ఇది. కార్ల్ రాప్, గుస్తోవ్ ఒట్టో 1916లో జర్మనీలో బీఎండబ్ల్యూ కంపెనీనీ స్థాపించారు. ఈ సంస్థ ప్రారంభంలో ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్లను తయారుచేసేది.

లంబోరిని : స్టేటస్ సింబల్ గా కార్లను వాడాలనుకునే వారు ఈ కంపెనీ కార్లను కొనుగోలు చేస్తుంటారు. లంబోర్గిని మెర్రుష్సియో 1963లో ఇటలీలో స్థాపించారు. లగ్జరీ కార్లను ఈ సంస్థ ఉత్పత్తి చేస్తుంటుంది.

రోల్స్ రాయ్స్ : 1906లో బ్రిటిష్కి చెందిన చార్లెస్ రోల్స్, హెన్రీ రాయ్స్ రూపొందించిన లగ్జరీ కార్ల కంపెనీ ఇది. వీరి పేర్ల మీదుగానే రోల్స్ రాయ్స్ అయ్యింది. ఈ కార్లు ధరకు తగ్గట్లే రాయల్ లుక్ ను కలిగి ఉంటాయి.

ఆడి : జర్మనీకి చెందిన ఆగస్ట్ హోర్స్ అనే వ్యక్తి 1909లో ఈ సంస్థను నెలకొల్పారు. ఫోక్స్ వాగన్ గ్రూప్ కు చెందిన సంస్థ ఇది.

టెస్లా : 2003లో మార్టిన్ ఎబహార్ట్, మార్క్ టార్పెన్నింగ్ కలిసి టెస్లాను స్థాపించారు. 2004లో ఎలాన్ మస్క్ టెస్లాలో పెట్టుబడిదారుడిగా చేరి 2008కి సీఈఓ స్థాయికి ఎదిగారు. ఇప్పుడు టెస్లా మస్క్ సొంతం.

ల్యాండ్ రోవర్ : 1947లో జాగ్వార్ ల్యాండ్ రోవర్ అనే వ్యక్తి బ్రిటన్లో ఈ కంపెనీని స్థాపించారు. తొలి కారు 1948లో మార్కెట్లోకి వచ్చింది. 2008లో టాటా ఈ సంస్థని కొనుగోలు చేసింది.


# ఎయిర్ లైన్స్ లో ఇండిగో హవా...

## 5 లక్షల చేరువలో ఎయిర్ ట్రాఫిక్

ముంబై, మార్చి 20,

జీవితంలో ఒక్కసారి అయినా విమానం ఎక్కాలని చాలా మంది కోరుకుంటూ ఉంటారు. కానీ విమాన ప్రయాణం ఖర్చుతో కూడుకున్న పని కాబట్టి చాలా మందికి అందనంత దూరంలో ఉంటుంది. మధ్య తరగతి ప్రజలను ఆకర్షించేందుకు ఎయిర్ లైన్స్ కంపెనీలు ప్రయత్నిస్తూనే ఉంటాయి. ఇందుకోసం చాలా కంపెనీలు పలు రకాల వ్యూహాలను రచిస్తూనే ఉన్నాయి. సంపన్న దేశాల మాదరి భారత్ లో ఎయిర్ లైన్స్ సేవలను విస్తరించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంది. ప్రస్తుతం ఆర్థిక వ్యవస్థలో భారత్ దూసుకుపోతుంది. ఇప్పటికే ప్రపంచంలో 4వ పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్, ఈ దశాబ్దం చివరి నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతున్నట్లు పలు అంతర్జాతీయ సంస్థలు అంచనా వేస్తున్నాయి. ఇదిలా ఉంటే మరోవైపు భారత విమానయాన రంగం కూడా గత పదేళ్ల కాలంలో బలమైన వృద్ధిని సాధించింది. ప్రస్తుతం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్ గా భారత్ అవతరించింది. పదేళ్ల కిందట 5వ స్థానంలో ఉన్న డొమెస్టిక్ ఎయిర్‌లైన్ మార్కెట్ ఇప్పుడు మూడో స్థానానికి చేరుకుంది. పదేళ్ల కిందట భారత్ దాదాపుగా ఎనిమిది మిలియన్ల సీట్లతో 5వ డొమెస్టిక్ ఎయిర్ లైన్ మార్కెట్‌గా ఉండేది. ఇండోనేషియా 4వ స్థానంలో, బ్రెజిల్ 3వ స్థానంలో ఉండేవి. అమెరికా, చైనాలు వరుసగా తొలి రెండుస్థానాలను ఆక్రమించుకున్నాయి. ప్రస్తుతం అమెరికా, చైనాల తర్వాత భారత్ మూడో అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్ గా అవతరించింది. బ్రెజిల్, ఇండోనేషియాలను దాటి ఏప్రిల్ 2024లో 15.6 మిలియన్ సీట్ల ఎయిర్‌లైన్ సామర్థ్యంలో మూడో స్థానానికి చేరినట్లు సంబంధిత శాఖ చేరుకుంది.

ప్రస్తుత విమానయాన మార్కెట్లో దేశీయ ఎయిర్ లైన్స్ సంస్థలు ఎంతెంత వాటా కలిగి ఉన్నాయో చూద్దాం. ఇండిగో 65.2శాతం, ఎయిర్ ఇండియా 25.7శాతం, అకాసా ఎయిర్ 4.7శాతం, స్పైస్ జెట్ 3.2శాతం, అలియన్స్ ఎయిర్ లైన్స్ 0.6శాతం, స్టార్ ఎయిర్ 0.4శాతం, ఫ్లై 91 0.1శాతం, ఇతర కంపెనీలు 0.1శాతంగా ఉన్నాయి. గత పదేళ్లో ఇండిగో దాని మార్కెట్ వాటాను రెట్టింపు చేసుకుంది. 2014లో 32 శాతం కెపాసిటీ నుంచి నేడు అది 62శాతానికి పెరిగింది. మిగిలిన మార్కెట్ కేవలం 0.7 శాతం మాత్రమే వృద్ధి చెందింది. అయితే ఇండిగోలో దేశీయ సామర్థ్యం




వృద్ధి రేటు వార్షికంగా 13.9 శాతంగా ఉందని వెల్లడించింది. గతేడాది నవంబర్ 19న ఒక్కరోజులోనే భారత్‌లో విమానయాన సంస్థలు 4,56,910 మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చాయి. కోవిడ్ తర్వాత ఇదే అత్యధిక సింగిల్ డే ఎయిర్ ట్రాఫిక్. గత పదేళ్లలో దేశంలోని విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 157కి పెరిగింది.

# మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి.....

ఖమ్మం:

మున్నేరు నది కిరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించేందుకు అవసరమైన భూ సేకరణతో పాటు, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి పోలేపల్లి వద్ద మున్నేరు పై జరుగుతున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు, రిటైనింగ్ వాల్ కొరకు భూసేకరణ పురోగతి, మున్నేరు భూ నిర్వాసితులకు ప్రభుత్వం ఇచ్చే స్థలం, మున్నేరు యాక్వీడేట్ ను పరిశీలించారు.

రోజువారి ఎంత మేరకు పని జరగాలో ప్రణాళిక చేసి, కార్యాచరణ చేయాలని, పనులు పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు బృందాలను ఏర్పాటు చేసుకొని, వచ్చే వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పరిస్దితులకు అనుగుణంగా పనులను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల మ్యాప్ లను పరిశీలించి, వరదలు వస్తే ఎంత మేరకు నీరు చేరుతుంది, అధికంగా ఫోర్స్ తో నీటి ప్రవాహం వచ్చినప్పుడు తట్టుకునేందుకు రిటైనింగ్ వాల్ లో నాణ్యత, నిర్మాణంలో మెటీరియల్, వాల్ క్యూరింగ్ విషయాలలో పాటించాల్సిన జాగ్రత్తలను కలెక్టర్ అధికారులకు, గుత్తేదారులకు వివరించారు. రిటైనింగ్ వాల్ ప్రక్కన మున్నేరు ఉన్నది అనే ఆనవాళు ళ్ళ పోకుండా నిర్మాణంలో చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఎక్కువ మొత్తంలో వరద వచ్చిన కూడా ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ప్రవాహ సామర్థ్యం అంచనాతో శాస్త్రీయంగా నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. మున్నేరు వాల్ కు ఆనుకొని రోడ్డు, రోడ్డు ప్రక్కన డ్రైనేజీ కాలువ నిర్మిస్తున్నామని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి భూములు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూమిని ఇచ్చి, భూసేకరణ చేసేలా అధికారులు రైతులతో చర్చలు జరుపుతున్నారని అన్నారు. భూనిర్వాసితులకు అభివృద్ధి చేసిన భూములు ప్రత్యామ్నాయంగా అందించి త్వరగా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూమి సేకరణ పూర్తి చేస్తామని తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి పనుల పురోగతిపై రోజువారి నివేదిక అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం వల్ల కలిగే ఉపయోగాలను వివరిస్తూ రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి సేకరించాల్సిన ప్రైవేట్ భూముల యజమానులతో చర్చించి సదరు భూములను వెంటనే స్వాధీనం చేసుకునే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఇ యం. వెంకటేశ్వర్లు, డి.ఇ. రమేష్, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, ఆర్.ఐ. క్రాంతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో స్నేహ సంబంధాల మెరుగు పడతాయి

## ప్రీమియర్ లీగ్ సీజన్ 2 పోటీలు ప్రారంభించిన ఎస్సైలు కిరణ్ కుమార్, సౌజన్య

తాండూర్ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడటంతో పాటు శరీర దారుఢ్యానికి ఎంతో అవసరమని తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్,మాదారం ఎస్సై సౌజన్యలు అన్నారు. గురువారం రోజున సర్కిల్ కార్యాలయం ఆవరణలోని క్రీడ ప్రాంగణంలో తాండూర్ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 పోటీలను ప్రారంభించి అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. నేటి తరం యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని మానసిక ఉల్లాసం కోసం ఈ క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనని ఓడిన వారు నిరుత్సాహపడకుండా విజయం వైపుకు పయనించాలన్నారు. క్రీడ ప్రాంగణంలో అందరూ క్రీడాకారులు స్నేహితుల్లాగా కలిసిమెలిసి ఆటలను ప్రదర్శించుకోవలన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు ముగింపు రోజున మొదటి బహుమతి 40000 నగదు తో పాటు మెమొంటో రెండవ బహుమతి 20వేల తో పాటు మెమొంటో అదేవిధంగా ఈ పోటీల్లో ప్రదర్శించిన క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతులు కూడా అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మాసాడి శశివర్ధన్, మైదనీ అనిల్ ,శివ ,అనుదీప్ రాజు, సహన కిరణ్, శ్రీధర్ ,సల్మాన్ ఖాన్, ప్రమోద్, వెంకటస్వామి తోపాటు బిజెపి సీనియర్ నాయకులు చిలువేరి శేషగిరి లు పాల్గొన్నారు.

# రైతు పోలాలు ఎండిపోకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలి

## - నీటి కాల్వల వద్ద అవసరమైన చర్యలు కల్పించాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి

జిల్లాలో ఎస్సారెస్పీ క్రింద యాసంగి పంట పొలాలు సరఫరాకు అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకుంటూ వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష డీ- 83 కాల్వ క్రింద యాసంగి పంటకు నీటి విడుదల పై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఎస్సారెస్పీ కాల్వ క్రింద యాసంగి పంట కింద 7 తడులలో 6 తడుల నీటిని ఇప్పటికే విడుదల చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. వేసవి ఉష్ణోగ్రతలు గణనీయం గా పెరిగిపోవడం, ఎస్సారెస్పీ నుంచి ఆశించిన స్థాయిలో నీరు విడుదల కాకపోవడం, ఎండ తీవ్రత వల్ల ఆవిరిలో కొంత నీరు నష్టపోవడం వంటి కారణాలవల్ల చివరి ఆయ కట్టు ప్రాంతాల్లో పంట పొలాల కు ఆశించిన స్థాయిలో నీరు అందడం లేదని అన్నారు.

ప్రస్తుతం మనకు అందుబాటు లో ఉన్న నీటి నిల్వలను జాగ్రత్తగా వినియోగించు కోవాలని, ఎస్సారెస్పీ కాల్వల పై ఎక్కడా నీటి వృథా కాకుం డా చర్యలు తీసుకోవాలని, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారు లకు సూచించారు. కాల్వలపై అవసరమైన చోట తగు చర్యలు తీసుకుంటూ నీటిని విడుదల చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## కేటీఆర్ కు ఘనస్వాగతం

యాదాద్రి భువనగిరి

ముఖ్య కార్యకర్తల సమావేశం కు సూర్యాపేట బయలుదేరుతున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ కు చౌటుప్పల్ లో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, పాల్వాయి స్రవంతి తదితరులు బొకె ఇచ్చి శాలువాతో సత్కరించారు.

## బోరు కోసం అన్నదమ్ముల ఘర్షణ ఐదుగురికి గాయాలు

మెదక్

శివ్వంపేట (మం) తిమ్మాపూర్ లో బోరు అన్నదమ్ముల మధ్య చిచ్చుపెట్టింది. ఇంటి వద్ద బోరు వేసే విషయంలో అన్నదమ్ములు బాలయ్య, భిక్షపతి కుటుంబీకుల మధ్య కొట్లాట జరిగింది. బాలయ్య ఇంటిపై అర్ధరాత్రి గొడ్డళ్లు, కొడవళ్లు, రాళ్లతో సోదరుడు బిక్షపతి కుమారులు దాడికి దిగారు. ఘటనలో బాలయ్య కుటుంబానికి చెందిన ఐదుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. బాధితులు సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దాడి జరిగిన సమయంలో 100 కు డయల్ చేసిన పోలీసులు స్పందించలేదని బాధితుల ఆరోపణ.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి? పలువురికి గాయాలు

మెదక్

పెద్ద శంకరంపేట (మం) కొలపల్లి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న ట్రావెల్స్ బస్సుని డిసిఎం ఢీ కొట్టిన ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు నారాయణమ్మ(50), సూరపమ్మ(60). మరో పదకొండు మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిలో నలుగురి పరిస్థితి విషమంగా మారింది. క్షతగాత్రులను జోగిపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బస్సులో ఉన్నవారంతా విజయనగరం వాసులుగా గుర్తించారు. వీరంతా తుల్జాపూర్ నుంచి శ్రీశైలం వెళ్తుండగా ఘటన జరిగింది.

## కలెక్టర్ హాస్టల్ నిద్ర కార్యక్రమం

యాదాద్రి

10 వ తరగతి విద్యార్థులు భయాందోళనకు గురికాకుండా కష్టపడి చదివిపరిక్షలు వ్రాసి తల్లి తండ్రులకు మరియు గురువులకు జిల్లాకు మంచి పేరు తేవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.

హాస్టల్ నిద్ర కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో ఎస్సీ బాలుర వసతి గృహంలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు బస చేయనున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్సి బాలుర హాస్టల్ లో కలియ తిరిగి విద్యార్థులతో ముఖా ముఖి కార్యక్రమం నిర్వహించారు. పదవ తరగతి పరిక్షలు పురస్కరించుకొని హాస్టల్ విద్యార్థులకు పరిక్ష సామాగ్రీ పరిక్ష ప్యాడ్, పెన్నులు, స్కెలు విద్యార్థులకు అందజేశారు. అనంతరం రోజు వారి దినచర్యను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం నాన్యమైన భోజనం అందించడం జరుగుతుందా అని అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ వంట గది, స్టోర్ రూమ్ కూరగాయలు బియ్యం నిల్వ ఉంచే స్థలాలను, గధులను, పరిసారాల ను పరిశీలించారు, విద్యార్థులతో మమేకమై వారి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించి చక్కగా చదువుకుని ఉన్నత విలువలతో తమ లక్ష్యాలను సాధించాలని తెలిపారు సబ్జెక్టుల వారీగా సాధన చేయించి విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేల సన్నంతమవ్వాలని విద్యార్థులు లక్ష్యాలుల నిర్దేశించుకుని కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలని మానసిక ఒత్తిడిని దరిచేరనివద్దని 10 ఫలితాలు విద్యార్థులు భవిష్యత్తుకు తొలిమెట్టు అని అన్నారు. పదవ తరగతిలో 10/10 జిపీయే సాధించాలని జిల్లాకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచనలు చేశారు. స్టడీ అవర్స్ అనంతరం విద్యార్థులతో కలిసి ముచ్చటిస్తూ బాగా చదువుకోవాలని జీవితంలో ఎంచుకున్న మంచి బాటలో ప్రయాణించాలని పిల్లలు కన్న కలలు సహకారం కావాలని ఆకాంక్షిస్తూ హాస్టల్ లో నిద్రించారు.

## ఇంద్రకీలాద్రి పై ఆక్టోపస్ మాక్ డ్రిల్

విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వరులు కొలువైన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఇంద్రకీలాద్రి పై భక్తుల భద్రత, ఆలయ పరిరక్షణ లో ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే ఏవిధంగా వ్యవహరించాలి అనే విషయం ప్రధానంగా తీసుకుని - ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆక్టోపస్ విభాగం అధికారులు బుధవారం అర్ధరాత్రి నుండి గురువారం తెల్లవారు జాము వరకు -ఇంద్రకీలాద్రి పై మాక్ డ్రిల్ నిర్వహించారు.అవాంచనీయ శక్తులు మెట్ల మార్గం నుండి ఇంద్రకీలాద్రి కి చేరుకున్నట్లు, ఆ సమాచారం ఆలయ అధికారులు, వన్ టౌన్ పోలీసులు నుండి అందుకున్న ఆక్టోపస్ విభాగం వారు ముందుగా జమ్మిదొడ్డి సమావేశం హాల్ లో దేవస్థానం, పోలీస్, రెవిన్యూ తదితర విభాగాల అధికారులతో చర్చించి, దేవస్థానం మ్యాప్ ప్రకారం యాక్షన్ ప్లాన్ రూపొందించి, ఇంద్రకీలాద్రి కి సాయుధ కమెండోలు చేరుకొని, సాహసవంతంగా దుండగుల వద్ద ఉన్న పేలుడు సామాగ్రి, ఆయుధాలు నిర్వీర్యం చేసి,వారిని అదుపులోకి తీసుకొని భక్తులను ఎలా రక్షించారు అనేది సీన్ క్రియేట్ చేసి, పరిష్కారం చూపించారు. ఇటువంటి పరిస్థితిలో ఆలయ సిబ్బంది, స్థానిక పోలీసులు,సెక్యూరిటీ, వైద్య సిబ్బంది,రెవిన్యూ సిబ్బంది ఎలా వ్యవహరించాలి అనేది వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం ఆక్టోపస్ అడిషనల్ ఎస్పీ రాజారెడ్డి, ఆక్టోపస్ డీ ఎస్పీ తిరుపతయ్య ఆధ్వర్యంలో దేవస్థానం అధికారులు, వన్ టౌన్ పోలీసులు, రెవిన్యూ, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

========================

# నడ్డా వారసుడి కోసం ప్రయత్నాలు

న్యూఢిల్లీ, మార్చి 20

భారతీయ జనతా పార్టీ లో జాతీయాధ్యక్షుడు సహా వివిధ రాష్ట్రాల అధ్యక్ష పదవుల భర్తీ కోసం విస్తృతంగా కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే ఆలస్యమవుతూ వస్తున్న కొత్త అధ్యక్షుల ఎంపిక ప్రక్రియను కొత్త హిందూ సంవత్సరంలో పూర్తి చేసి ప్రకటించాలని ఆ పార్టీ అగ్రనాయకత్వం భావిస్తోంది. కొత్త అధ్యక్షుడి పేరును ప్రకటించిన తర్వాత జరిగే బీజేపీ నేషనల్ కౌన్సిల్ సమావేశంలో కొత్త అధ్యక్షుడి ఎంపికకు ఆమోద ముద్ర వేయనున్నారు. ఈసారి బెంగళూరులో ఏప్రిల్ 18-20 తేదీల మధ్య నిర్వహించనున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అంటే ఈలోగా కొత్త జాతీయ అధ్యక్షుడి పేరును ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. మార్చి 30 తర్వాత కొత్త హిందూ సంవత్సరం మొదలవుతుంది. ఏప్రిల్ 2వ వారంలో కొత్త జాతీయాధ్యక్షుడి పేరును ప్రకటించి, ఆ తర్వాత జరిగే బీజేపీ నేషనల్ కౌన్సిల్ సమావేశంలో ఆమోద ముద్ర వేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం.బీజేపీలో జాతీయాధ్యక్షుడి ఎంపిక కోసం విస్తృతస్థాయి కసరత్తు ఉంటుంది. ఇందుకోసం దేశవ్యాప్తంగా కనీసం సగం రాష్ట్రాల్లో సంస్థాగత ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. బీజేపీకి రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు మెట్రో నగరాల యూనిట్లు కలుపుకుని మొత్తం 36 రాష్ట్రాలున్నాయి. మండల స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు అధ్యక్షుల ఎంపిక పూర్తి చేయాలి. అలా ఇప్పటి వరకు 13 రాష్ట్రాల్లో ప్రక్రియను పూర్తి చేసి రాష్ట్ర అధ్యక్షుల పేర్లను ప్రకటించగా.. త్వరలో పెద్ద రాష్ట్రాలైన ఉత్తర్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళతో పాటు తెలంగాణ, ఒడిశా, హర్యానా రాష్ట్రాల అధ్యక్షుల పేర్లను ప్రకటించనున్నట్టు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ రాష్ట్రాల్లో సంస్థాగత ఎన్నికల ప్రక్రియ ఇప్పటికే దాదాపు పూర్తయిందని, ఇక కొత్త అధ్యక్షుల పేర్లను ప్రకటించడమే మిగిలి ఉందని పార్టీ నేతలు చెబుతున్నారు. పార్టీ రాజ్యాంగం ప్రకారం సగం రాష్ట్రాలకు సంస్థాగత ఎన్నికలను పూర్తిచేస్తేనే.. జాతీయాధ్యక్షుడి పేరును ప్రకటించాల్సి ఉంటుంది. త్వరలో ప్రకటించబోయే రాష్ట్రాలతో సగం రాష్ట్రాల సంఖ్యను పూర్తిచేసి, అప్పుడు కొత్త అధ్యక్షుడి పేరను ప్రకటించేందుకు బీజేపీ అగ్రనాయకత్వం సమాయుమత్తమైంది.బీజేపీ జాతీయాధ్యక్షుడు సహా వివిధ రాష్ట్రాల అధ్యక్షుల ఎంపిక విషయంలో ఆ పార్టీ సైద్ధాంతిక మాతృసంస్థ రాష్ట్రీయ స్వయం సేవక్ పెద్దలతో పార్టీ అగ్రనాయకత్వం చర్చలు జరుపుతోంది. ప్రస్తుతం బెంగళూరులో ఆర్ఎస్ఎస్ జాతీయ ప్రతినిధి సభ సమావేశం జరుగుతోంది. నిజానికి ఈ కసరత్తు నవంబర్, డిసెంబర్ నెలల్లోనే జరగాల్సి ఉండగా.. కొన్ని రాష్ట్రాల్లో సంస్థాగత ఎన్నికలు ఆలస్యం కావడం, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పార్టీ అగ్రనాయకత్వం నిమగ్నమవడం వల్ల జాప్యం జరిగింది. ప్రస్తుతం జరుగుతున్న కసరత్తులో ఆర్ఎస్ఎస్, బీజేపీ అనుబంధ విభాగాలైన ఏబీవీపీ నేపథ్యం కల్గినవారికే అధ్యక్ష పదవులు అప్పగించాలని సమాలోచనలు జరుగుతున్నాయి. ఇప్పటికే జరిగిన మండల, జిల్లా అధ్యక్షుల ఎన్నికల్లో 'సంఘ్' నేపథ్యం కల్గినవారికే ప్రాధాన్యత లభించింది. సంస్థాగత ఎన్నికల ప్రక్రియ ఆలస్యమవడంలో ఇది కూడా ఒక కారణమని నేతలు చెబుతున్నారు. ఇప్పుడు రాష్ట్రాల అధ్యక్షుల విషయంలోనైనా, జాతీయాధ్యక్షుడి విషయంలోనైనా సరే 'సంఘ్' సిఫార్సులు, సూచనలకు ప్రాధాన్యత లభించే అవకాశం ఉంది.పంజాబ్ సహా మరికొన్ని రాష్ట్రాల్లో ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు పార్టీ అధ్యక్ష బాధ్యతలను అప్పగించారు. అయితే ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు, విద్యార్థి దశ నుంచి పార్టీలో కొనసాగుతున్న నేతలు, కార్యకర్తలకు మధ్య సమన్వయలోపం పెద్ద సమస్యగా మారింది. ఇది చివరకు ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలకు ఆస్కారం కల్గించిందని కూడా పార్టీ అధినాయకత్వం, ఆర్ఎస్ఎస్ అంచనా వేసింది. ఈ పరిస్థితుల్లో.. పార్టీ కార్యకర్తలతో సమన్వయం చేయగల్గిన సంఘ్ నేపథ్యం కలిగిన నేతలకే అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది.అయితే తెలంగాణ సహా మరికొన్ని రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్ష పదవి రేసులో ఇతర పార్టీల నుంచి బీజేపీలో చేరిన నేతలు కూడా ఉన్నారు. ఇప్పుడు సంఘ్ సూచనలు, బీజేపీ అగ్రనాయకత్వం సమాలోచనలు అందుకు భిన్నంగా ఉండడంతో ఆసక్తికర చర్చకు తెరలేపినట్టయింది..!

# కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

కరీంనగర్, మార్చి 20

మానకొండూర్ నియోజకవర్గంలో అధికార విపక్ష పార్టీలు కాంగ్రెస్- బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డెక్కారు. సిట్టింగ్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అవినీతికి పాల్పడుతున్నాడని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆరోపించడంతో, ఆరోపణలు నిరూపించాలని కాంగ్రెస్ నేతలు బహిరంగ చర్చకు సవాల్ విసిరారు. బెజ్జంకి అంబేద్కర్ విగ్రహం సాక్షిగా చర్చకు రావాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే అనుచరులతో పాటు కాంగ్రెస్ నాయకులు ఆరు మండలాల నుంచి బెజ్జంకి కి బయలుదేరగా పోలీసులు అడ్డుకున్నారు. కొందరు బెజ్జంకి అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని రసమయి రావాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్- బీఆర్ఎస్ హంగామాతో పోలీసులకు ముచ్చెమటలు పట్టించారు. కొందరు రసమయి ఫామ్ హౌస్ వైపు దూసుకెళ్లడంతో పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారు. ఓవైపు కాంగ్రెస్ కార్యకర్తలు మరోవైపు బిఆర్ఎస్ శ్రేణులు పరస్పర ఆరోపణలు విమర్శలతో ఆందోళన దిగడంతో ఉద్రిక్తతకు దారి తీసింది. పోలీసులు భారీగా మోహరించి ఎక్కడికక్కడ ఇరుపార్టీల నాయకులను కార్యకర్తలను అరెస్టు చేశారు.అధికారంలో ఉన్నప్పుడు అక్రమంగా కాలువ నీళ్ళను గుండారంలో నిర్మించుకున్న ఫామ్ హౌస్ కు రసమయి తరలించుకుపోయాడని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. రసమయి తీరుపై ఆరు మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పై చేసిన ఆరోపణలు నిరూపించకుంటే తరిమికొట్టక తప్పదని హెచ్చరించారు. బహిరంగ చర్చకు రాకుంటే ఫామ్ హౌస్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. నియోజకవర్గంలో తిరగకుండా చేస్తామన్నారు.మాజీ ఎమ్మెల్యే రసమయి తోపాటు బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ వైఖరిని ఎండ గట్టేందుకు సిద్ధం కాగా పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. బెజ్జంకి మండలం గుండారంలోని ఫామ్ హౌస్ లో ఉన్న రసమయిని గృహ నిర్బంధం చేశారు. కాంగ్రెస్ తీరు, ఎమ్మెల్యే వైఖరిపై రసమయి బాలకిషన్ ఆందోళన వ్యక్తం చేశారు. తాను చేసిన ఆరోపణలు నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నానని విచారణ జరిపిస్తే అన్ని బయటపడుతాయని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి 6 మండలాలకు చెందిన కాంగ్రెస్ శ్రేణులు తన ఫామ్ హౌస్ పై దాడి చేసి తనను చంపేందుకు ఉసిగొలిపాడని ఆరోపించారు. ప్రజాక్షేత్రంలో ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. కొద్దిరోజులుగా మానకొండూరు నియోజకవర్గం లో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే మధ్యం మాటల యుద్ధం కొనసాగుతుంది. చివరకు బహిరంగ చర్చకు సవాళ్ళ పర్వం ఉద్రిక్తతకు దారి తీసింది. ఇరు పార్టీల శ్రేణులను అరెస్టు చేసిన పోలీసులు తాత్కాలికంగా ఆందోళనకు కట్టడి చేశారు. ఇరు పార్టీలు తగ్గేదేలేదంటు ఎంతటికైనా తెగించడంతో రాజకీయ పోరాటం ఎటువైపు దారి తీస్తుందోనని సర్వత్రా రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.

# 61 లక్షల ట్రావెల్ అలవెన్స్...

హైదరబాద్, మార్చి 20, (

తెలంగాణ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ కు నోటీసులు ఇచ్చేందుకు జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ సిద్ధమైంది. యూనివర్సిటీ నుంచి వాహన అద్దెకు తీసుకున్న నిధులపై అడిట్ విభాగం అభ్యంతరం తెలిపిది స్మితా సబర్వాల్ కు నోటీసులు ఇవ్వాలని యూనివర్సిటీ అధికారులు నిర్ణయించారని సమాచారం. సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్‌ను అద్దె కారు వివాదం చుట్టుముట్టింది. ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్శిటికీ తన కారు అద్దె చెల్లింపు బిల్లులు పంపి డ్రా చేసుకున్నారని ఆడిట్‌లో తేలింది. కారుకు అద్దె పేరుతో యూనివర్శిటీ నుంచి రూ.61 లక్షల రూపాయలు బిల్లులు పెట్టి వసూలు చేసుకోవడంపై అభ్యంతరాలు మొదలయ్యాయి. ఇటీవల వర్శిటీలో నిధుల దుర్విని యోగం, అక్రమాలపై ప్రభుత్వం విచారణ జరిపిస్తోంది. ఈ విచారణలో స్మితా సభర్వాల్ కు రూ.61 లక్షలు చెల్లించినట్లు గుర్తించారు అధికారులు.వాహన అద్దె కింద తీసుకున్న రూ.61 లక్షల నిధులను తిరిగి చెల్లించాలని మరో రెండ్రోజుల్లో ఆమెకు అధికారులు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలుస్తోంది.2016 నుంచి 2024 వరకు సీఎంవో అదనపు కార్యదర్శిగా పనిచేసిన స్మితా సబర్వాల్ 90 నెలలకు గాను వాహన అద్దె కింద రూ. 61 లక్షలు తీసుకున్నారు. ఈ నిధులపై అభ్యంతం వ్యక్తం చేసిన ఆడిట్ విభాగం...న్యాయ నిపుణుల సూచనల మేరకు ఆమెపై చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు వెల్లడించారు. స్మితా సభర్వాల్ తీసుకున్న కారు టీఎస్ 08 ఈసీ 6345 వాహనం నాన్ టాక్స్ కాదు. ఎల్లో ప్లేట్ వాహనం కూడా కాదు. ఈ వాహనం ప్రైవేటు వ్యక్తిగత వాహనం. పవన్‌కుమార్ పేరిట ఉన్నట్లు ఆడిట్ విచారణలో తేలింది. సీఎంవో ఉన్న సమయంలో స్మితా సభర్వాల్ కార్యాలయం నుంచి ప్రతి నెలా వాహనం అద్దె రశీదులు రావడంతో వర్సిటీ యాజమాన్యం డబ్బులు చెల్లించినట్లు తేల్చింది.ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ పని తీరుపై తీవ్రమైన విమర్శలు వచ్చాయి. ఇటీవల జరిపిన విచారణలో కొన్ని అవకతవకలు జరిగినట్టు తేలాయి. అందులో స్మిత సబర్వాల్ అద్దె కారు వ్యవహారం కూడా ఉంది.

స్మితా సభర్వాల్ వాహనం అద్దెపై ఆడిట్ అభ్యంతరం చేయడం నిజమేనని విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ తెలిపారు.ఏజీ ఆడిట్ ఆధారంగా అంతర్గత విచారణ జరిపించామని స్పష్టం చేశారు. ఈ వ్యవహారాన్ని విశ్వవిద్యాలయం పాలకవర్గం దృష్టికి వచ్చిందన్నారు. సమావేశంలో దీనిపై విస్తృతంగా చర్చించామని తెలిపారు.

దీనిపై సమగ్ర నివేదిక ప్రభుత్వానికి సమర్పించనున్నామని వర్సిటీ వర్గాలు తెలిపాయి. ప్రభుత్వం, న్యాయ నిపుణుల సూచనల మేరకు తదుపరి చర్యలు ఉంటాయని పేర్కొన్నాయి.యూనివర్శిటీ అడిటింగ్ లో స్మితాసబర్వాల్ కు సంబంధించిన ఓ విషయం బయటపడింది. స్మితా సబర్వాల్ నెలకు రూ.63 వేలు వాహన అలెవెన్స్ తీసుకున్నట్లు అడిట్ అధికారులు గుర్తించారు. యూనివర్శిటీ నుంచి వెహికల్ అలవెన్స్ కింద మొత్తం 90 నెలలకు రూ.61 లక్షలు తీసుకోవడంపై ఆడిట్ అధికారుల అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయంపై యూనివర్సిటీ బోర్డు మీటింగ్?లో అధికారులు చర్చించారు. స్మితా సబర్వాల్ వర్సిటీ నుంచి తీసుకున్న డబ్బులు తిరిగి రాబట్టాలని బోర్డు మీటింగ్ లో నిర్ణయించినట్లు సమాచారం.ఈ విషయంపై ప్రభుత్వానికి రెండు మూడు రోజుల్లో పూర్తి నివేదిక అందించనున్నారు. అనంతరం స్మితా సబర్వాల్? కు నోటీసులు జారీ చేసి నిధులు తిరిగి రాబట్టాలని వర్సిటీ అధికారులు యోచిస్తోన్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ హయాంలో కీలక పదవుల్లో ఉన్న స్మితా సబర్వాల్ ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలు విషయంలో విచారణ ఎదుర్కొంటున్నారు. తాజాగా యూనివర్శిటీ నిధుల వ్యవహారంలో స్మితా సబర్వాల్ పేరు వినిపిస్తుంది.

## గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో "శక్తి యాప్" పై అవగాహన కార్యక్రమం

ఏలూరు

ఏలూరు గవర్నమెంట్ కాలెజ్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో గురువారం పోలీసులు "శక్తి యాప్" పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం. సుబ్బారావు. సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ విద్యార్థినులకు శక్తి యాప్ వినియోగం, దాని ప్రాముఖ్యత, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను ఎలా సంప్రదించుకోవాలనే అంశాలపై విశదంగా అవగాహన కల్పించారు. మహిళల భద్రతను మెరుగుపరిచేందుకు ప్రత్యేకంగా రూపొందించిన ఈ యాప్, అత్యవసర సందర్భాల్లో కేవలం ఒక్క క్లిక్తో పోలీసులకు సమాచారం చేరేలా రూపొందించబడిందని అధికారులు వివరించారు. ??ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఎం. సుబ్బారావు మాట్లాడుత మహిళలు తమ భద్రతకు సంబంధించిన సమస్యలను భయపడకుండా, సంకోచం లేకుండా పోలీసులకు తెలియజేయాలని, శక్తి యాప్ ద్వారా ఎలాంటి పరిస్థితుల్లోనైనా తక్షణ సహాయం పొందవచ్చని, ఏదైనా అసౌకర్యం లేదా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినులు, మహిళా పోలీస్ అధికారులు తదితరులు పాల్గొని, శక్తి యాప్ వినియోగంపై ప్రాముఖ్యతను తెలియచేసారు.

## బెట్టింగ్ బాకీలు తీర్చలేక మాజీ వాలంటీర్ ఆత్మహత్య

నంద్యాల

మాజీ వాలంటీర్ ఆత్మహత్య కలకలం రేపుతోంది. జిల్లా లో ఆన్ లైన్ బెట్టింగ్ యువకుడి ఉసురు తీసింది. బెట్టింగ్ ఊబిలో పడి తెరుకోలేక అప్పు మీద అప్పు చేసి తీర్చేందుకు స్తోమత లేక చివరికి ఆత్మహత్య చేసుకున్న ఘటన నంద్యాల జిల్లా లో చోటుచేసుకుంది. జిల్లా లోని కొలిమిగుండ్ల మండలం గోర్వి మాను పల్లె గ్రామనికి చెందిన బలిజ మహేంద్ర (28) వాలంటీర్ గా పని చేస్తూ ఉండేవాడు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఉన్న వాలంటీర్ ఉద్యోగం పోయింది , దగ్గరలోని సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేసుకుంటు ఉన్న మహేంద్ర నేడు అప్పుల బాధ తాళలేక రైలు క్రింద తల పెట్టి ఆత్మహత్య కు పాల్పడ్డాడు.

## హరీష్ రావుపై పెట్టిన కేసును కొట్టివేసిన హైకోర్టు

హైదరాబాద్

బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్ రావుపై కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన మ కేసును హైకోర్టు కొట్టివేసింది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో హరీష్ రావుపై 2024 డిసెంబర్లో కేసు నమోదు అయింది. ఎలాంటి ఆధారాలు లేకుండా, కనీసం విచారణ కూడా చేయకుండా పోలీసులు ఎఫ్ఐఆర్ ఫైల్ చేశారని, తనపై కుట్రపూరితంగా తప్పుడు కేసు నమోదు చేశారని హరీష్ రావు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసును కొట్టివేయాలని హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు కోర్టులో సాగిన సుదీర్ఘ వాదనల అనంతరం హైకోర్టు గురువారం తుదితీర్పును వెలువరించింది. హరీష్ రావుపై నమోదు చేసిన కేసులో ఎలాంటి ఆధారాలు లేని కారణంగా కేసును కొట్టివేస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతిపక్షాలపై కక్ష సాధించడానికి కేసులతో వేధించాలనుకునే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇది ఒక గుణపాఠమని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేసారు.

## దేవాలయాల అభివృద్దికి ప్రభుత్వం కట్టుబడి వుంది మంత్రి ఆనం

అమరావతి

శాసనమండలి సభ్యులు లేవనెత్తిన ప్రశ్న కి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమాధానం ఇచ్చారు. నమండలిలో ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, బి. తిరుమల నాయుడు, దువ్వారపు రామారావు లు ..రాష్ట్రము లో దేవాలయాల నిర్వహణ కు సంబందించి ప్రశ్న ను సంధించారు. వ్యక్తులు మరియు ప్రైవేట్ సంస్థలు నిర్వహించే దేవాలయాల వివరాల గురించి ప్రశ్నించారు. దీనికి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమాధానం ఇచ్చారు.

మంత్రి ఆనం మాట్లాడుతూ ప్రైవేట్ వ్యక్తులు మరియు ప్రైవేట్ సంస్థలు నిర్వహించే దేవాలయాల జాబితాను దేవాదాయ శాఖ నిర్వహించదని స్పష్టం చేశారు.

అలాగే, సర్వశ్రేయ నిధి (సీజీఎఫ్ ) ద్వారా 88 ప్రైవేట్ దేవాలయాలకు సంబంధించి సీజీఎఫ్ కమిటీ ఇచ్చిన మంజూర్ల ప్రకారం రూ. 27.59 కోట్లు మొత్తాని ఖర్చు చేయడమైనంది అని తెలిపారు. ఈ నిధులను దేవాలయాల అభివృద్ధి, నిర్వహణ కోసం ఉపయోగిస్తున్నట్లు వివరించారు.

ఇక, రూ. 1 కోటి ఆర్థిక సహాయం ఉన్న దేవాలయాలను ప్రభుత్వ పరిరక్షణలోకి తీసుకురావాలనే ప్రతిపాదన ప్రస్తుతం లేదని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. కొన్ని ప్రైవేట్ దేవాలయాలకు గత పాలకులు నిబంధనలకు విరుద్ధంగా సీజీఎప్ నిధులు దుర్వినియోగం చేశారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ పాలన లో దాదాపు 40 దేవాలయాలకు సిజిఎఫ్ నుండి నిధులు కేవలం పులివెందుల నియోజకవర్గం కి తరలించారు అని మంత్రి తెలపారు.ముఖ్యంగా దేవాలయాల అభివృద్ధికి, దేవాలయాల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు మంత్రి పేర్కొన్నారు.జ

# మహానగరానికి మంచినీటి గండం...

హైదరాబాద్, మార్చి 20, (

విశ్వనగరం హైదరాబాద్‌లో తాగునీటి సమస్య రోజురోజుకీ తీవ్రమవుతోంది, ముఖ్యంగా వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో ఈ సమస్య మరింత ఆందోళనకరంగా మారుతోంది. నగరానికి నీటి సరఫరా ప్రధానంగా నాగార్జున సాగర్, మంజీరా, కృష్ణా, గోదావరి వంటి జలాశయాలపై ఆధారపడి ఉంది. అయితే, ఈ జలాశయాల్లో నీటి మట్టాలు తగ్గడం, భూగర్భ జలాలు అడుగంటడం, అకాల వర్షాలు లేకపోవడం వంటి కారణాలతో తాగునీటి కొరత ఏర్పడే ప్రమాదం పొంచి ఉంది. మార్చి నాటికి, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు అధికారులు నీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రజలను



కోరుతున్నారు. జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం సరఫరా చేస్తున్న నీటి కంటే అదనంగా అందించే సామర్థ్యం లేదని తెలిపారు. భూగర్భ జలాలు తగ్గిన ప్రాంతాల్లో వాటర్ ట్యాంకర్ల డిమాండ్ పెరుగుతోందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలు కాలనీల్లో ఇప్పటికే నీటి ఎద్దడి మొదలైందని, కొన్ని చోట్ల జలమండలి సరఫరా సరిపడక ట్యాంకర్లపై ఆధారపడాల్సి వస్తోందని నివాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ మహానగరంలో భూగర్భ జలాలు అంతకంటే రెట్టింపు వేగంతో అడుగంటిపోతున్నాయి. తాజా సర్వే దీనికి సాక్ష్యంగా నిలుస్తోంది. ఔటర్ రింగ్ రోడ్డు వరకు సుమారు 948 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో జలమండలి సాంకేతిక నిపుణులతో నిర్వహించిన సర్వేలో, కేవలం 27 చదరపు కిలోమీటర్లు మినహా మిగిలిన 921 చదరపు కిలోమీటర్లలో భూగర్భ జలాలు ప్రమాదకర స్థాయిలో తగ్గిపోయినట్లు నివేదికలో తెలిపారు. హైటెక్ సిటీ, మాదాపూర్, శేరిలింగంపల్లి, కూకట్పల్లి మొదలైన 15 డివిజన్లలో అత్యధికంగా 4.5 లక్షల వాటర్ ట్యాంకర్లను 22,000 మంది పదేపదే బుక్ చేసుకున్నట్లు రికార్డులు వెల్లడించాయి. హైదరాబాద్ చరిత్రలో ఇంతవరకు ఎన్నడూ లేని విధంగా ట్యాంకర్లు ఇంత భారీ సంఖ్యలో బుక్ కావడం గమనించిన అధికారులు, భూగర్భ జలాలపై సర్వేలు చేపట్టారు. ఈ సర్వేలో ఆశ్చర్యకర వాస్తవాలు బయటపడ్డాయి. హైటెక్ సిటీ పరిసరాల్లోని ఐక్యా చుట్టూ దాదాపు 5 కిలోమీటర్ల వ్యాసార్థంలో వర్షపు నీరు భూమిలోకి ఇంకే పరిస్థితి దాదాపు లేనట్లు అధికారులు గుర్తించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది వర్షపాతం ఎక్కువగా నమోదైనప్పటికీ, సిమెంట్ టాపింగ్‌లు, ఇంకుడు గుంతలు లేకపోవడంతో పడిన వర్షం నీరంతా డ్రైనేజీ రూపంలో మూసీ నదిలోకి వెళ్లిపోతోంది.

ప్రతిరోజూ 11 వేల ట్యాంకర్లను నగరవాసులు బుక్ చేస్తున్నారు, ఇది గతంతో పోలిస్తే 100% కంటే ఎక్కువ డిమాండ్‌ను సూచిస్తోంది. హైటెక్ సిటీ, శేరిలింగంపల్లి, కూకట్పల్లి, నిజాంపేట్, ప్రగతి నగర్, మాదాపూర్, మణికొండ, ఎస్సార్ నగర్ వంటి ప్రాంతాల్లో ట్యాంకర్ల డిమాండ్ అత్యధికంగా ఉంది. భూగర్భ జలాలు తగ్గిపోవడంతో అపార్ట్‌మెంట్లలోని బోర్లు పనిచేయడం లేదు, ఫలితంగా ఈ ప్రాంతాలు పూర్తిగా జలమండలి ట్యాంకర్లపై ఆధారపడుతున్నాయి. ఔటర్ రింగ్ రోడ్డు వరకు నీటి సరఫరా కోసం జలమండలి ప్రస్తుతం 81 వాటర్ ఫిల్లింగ్ స్టేషన్లను నిర్వహిస్తోంది. అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని మరో 17 స్టేషన్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. 2024లో హైదరాబాద్ నగరానికి 586 ట్యాంకర్లతో సరఫరా జరిగితే, ప్రస్తుతం 678 ట్యాంకర్లను ఉపయోగిస్తోంది. ఈ అదనపు డిమాండ్‌ను తీర్చేందుకు జలమండలి సిబ్బందిని కూడా నియమించింది. ఈ సంక్షోభానికి పరిష్కారంగా, ప్రభుత్వం మిషన్ భగీరథపథకం ద్వారా నీటి సరఫరాను మెరుగుపరిచే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, వేసవిలో డిమాండ్ పెరిగే కొద్దీ ఒత్తిడి పెరుగుతోంది. అదనంగా, చెరువులు, కాలువల ఆక్రమణలు తొలగించడం, వర్షపు నీటి సంరక్షణను ప్రోత్సహించడం వంటి చర్యలు చేపడుతున్నారు. అయినప్పటికీ, నీటి వినియోగంలో ప్రజల సహకారం లేకుండా ఈ సమస్యను అధిగమించడం కష్టమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముందస్తు జాగ్రత్తగా, నీటిని వృథా చేయకుండా ఉపయోగించడం, రీసైక్లింగ్‌ను ప్రోత్సహించడం, చిన్నపాటి నీటి నిల్వలను ఏర్పాటు చేసుకోవడం వంటివి ప్రజలు చేయాల్సి ఉంది. లేకపోతే, రాబోయే నెలల్లో హైదరాబాద్‌లో తాగునీటి ముప్పు తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉంది.

================

# ముత్యాలమ్మ పాలెంలో విలువల బడి కార్యక్రమం

అనకాపల్లి అనకాపల్లి జిల్లా పరవాడ మండ లం ముత్యాలమ్మపాలెం గ్రామంలో విద్యార్థులకు విలువలతో కూడిన విద్య ను అందించాలనే లక్ష్యంతో విలువల బడి కార్యక్రమాన్ని జెడి ఫౌండేషన్ ప్రారంభిం చింది. సీబీఐ మాజీ జేడీ వి.వి. లక్ష్మీనారాయణ పిలుపు మేరకు, జెడి ఫౌండేషన్ ఉత్తరాంధ్ర కన్వీనర్ కారుమూడి అను ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిం చబడింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న కారుమూడి అను మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లల తల్లిదండ్రులు ఉపాధి కోసం బయటకు వెళ్లడం వల్ల, తెలివైన విద్యార్థులు కూడా చదువులో వెనుకబడి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యకు పరిష్కారంగా, గ్రామీణ ప్రాంతా ల విద్యార్థులకు విద్యతో పాటు జీవన విలువలను బోధించే ఉద్దేశ్యంతో ఈ విలువల బడిను ప్రారంభించి నట్లు తెలి పారు.

==================

# గజ్వేల్ లోనూ రచ్చ....

మెదక్, మార్చి 20

ఎమ్మెల్యేగా గెలిచా. లక్షల్లో జీతం తీసుకుంటా. ప్రతిపక్ష నేతగా ఉంటా. ఫాంహౌజ్‌లోనే పడుకుంటా. అసెంబ్లీకి రాను. ప్రజల్లోకి రాను. గజ్వేల్ సమస్యలు పట్టించుకోను. అంతా నా ఇష్టం. నన్ను ఎవర్రా అడిగేది. ఇలా దొరతనంతో విర్రవీగే రోజులు పోయాయి. ప్రజలు తిరగబడే గడియలు వచ్చాయి. కేసీఆర్ అయితే ఏంది? గులాబీ దళపతి అయితే మాకేంది? మా ఎమ్మెల్యే.. మమ్మల్ని పట్టించుకోడా? అంటూ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై తిరగబడుతున్నారు గజ్వేల్ ప్రజలు. అవును, ప్రజలకు విసుగొచ్చింది. గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలిపించుకుని ఏడాది దాటేసింది. గడిచిన ఏడాదిలో ఒక్కటంటే ఒక్కసారి కూడా ఫాంహౌజ్ గడీ దాటి బయటకు వచ్చింది లేదు. స్థానిక ప్రజలను కలిసింది లేదు. వారి గోడు విన్నది లేదు. ఎమ్మెల్యేగా జీతం మాత్రం తీసుకుంటున్నారు. ఆ జీతం సొమ్ము 50 లక్షలకు పైనే ఉందని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు కూడా. ఆ ప్రకటన చూశాక.. గజ్వేల్ ప్రజల్లో అసహనం తలెత్తింది. మా పన్నులతో జీతం తీసుకుంటూ.. మా ఎమ్మెల్యేగా పదవి అనుభవిస్తూ.. మమ్మల్ని పట్టించుకోరా అంటూ.. గజ్వేల్ క్యాంప్ ఆఫీసును ముట్టడించారు స్థానికులు డ మల్లన్నసాగర్ నిర్వాసితులు. కేసీఆర్ క్యాంప్ కార్యాలయానికి టూలెట్ బోర్డు తగిలించారు. అంటే, ఆఫీసుకు కేసీఆర్ రారు కాబట్టి ఖాళీగా ఉన్నట్టే. అందుకే టూలెట్ బోర్డు పెట్టారు. వాంటెడ్ గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ అంటూ మరో బోర్డు కూడా గేటుకు కట్టారు. కేసీఆర్ కనిపించడం లేదు. మిస్సింగ్. అందుకే, వాంటెడ్ కేసీఆర్ అంటూ గజ్వేల్ పబ్లిక్ డిమాండ్ చేశారు. స్థానిక ప్రజలతో బీజేపీ శ్రేణులు కూడా కలిసిరావడంతో.. కేసీఆర్ క్యాంప్ ఆఫీసు దగ్గర రచ్చ రచ్చ అయింది. ఇష్యూ పొలిటికల్ టర్న్ తీసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసులు ఎంట్రీ ఇచ్చి.. బీజేపీ కార్యకర్తలను, ప్రజలను కంట్రోల్ చేశారు. గజ్వేల్ ఇంత జరుగుతుంటే.. ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త కూడా స్పందించలేదు. కేసీఆర్ అంటే పార్టీ కేడర్ కు కూడా విసుగు పుట్టేసింది. తమకు అందుబాటులో ఉండని లీడర్ తమకెందుకు అనే నిర్ణయానికి వచ్చేశారు. గులాబీ బాస్ పై సొంత పార్టీలోనే తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోంది. ఇప్పటికిప్పుడు గజ్వేల్ లో ఎన్నికలు వస్తే కేసీఆర్ కు డిపాజిట్ వచ్చుడు కూడా కష్టమే అంటున్నారు. అంతగా కేసీఆర్ పై వ్యతిరేకత నెలకొంది గజ్వేల్‌లో. గజ్వేల్‌లోనే అని కాదు. తెలంగాణ వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉందంటున్నారు. ఎన్నికలు అయ్యాక కేసీఆర్ ముఖం చూసిన వారు ఏ కొద్దిమందో. పబ్లిక్ లోకి రావాలంటే భయపడుతున్నారో.. ఓటమితో ముఖం చెల్లడం లేదే ఏమో.. కేసీఆర్ ఉనికే లేదు. అటు అసెంబ్లీలో మాట్లాడరు.. ఇటు ప్రజాక్షేత్రంలోకి రారు. గత పాలనలో జరిగిన లక్షల కోట్ల అవినీతి.. చేసిన అప్పులు.. ఫోన్ ట్యాపింగ్ అరాచకాలు.. కరెంట్, రేస్ కార్ స్కాంలు.. ఇలా ఎన్ని విమర్శలు ముంచెత్తుతున్నా.. సీఎం రేవంత్ రెడ్డి ఎంతగా మాటలతో అటాక్ చేస్తున్నా.. కేసీఆర్ లో మాత్రం ఉలుకూలేదు.. పలుకూలేదు. అనేది నన్ను కాదులే అన్నట్టు ఫాంహౌజ్‌లో పడుంటున్నారు. ఆయన తరఫున కేటీఆర్, హరీశ్ రావులు మైకుల ముందు మాట్లాడుతున్నా.. గత అరాచకాలపై గళం విప్పాల్సింది కేసీఆరేగా. కొడుకు, అల్లుడు కాదుగా.. అనేది అధికారపక్షం వెర్షన్. ఇలా పొలిటికల్ ఫైట్ ఎలా ఉన్నా.. ఇప్పుడు గజ్వేల్ ప్రజల్లోనూ తిరుగుబాటు వస్తుండటం.. కేసీఆర్ క్యాంప్ ఆఫీసు ముట్టడించడం చిన్నవిషయమేమీ కాదు. ఈ అలజడి ముందుముందు ఉప్పెనలా మారి తెలంగాణ వ్యాప్తంగా కేసీఆర్‌పై తిరుగుబాటు రావడం ఖాయంగా కనిపిస్తోంది.

# క్రాస్ రోడ్స్ లో తీన్మార్ మల్లన్న

హైదరాబాద్, మార్చి 20

తీన్ మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్. కాంగ్రెస్ పార్టీ నుంచి తాజాగా బహిష్కరణకు గురైన ఎమ్మెల్సీ. కులగణన సర్వేని బహిరంగంగా తగులబెట్టి అధిష్టానం ఆగ్రహానికి గురైన మల్లన్న, తేగేవరకూ లాగి చివరకు అధికార కాంగ్రెస్‌కు దూరమయ్యారు. కానీ ఎమ్మెల్సీ పదవికి మాత్రం రాజీనామా చేయబోనంటూ, అలా కంటిన్యూ అవుతున్నారు. ఇంతవరకూ అంతా బాగానే ఉంది. అయితే తాజా పరిణామాలు చూస్తుంటే ఈ ఎమ్మెల్సీ మల్లన్న, ఆ తీన్‌మార్ మల్లన్నేనా అనేంతలా పరిస్థితులు మారిపోయాయి. లేకా పరిస్థితులకు అనుకూలంగా మల్లన్న మారిపోయారా అనిపిస్తోంది ఆయనను దగ్గరగా గమనిస్తున్నవారికి. తాజాగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీ తీర్మానం చేసింది. మండలికి పంపిన బిల్లు సైతం ఆమోదం పొందింది. అయితే ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే..ఏ కులగణన సర్వే తప్పుల తడక అంటూ రేవంత్ రెడ్డి సర్కార్‌పై దుమ్మెత్తిపోశాడో మల్లన్న, అదే కులగణన సర్వే ఆధారంగా బీసీలకు కేటాయించిన 42శాతం రిజర్వేషన్లకు మాత్రం మద్దతు తెలిపేశారు. బీసీ జనాభా సర్వేలో తగ్గించారు. లక్షల మంది బీసీలు, బతికున్న చనిపోయినట్లుగా సర్వేలో తప్పుడు లెక్కులు చూపించారు అంటూ రోజుల తరబడి ప్రచారం చేసిన మల్లన్నకు ఇప్పుడు ఏమైంది. కులగణన సర్వేపై ఆగ్రహంతో ఆ ప్రతులు కాల్చివేసి, బహిరంగంగా చేసిన విమర్శలే కదా మల్లన్నను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ అయ్యేలా చేసింది. జరిగిన నష్టం జరిగిపోయిన తరువాత ఇప్పుడు మళ్లీ సర్వే ఆధారంగా కేటాయించిన రిజర్వేషన్లపై మల్లన్న ఎందుకు మెత్తబడ్డారు. బీసీలకు మద్ధతుగా ఒక్క గొంతు అరచి గీపెట్టుకున్నా ఫలితం లేదు అనుకుని సర్దుకుపోయారా, లేక ఒకవేళ తాను బిల్లును వ్యతిరేకిస్తే ఎవరైతే తన బలంగా భావించి రాజకీయాల్లో సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్నాడో అటువంటి బిసిలను దూరం చేసుకుంటే రాజకీయం మనుగడ కష్టమని భావించారా అనే విమర్శలు వినిపిస్తున్నాయి. అడిగింది ఎలాగో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇవ్వదు, ఇచ్చిన దానితోనే సర్దుకుపోదామని వెనక్కి తగ్గారు అనే వాదలు కూడా ఉన్నాయి. ఇలా మల్లన్న నాలుక మడతపెట్టడంపై రాజకీయ ప్రయోజనాలు ఎలా ఉన్నా... బిసిలకు వ్యతిరేకత లేకండా సేఫ్ గేమ్ అడుతున్నారని అర్థమవుతోంది. తాజాగా కేటిఆర్‌ను మల్లన్న అసెంబ్లీ లాబీలో కలవడం పెనుదుమారం రేపింది. బిఆర్ఎస్




అధికారంలో ఉన్నన్నాళ్లు రోజూ కేసిఆర్, కేటీఆర్,హరీష్‌రావు ఇలా గత ప్రభుత్వాన్ని తిట్టినతిట్టు తిట్టకుండా తన సోషల్ మీడియా వేదికపై దుమ్మెత్తిపోశారు మల్లన్న. ఆయన చేసిన ఆరోపణలు అన్నీఇన్నీ కాదు, ఒక్కమాటలో చెప్పాలంటే గత ప్రభుత్వం కూలిపోవడంలో మల్లన్న విమర్శలు సైతం కొంతవరకూ పని చేశాయి. ఇప్పుడు కేటీఆర్‌ను కలిసిన మల్లను చూస్తుంటే తీన్‌మార్ మల్లనేనా అనిపిస్తోంది. బిసి బిల్లుకు బిఆర్ఎస్ మద్ధతు కోరడంతోపాటు జంతర్‌మంతర్ దీక్షకు రావాలంటూ కేటీఆర్‌ను ఆహ్వానించడం, గతం గతః అన్నట్లు కేటీఆర్ సైతం నవ్వుతూ మల్లన్నతో మంతనాలు చేయడం చూస్తున్నవారు సైతం షాకైయ్యారు. బిఆర్ఎస్ మద్దతు ఎలాగో కాంగ్రెస్ కోరుతుంది. కానీ పని గట్టుకుని మల్లన్న కేటీఆర్‌ను కలవడం చూస్తుంటే బిఆర్ఎస్‌కు దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారా అనే టాక్ కూడా వినిపిస్తో?ంది. ఇదిలా ఉంటే మల్లన్న తాజాగా వ్యహరిస్తున్న తీరుపై అనేక సందేహాలు లేకపోలేదు. రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడైన మల్లన్న ఉన్నట్లుండి ఎందుకిలా మారిపోయారు. బిఆర్ఎస్‌ను పొట్టుపొట్టున తిట్టి, రేవంత్కు జాన్ జిగిరి అయ్యాడు. మరి ఉన్నట్లుండి ఇలా రేవంత్‌కు రామ్‌రామ్ చెప్పి బిఆర్ఎస్ నేతలతో మంతనాలు చేయడానికి అంత వ్యక్తిగత కారణాలు లేవు. అలా అని బిసిల కోసమే అంటే ఇప్పుడు ఇచ్చిన రిజర్వేషన్‌తో సరిపెట్టకుంటూ సై అంటున్నారు. ఇలా ఇవన్నీ చూస్తుంటే రేవంత్ రెడ్డి చెప్పినట్లు మల్లన్న పొలిటికల్ గేమ్ ఆడుతున్నారు అందుకే కటీఫ్ చెప్పినట్లే చెప్పి, కార్యాచరణ మాత్రం అమలు చేస్తున్నారానే విమర్శలు వినిపిస్తున్నాయి

# చికెన్, మటన్ లలో కల్తీ...

హైదరాబాద్, మార్చి 20,

ఆదివారం వచ్చిందంటే చాలు చాలా మందికి ముక్కలేనిదే ముద్ద దిగదు. మాంసాహారులకు ఇష్టమైన చికెన్, మటన్, చేపలు వీటిలో ఏదో ఒకటి ఆ రోజు ఇంట్లో ఉడకాల్సిందే. ఆదివారం వచ్చిందంటే మాంసం ప్రియులు ఉదయం నుంచే ఆ దుకాణాలు ముందు బారులుదీరుతుంటారు. కొన్ని చోట్ల అయితే పొడవాటి క్యూలు దర్శనం ఇస్తుంటాయి. ఇటీవల బర్డ్ ఫ్లూ భయం ఎక్కువగా ఉండడంతో చాలా మంది చికెన్ కు బదులు మేక మాంసం కొనుగోలు చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. దీనిని సొమ్ము చేసుకునేందుకు కొందరు వ్యాపారులు కనీస ప్రమాణాలు పాటించకుండానే మాంసం విక్రయిస్తున్నారు. అసలు ఆ జీవాలు సురక్షితమేనా.. పోనీ కోసిన మటన్ అన్నా ఫ్రెష్ దేనా అన్నది వినియోగదారులు ఓ సారి పరిశీలించాలి. మాంసాహారులకు ఇష్టమైన చికెన్, మటన్లను కల్తీ చేస్తూ కొంతమంది ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఇలాంటి వారి షాపులపై జీహెచ్ఎంసీ అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. పలుమార్లు హెచ్చరించినప్పటికీ నిబంధనలు పాటించని షాపులను అధికారులు సీజ్ చేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో లైసెన్స్ లేకుండా మాంసం దుకాణాలు నిర్వహిస్తున్న వాటిని జీహెచ్ఎంసీ ఉన్నతాధికారుల బృందం కొన్ని చోట్లు భారీ ఎత్తున మాంసాన్ని పట్టుకుని సీజ్ చేశారు. బర్డ్‌ఫ్లూ భయం పెరిగిపోవడంతో ప్రజలు జీవాలు, చేపల మీద ఆసక్తి చూపిస్తున్నారు. అదే అదునుగా కొందరు రూల్స్ అతిక్రమించి విక్రయాలు చేస్తున్నారు. కిలోకు ఏకంగా ధర రూ.100-200 పెంచేశారు. ఎక్కడో కోసి నగరానికి



తీసుకొచ్చి దుకాణాల్లో విక్రయిస్తున్నారు. అసలు అవి బతికి ఉన్నాయా.. లేక చనిపోయిన వాటిని తెచ్చి అమ్ముతున్నారా అన్న విషయం కూడా గోప్యమే. హైదరాబాద్ మంగళహాట్ చిస్తీ చమాన్ లో ఓ మేక మాంసం దుకాణం పై సౌత్ వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్, జీహెచ్ఎంసీ సర్కిల్ 14 ఫుడ్ సేఫ్టీ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి మహమ్మద్ అఫ్రోజ్ (40)అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద పాయ, తలకాయ, బ్రెయిన్, కిడ్నీ, మేక గొర్రె లివర్ సుమారు 12 టన్నుల బీఫ్ స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ దాదాపు రూ. 8లక్షల వరకు ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. అఫ్రోజ్ చెడిపోయిన మేక గొర్రెల మాంసాన్ని చిస్తీ చమాన్ లోని దుకాణం లో ఫ్రిజ్ లో నిల్వ చేసి తక్కువ ధరకే హోటళ్లు, శుభకార్యాలకు సప్లై చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# నేడు ప్రపంచ అటవీ దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ప్రపంచ అటవీ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 21 న నిర్వహిస్తారు. 2012, నవంబరు 28న యునెస్కో వారిచే తీర్మానించబడిన ప్రపంచ అటవీ దినోత్సవం, 2013 మార్చి 21న తొలిసారిగా నిర్వహించబడింది. ప్రస్తుత మరియు ముందు తరాల వారికి అడవుల ప్రాముఖ్యత, ప్రయోజనాలను తెలియజేయడంకోసం ఈ దినోత్సవం రోజున వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారు. అంతర్జాతీయ అటవీ దినోత్సవం నవంబర్ 28, 2013న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానం ద్వారా మార్చి 21వ తేదీన స్థాపించబడింది. ప్రతి సంవత్సరం, వివిధ కార్యక్రమాలు జరుపుకుంటారు మరియు అన్ని రకాల అడవుల ప్రాముఖ్యతపై అవగాహన పెంచుతారు , మరియు ప్రస్తుత మరియు భవిష్యత్తు తరాల ప్రయోజనాల కోసం అడవుల వెలుపల చెట్లు. అంతర్జాతీయ అటవీ దినోత్సవం రోజున అడవులు మరియు




చెట్లతో కూడిన చెట్ల పెంపకం ప్రచారాలు వంటి స్థానిక, జాతీయ మరియు అంతర్జాతీయ కార్యకలాపాలను నిర్వహించడానికి ప్రయత్నాలను చేపట్టాలని దేశాలు ప్రోత్సహించబడ్డాయి. అడవులపై ఐక్యరాజ్యసమితి ఫోరమ్ యొక్క సెక్రటేరియట్ , సహకారంతోఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ , ప్రభుత్వాలు, అడవులపై సహకార భాగస్వామ్యం మరియు అంతర్జాతీయ, ప్రాంతీయ మరియు ఉపప్రాంతీయ సంస్థల సహకారంతో ఇటువంటి కార్యక్రమాల అమలును సులభతరం చేస్తుంది . అంతర్జాతీయ అటవీ దినోత్సవం మొదటిసారిగా మార్చి 21, 2013న నిర్వహించబడింది. ప్రతి సంవత్సరం 13 మిలియన్ హెక్టార్ల (32 మిలియన్ ఎకరాలు) కంటే ఎక్కువ అడవులు పోతున్నాయి, ఈ ప్రాంతం దాదాపు ఇంగ్లండ్ పరిమాణంలో ఉంటుంది . అడవులు వెళ్లినట్లే, అవి స్వీకరించే వృక్ష మరియు జంతు జాతులు కూడా వెళ్తాయి - మొత్తం భూసంబంధమైన జీవవైవిధ్యంలో 80% . మరీ ముఖ్యంగా, వాతావరణ మార్పులో అడవులు కీలక పాత్ర పోషిస్తాయి. అటవీ నిర్మూలన వల్ల ప్రపంచంలోని 12-18 శాతం కార్బన్ ఉద్గారాలు - ప్రపంచ రవాణా రంగం నుండి వచ్చే మొత్తం సీఓ 2 కి దాదాపు సమానం. అంతే కీలకమైన, ఆరోగ్యకరమైన అడవులు ప్రపంచంలోని ప్రాథమిక ‘ కార్బన్ సింక్‌లలో ‘ ఒకటి. నేడు, అడవులు ప్రపంచంలోని 30% కంటే ఎక్కువ భూమిని ఆక్రమించాయి మరియు 60,000 కంటే ఎక్కువ చెట్ల జాతులను కలిగి ఉన్నాయి, ఇంకా గుర్తించబడలేదు. ప్రపంచంలోని దాదాపు 1.6 బిలియన్ల పేద ప్రజలకు అడవులు ఆహారం, పీచు, నీరు మరియు ఔషధాలను అందిస్తాయి.

# వర్గీకరణలో రెల్లి కులస్తులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలి...

విశాఖపట్నం

ఎస్సీ వర్గీకరణలో రెల్లి కులస్తులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పిం చాలని రాష్ట్ర రెల్లి సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ బోసు పల్లి వెంకటేశ్వర రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు విశాఖ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ న్యాయం చేస్తుందని రెల్లి కులస్తులం దరూ టిడిపికి ఓటు వేశారన్నారు. తెరపైకి ఎస్సీ వర్గీకరణ వచ్చిందని, ఇందులో తమ రెల్లి కులస్తులకు న్యాయం జరగలేదన్నారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబు గెలిస్తే న్యా యం చేస్తారని చూశామని తెలిపా రు. ఈ నెల 20 నుండి నల్ల బ్యాడ్జీలు ధరించి ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని తమ కులస్తులు కార్య క్రమం చేపట్టనున్నారని వెల్లడించా రు. ఇందులో భాగంగా అన్ని సంఘాలతో కలిపి జేఏసి ఏర్పాటు చేశామని, ఈ బాధ్యతలను నీలాపు వెంకటేశ్వరరావుకు అప్పగించడం జరిగిందన్నారు.

# ఎస్సీ వర్గీకరణను స్వాగతిస్తు న్నాం...

విశాఖపట్నం

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఈ నెల 15న షెడ్యూల్ కులాల వర్గీకరణపై రాష్ట్ర క్యాబి నెట్ తీర్మానం చేశారని, దీనిని స్వాగతిస్తున్నామని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంజూరి దీపక్ ఆధ్వర్యంలో విశాఖ విజేఏఫ్ ప్రెస్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ మేరకు మున్నంగి నాగ రాజు మాట్లాడుతూ మాదిగ జాతి చిరకాల ఆకాంక్ష షెడ్యూల్ కురాల వర్గీకరణ నెరవేర్చే విషయంలో ఆగస్టు 1న జస్టిస్ చంద్ర చూడు నాయకత్వంలో ఏడుగురు సభ్యు లతో రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ వర్గీకరణలో రాష్ట్ర ప్రభుత్వాలే వర్గీకరణ చేసుకోవచ్చని సంచల నాత్మక తీర్పును ఇచ్చినట్టు తెలి పారు. రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో తిరిగి 59 ఉప కులాల్లో జనాభా ప్రాతిపదికన సంక్షిప్తంగా నివేదిక తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వానికి రిపోర్టు అందించారని తెలిపారు. రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ రిపోర్టుపై రాష్ట్ర ప్రభుత్వము, నివేదికను అధ్యయనం చేయ దానికి ఒక సబ్ కమిటీని నియ మించారన్నారు.

భారత శక్తి
శుక్రవారం, 21 మార్చి 2025

# యువత మత్తుపదార్థాల బారిన పడకుండా చూడాలి:జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, మార్చి 20(భారత శక్తి):మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, యువత మత్తుపదార్థాల బారిన పడకుండా వారిని కాపాడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మత్తు పదార్థాల నిర్మూలనలో భాగంగా పోలీస్, ఎక్సైజ్ సహా వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్ విద్యాశాఖ అధికారులు సమన్వయంతో కళాశాలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలని అన్నారు. అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులు పెడదోవ పట్టకుండా చూడాలని ఆదేశించారు.కళాశాల ప్రిన్సిపాల్ లు, ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల ప్రవర్తనను పరిశీలించాలని, డ్రగ్స్ బారిన పడిన అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మాధకద్రవ్యాలకు అలవాటు పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన కూడా ఉందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా సమావేశం నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. స్నేహిత కార్యక్రమంలో భాగంగా ఇదివరకే అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మరో దఫా అవగాహన కార్యక్రమాలకు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేయాలని తెలిపారు. జిల్లాలోని విద్యార్థులకు డాగ్స్ వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయులందరికీ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ పోలీసు శాఖ తరపున అధికారులందరి సమన్వయంతో ఇప్పటికే జిల్లాలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో మాధకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మారుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, ఎక్సైజ్ జిల్లా సూపరింటెండెంట్ శ్రీనివాస్, డీఎస్పీ మాధవి, డిడబ్ల్యుఓ సబిత, డీఈఓ జనార్ధన్, డిఎంహెచ్వో వెంకటరమణ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన భాజపా నాయకుడు వి.సత్యనారాయణ గౌడ్.



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 20: నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం జామ్ గ్రామానికి చెందిన భాజపా మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కరిపే విలాస్ గారి చిన్నాయన శంకర్ ఇటీవల మృతి చెందారు. ఈయన కుటుంబ సభ్యులను నిర్మల్ ఉమ్మడి మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు, భాజపా నాయకుడు వి. సత్యనారాయణ గౌడ్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట బోరిగాం మాజీ సర్పంచ్ చిన్నోళ్ల రాజారెడ్డి, భాజపా నాయకుడు సాధు రామ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కేంద్ర మంత్రిని కలిసిన ఎంపి రఘునందన్ రావు

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, మార్చి 20 : కేంద్ర ఆటవి పర్యాటక శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ ఇటీవల వారి తండ్రి మృతి చెందారు. హర్యానా రాష్ట్రం జమాల్ పూర్ గ్రామంలోని మంత్రి నివాసంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా గుమ్మడిదల నర్సాపూర్ జేఏసీ నాయకులు ప్యారా నగర్ డంపింగ్ యార్డ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మురళీధర్ యాదవ్, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మద్దుల బాల్రెడ్డి, సదానంద రెడ్డి, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రెండు ఉద్యోగాలు సాధించిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి నెల్లూరి రమేష్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా ఎంపిక



ఖమ్మం బ్యూరో, భారత శక్తి, మార్చి 20: చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన నెల్లూరి రమేష్ ఆర్మీలో 16 సంవత్సరాలు విధులు నిర్వహించి 2016లో రిటైర్మెంట్ తీసుకున్నాడు. రిటైర్మెంట్ అనంతరం 2018లో పంచాయతీ సెక్రటరీగా ఉద్యోగం సాధించాడు. 2018 నుండి 2020 వరకు పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహించి పని ఒత్తిడి కారణంగా ఉద్యోగానికి రాజీనామా చేశాడు. అనంతరం రెండు సంవత్సరాలు బిఈడి పూర్తి చేసి పట్టువదలని విక్రమార్కుడిగా నిన్న తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫలితాల్లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగాన్ని సాధించారు. ఈయనకు ప్రభుత్వం సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా నియామక పత్రాలు అందించారు. వరుసగా ఉద్యోగాలు సాధించిన రమేష్ ను మండలంలోని ప్రజాప్రతినిధులు అధికారులు అభినందించారు.

# రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు: రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి





ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), మార్చ్ 20:రాష్ట్రంలో ప్రతి సంవత్సరం 4 లక్షల 50 వేల ఇండ్ల నిర్మాణం చేపట్టి, రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల వరకు ఇందిరమ్మ ఇండ్లను కట్టే దిశగా ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.గురువారం మంత్రి పెనుబల్లి, కల్లూరు మండలాల్లో పర్యటించి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఇందిరమ్మ గృహ నిర్మాణానికి, సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, ఎస్సీ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు.పెనుబల్లి మండలం రామచంద్రాపురం గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారుని గృహ నిర్మాణానికి, ఎస్టిపి (ఎస్.డి.ఎఫ్.) నిధులు 87 లక్షలతో చేపట్టిన అంతర్గత సి.సి. రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ పేదల కోసం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే, అభివృద్ధి పనులు కూడా చేస్తున్నామని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, పేద ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు.గతంలో జరిగిన పొరపాట్లను సరి చేస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలోనే 57 వేల 626 ఉద్యోగాల భర్తీ చేస్తూ నిరుద్యోగులకు నియామక పత్రాలను అందజేశామని అన్నారు.మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం రాష్ట్ర వ్యాప్తంగా 5 వేల 450 కోట్లు ఖర్చు చేశామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఉగాది నుంచి సన్న బియ్యం సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా 20 వేల 676 కోట్ల రైతుల రుణాలను మాఫీ చేశామని, సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ అందించామని, పండించే ప్రతి ఎకరానికి 12 వేల రైతు భరోసా క్రింద, మొదటి విడత 6 వేల రూపాయలు నెలాఖరులోగా అందరికి అందజేస్తామని అన్నారు. యువతకు స్వయం ఉపాధి కల్పించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో అద్భుతమైన పథకాన్ని రూపొందించారని, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 50 వేల నుంచి 4 లక్షల వరకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 5 వేల మందికి తగ్గకుండా ఇచ్చేందుకు చర్యలు తీసుకొని, దరఖాస్తులు స్వీకరిస్తున్నామని అన్నారు. పేదలకు 4 విడతలలో ఇందిరమ్మ ఇండ్ల ఆర్థిక సహాయం అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిలు లెవల్ తర్వాత లక్ష పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు, ఇండ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయల మొత్తం ఐదు లక్షల సహాయం పేదలకు ఇంటి కోసం అందుతుందని అన్నారు. పైలెట్ గ్రామంలో పెండింగ్ ఉన్న దరఖాస్తులు కూడా పరిశీలించి వారికి కూడా ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. స్థానికంగా ఉన్న అటవీ భూముల వివాదాలను రాబోయే 20 రోజుల్లో పరిష్కరించాలని మంత్రి అధికారులకు సూచించారు. సీతారామ ప్రాజెక్టు కాల్వల క్రింద తూము నిర్మించి రామచంద్రాపురం, ఎరుగట్ల గ్రామాల చెరువు నింపేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా సంఘాలతో ప్రత్యేకంగా స్త్రీ టీ క్యాంటీన్ లను ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలో 4 వేల వరకు వివిధ వ్యాపార యూనిట్లను మహిళలచే ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో 2 పెట్రోల్ పంప్ లను మహిళా సంఘాలు నిర్వహించేలా ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు.పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయుల కొరతను తీరుస్తూ ప్రభుత్వం నూతనంగా ఉపాధ్యాయులను భర్తీ చేయడం జరిగిందని, నాణ్యమైన విద్య పిల్లలకు ఉచితంగా అందేలా పని చేస్తున్నామని, ఏ.ఐ మాధ్యమం, కంప్యూటర్ విద్య, ఆంగ్ల భాష పరిజ్ఞానం విద్యార్థులకు అందిస్తున్నామని అన్నారు. సబ్ సెంటర్ నుంచి జిల్లా ఆసుపత్రి వరకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందిస్తూ ప్రైవేట్ వైద్యం అవసరం రాకుండా ప్రయత్నిస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఒక ఎకరం కూడా ఎండిపోకుండా సాగునీరు సరఫరా చేస్తున్నామని అన్నారు.పేదల అభివృద్ధికి సొంత ఇండ్లు ఉండటం చాలా అవసరమని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసిన గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసిన తర్వాత ఇందులో నుంచి వచ్చిన అనుభవాలను వినియోగిస్తూ ఇతర ప్రాంతాల్లో కూడా పనులు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.అనంతరం మంత్రి, కల్లూరు మండలం పెద్దకోరుకొండి గ్రామంలో 95 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్లు, డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, డి.ఎం.ఎఫ్.టి నిధులు 25 లక్షలతో నిర్మించిన లైబ్రరీ, రీడింగ్ హాల్ ను ప్రారంభించారు. కల్లూరు మండలం యర్రబోయినపల్లి గ్రామంలో సి.ఆర్.ఆర్. నిధులు ఒక కోటి 77.50 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్లు, డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ఎఫ్ఆర్వో పి. స్నేహలత, తహశీల్దార్లు జి. ప్రతాప్, సాంబశివుడు, ఎంపిడివో లు అన్నపూర్ణ, చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు నిర్ణయం మేరకే ఎస్సీ వర్గీకరణ


## అసెంబ్లీలో ఆమోదించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

## మాజీ శాసనసభ్యులు ఆరపెల్లి



కరీంనగర్, మార్చి 20(భారతశక్తి ):కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు రాహుల్ గాంధీ పాదయాత్రలో బీసీ కుల గణన చేస్తామని మాట ఇచ్చిన ప్రకారం వారి సూచన మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్, అలాగే సుప్రీం కోర్టు నిర్ణయం మేరకే రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి వర్గీకరణకు ఆమోదం తెలిపిందని మాజీ ఎమ్మెల్యే అరపెల్లి మోహన్ చెప్పారు. గురువారం డిసిసి కార్యాలయంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకారపు భాస్కర్ రెడ్డి, బహుజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు మారంపల్లి లక్షినార్యాయాలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, పొన్నం ప్రభాకర్, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబులకు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో మాల మాదిగ నేతకాని బుడిగజంగాలు ఈ నాలుగు జాతులే అన్ని రంగాల్లో ముందున్నాయని చెప్పారు. 1994లో మందకృష్ణ మాదిగ ఉద్యమం చేపట్టి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ద్వారా మాదిగ ఉద్యమం ఉవ్వెత్తున లేచిందని,ఎన్నో సందర్భాల్లో బిజెపి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి చేయని సందర్భంలో చిట్టచివరికి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుకూలంగా ఏబిసిడి వర్గీకరణ చేయాలన్నారు. సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన సుమారు గంటలోపే ముఖ్యమంత్రి స్వయంగా శాసనసభలో రాష్ట్ర ప్రభుత్వం దానికి అనుకూలంగా వన్ మెన్ కమిషన్ వేయడంతో ఉత్తమమైన న్యాయవాదులను సుప్రీంకోర్టులో నియమించి వారికి తగిన ఫీజు చెల్లించి కోర్టులో కేసు గెలవడానికి రేవంత్ రెడ్డి చొరవ తీసుకున్నారని చెప్పారు. ఆ రోజే ఏక సభ్య కమిషన్ వేసి 34 కులాల దరఖాస్తులు తీసుకొని అసెంబ్లీ లో ఆమోదం తెలిపారని చెప్పారు.ఏబిసిడి వర్గీకరణ ద్వారా ఎలా లాభం జరుగుతోందని కొందరికి సందేహం ఉండవచ్చుకానీ, ఎవరికి నష్టం చేసేది కాదన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకారం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42% రిజర్వేషన్లు ఎంతో లాభం చేకూరే విధంగా ఉన్నాయన్నారు. కుల గణన దేశానికే రోల్ మోడల్ అని రేవంత్ రెడ్డి ఎన్నో వ్యయ ప్రయాసాల కోర్చి కులగనన విషయంలో బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ చాకచక్యంగా వ్యవహరించి శాసనసభలో ఆమోదింప చేయడం శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమన్వయంతో బిల్లు పాస్ అయ్యేలా చూసి చట్టబద్ధత తీసుకొచ్చినందుకు కాంగ్రెస్ శ్రేణులు కాకుండా తెలంగాణ ప్రజలందరూ కూడా హర్షాన్ని తెలియజేస్తున్నారు. ఎస్సీ వర్గీకరణలో దేశం లో ఎక్కడ చేయని విధంగా సుప్రీంకోర్టు ఆదేశాలు రాగానే వర్గీకరణ చేయడం ఎస్సీ సోదరులందరికీ సంతోషదాయకమని, అలాగే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు బడుగు బలహీన వర్గాలకు సంతోషం కలిగించే విషయమని అన్నారు. బహుజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు మారంపల్లి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలంగాణలో ఏబిసిడి వర్గీకరణ మాదిగ సోదరుల ఆత్మగౌరవానికి దక్కిన ఫలితమని మూడు దశాబ్దాల పాటు జరిగిన పోరాటంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు బిల్లు పాస్ అయ్యేలా చూసిన మంత్రి వర్గ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాడే శంకర్ ,సముద్రాల అజయ్, గాలి అనిల్ కుమార్, జీడి రమేష్, పోతారపు సురేందర్ ,హస్తపురం తిరుమల, స్వరూప, గజ్జె లక్ష్మణ్ ,రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# నేను మీలో ఒక్కడిని... ఓ హెూటల్లో చాయ్ త్రాగుతూ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్.




భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 20: నిర్మల్ జిల్లా ఖానాపూర్ లో హంగు ఆర్భాటాలు లేకుండా ఓ సామాన్య వ్యక్తిగా పట్టణ కేంద్రంలో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఓ హోటల్లో గురువారం పేపర్ చదువుతూ...చాయ్ త్రాగుతూ కూర్చున్నారు. హోటల్ కు వచ్చిన ప్రజలతో ముచ్చటిస్తూ వారి బాధలను తెలుసుకున్నారు.

తనను గెలిపించిన ప్రతి ఒక్కడి బాధను దూరం చేయడమే లక్ష్యంగా తాను పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. సామాన్యుడిలా ఓ హోటల్లో కూర్చుని ఆలా చాయ్ త్రాగుతూ..పేపర్ చదువుతున్నా ఎమ్మెల్యేను చూసిన ప్రజలు పేదల సంక్షేమంలో కృషి చేస్తున్న ప్రజా నాయకుడని చర్చించుకుంటున్నారు.

# కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ని కలిసిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి

సంగారెడ్డి, భారతశక్తి ప్రతినిధి, మార్చి 20 :ఢిల్లీలో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాను ఇటీవల గెలుపొందిన ఎమ్మెల్సీ గోదావరి అంజిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రిని శాలువాతో, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలోకేంద్ర మంత్రి మరియు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి,కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాజ్యసభ సభ్యులు డా. కె.లక్ష్మణ్,సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి, ఎంపీలు డీకే అరుణ, అరవింద్ ధర్మపురి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి రఘునందన్ రావు , గోదం నగేష్ , మాల్కా కొమురయ్య, రాంచందర్ రావు ,పాల్గొన్నారు.



# భారత శక్తి వార్తకు స్పందన ఎట్టకేలకు స్పందించిన అధికారులు.

## -మిషన్ భగీరథ గ్రీడ్ నీటి పైపు లీకేజీని ఆసరాగా తీసుకున్న రైతన్న

## అధికారుల నిర్లక్ష్యంతో త్రాగు నీటి కొరత


మిషన్ భగీరథ గ్రీడ్ నీటి పైపు లీకేజీని ఆసరాగా తీసుకున్న రైతన్న %-% అధికారుల నిర్లక్ష్యంతో త్రాగు నీటి కొరత


మిషన్ భగీరథ గ్రీడ్ నీటి పైపు లీకేజీని ఆసరాగా తీసుకున్న రైతన్న %-% అధికారుల నిర్లక్ష్యంతో త్రాగు నీటి కొరత



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 20:నిర్మల్ జిల్లా కుంటలాలో మిషన్ భగీరథ గ్రీడ్ పైపు లీకేజీ వ్యవహారం ఎట్టకేలకు అధికారుల దృష్టికి బుధవారం వచ్చింది.ఓ గ్రామంలో గ్రీడ్ పైప్ లీకేజీ కారణంగా పంట పొలాల్లోకి నీరు చేరింది.

ఈ అవకాశం ను ఆసరాగా తీసుకొని కొంతమంది రైతులు తమ పంటలకు ఆ నీటిని మళ్లించుకున్నారు. అయితే, అధికారుల నిర్లక్ష్యం కారణంగా గ్రామంలో త్రాగు నీటి కొరత తీవ్రంగా ఏర్పడింది.

ఈ నేపథ్యంలో విషయాన్ని మీడియా ద్వారా వెలుగులోకి తేవడంతో అధికారులు స్పందించి లీకేజీని సరిచేసేందుకు చర్యలు చేపట్టి లీకేజ్ ఉన్న పైపుని సరి చేశారు.

# మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.




భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 20: గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మార్చి 8 మహిళా దినోత్సవం పురస్కరించుకొని, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన కలెక్టర్, అధికారులకు సమాఖ్య సభ్యులు పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. కలెక్టర్, అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు నేడు తమ స్వయంకృషితో అన్ని రంగాలలో రాణించగలుగుతున్నారని తెలిపారు. నిర్మల్ జిల్లా స్వయం సహాయక సంఘాలకు జాతీయస్థాయిలో అనేక అవార్డులు లభించాయని, ఇది ఎంతో గర్వకారణమైన విషయమని తెలిపారు. జిల్లా పేరును జాతీయస్థాయిలో నిలబెట్టినందుకుగాను డిఆర్డిఓ విజయలక్ష్మి, మహిళా సంఘాలకు అభినందనలు తెలియజేశారు. ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుతూ, భవిష్యత్తులో స్వయం సహాయక సంఘాలు మరిన్ని అవార్డులు, ప్రోత్సాహకాలు సాధించాలని ఆకాంక్షించారు. నిర్మల్ జిల్లాకు మహిళా సంఘాలే బ్రాండ్ అంబాసిడర్లని కొనియాడారు. నిర్మల్ కొయ్య బొమ్మలను భావితరాలకు అందించుటకై కొయ్య బొమ్మల తయారీలో వినియోగించే పొనికి కర్రలను ఉత్పత్తి చేయడానికి సమాఖ్య ఆధ్వర్యంలో పొనికి వనాలు పెంచడం గొప్ప విషయం అన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకుగాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారితకు ఎన్నో రకాల పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నాయని తెలిపారు. పథకాలన్నింటినీ మహిళలు సద్వినియోగపరుచుకొని వ్యాపారం, స్వయం ఉపాధి ఏర్పరచుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. జిల్లా స్వయం సంఘాలు బ్యాంకు లింకేజీ, రుణ వితరణ, తదితర అంశాలలో అగ్రగామిగా ఉందన్నారు. మితిమీరిన ఎరువులు వాడి పంట ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం ద్వారా నేడు ఎన్నో రకాల వ్యాధులకు గురవుతున్నామని తెలిపారు. సాంప్రదాయ పంటలు, సాంప్రదాయ ఆహారపు అలవాట్ల వైపు మళ్లే విధంగా మహిళా సమాఖ్య సంఘాలు అడుగులు వేయాలన్నారు. దీనికోసమే జిల్లాలో ప్రత్యేకంగా నాణ్యమైన విత్తనాలను సేకరించి, పరీక్షలు జరిపి మండలాల వారిగా మహిళా సంఘాలకు విత్తనాలను అందజేసి విత్తన నిధులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. విత్తన నిధికి సంబంధించి పోస్టర్ ను కలెక్టర్, అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. మహిళల తో కలిసి కేక్ ను కోసి మహిళలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా మహిళా సమాఖ్య సంఘం అధ్యక్షురాలు గంగామణి, మహిళ సమాఖ్య సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అడెల్లి నుండి బోథ్ వరకు రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ మంత్రి అల్లోల.

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 20: నిర్మల్ జిల్లా సారంగాపూర్ ప్రసిద్ధ అడెల్లి మహా పోచమ్మ ఆలయంలో రాష్ట్ర మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అడెల్లి గ్రామం నుండి బోథ్ వరకు నిర్మిస్తున్న రోడ్డు పనులు పెండింగ్ లో ఉండడంతో దానిని పరిశీలించారు. ఈ విషయమై సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఇందులో అల్లోల మురళీధర్ రెడ్డి, పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, నారాయణ రెడ్డి, మాధవరావు, తదితరులు ఉన్నారు.



# నిర్మల్ రోడ్డుకు గొడుగు వేసినట్లుగా ఇరువైపులా పచ్చని చెట్లు

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 20: నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండలంలోని సిర్గాపూర్ గ్రామ పరిసర ప్రాంత జాతీయ రహదారిపై రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లు ప్రయాణికులకు అహ్లాదాన్ని పంచుతున్నాయి. నిర్మల్ నుండి మహారాష్ట్ర మీదుగా ఎందరో ప్రయాణికులు వాహనం ద్వారా ప్రయాణిస్తుంటారు. గత 50 సంవత్సరాల క్రితం నాటినటువంటి చెట్లు మహావృక్షాలుగా నేడు నిండు వేసవిలో పచ్చని హరిత వర్ణంతో ఆ రోడ్డు గుండా ప్రయాణించే వాహనదారులకు నిడ నిచ్చే గొడుగు లాగా తయారయ్యాయి. ప్రయాణికులు చెట్ల కింద సేద తీరుస్తున్నారు.



# సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి పట్ల అవగాహన కల్పించాలి : డిఎం హెచ్వో గోపాల్ రావు





ములుగు జిల్లా ప్రతినిధి, మార్చి 20 (భారత శక్తి) : ములుగు జిల్లా మారుమూల ప్రాంతం లోని గ్రామాలలో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి పట్ల అవగాహన కల్పించాలని ములుగు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు అన్నారు. కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ హైదరాబాద్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని రోడ్డు భవనాల అతిథి గృహంలో గురువారం జిల్లాస్థాయి శిక్షకులు " సికిల్ సెల్ ఎనీమియా అవేర్నెస్ ట్రైనింగ్ " శిబిరాన్ని నిర్వహించారు. ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల వైద్యాధికారులు హాజరై మాట్లాడారు, గిరిజనులలో అనువంశికత వల్ల కలిగే సికిల్ సెల్ రక్తహీనత మీద, గ్రామస్థాయిలో అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి, ప్రజలకు సికిల్ సెల్ వ్యాధి పట్ల చైతన్యవంతులను కావించినప్పుడే 2047 సంవత్సరం నాటికి సికిల్ సెల్ రక్తహీనతను, అంతమొందించవచ్చని డిఎంహెచ్వో పిలుపునిచ్చారు . సికిల్ సెల్ రక్తహీనత వ్యాధి అనువంశికంగా సంక్రమింప చేసే వ్యక్తుల వివాహాల వల్ల కలిగే సంతానం సికిల్ వ్యాధికి గురికాకుండా, ఆ కుటుంబానికి తగిన కుటుంబ నియంత్రణ పద్ధతులను అవలంబించేటట్లు చేసి తద్వారా సికిల్ సెల్ వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. జాతీయ సికిల్ సెల్ రక్తహీనత అవగాహన కార్యక్రమం రాష్ట్ర స్థాయి నుంచి వచ్చిన శిక్షకులు డాక్టర్. గణేష్ డాక్టర్. శ్రవణ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, సికిల్ సెల్ వ్యాధి కలిగిన వ్యక్తులు పుష్కలమైన నీటిని తీసుకోవాలని, ఆరోగ్యవంతమైన పోషకాహారాన్ని తీసుకోవాలని, రక్త వృద్ధి కొరకు ఫోలిక్ యాసిడ్ సప్లమెంటరీ టాబ్లెట్లను వాడాలని , దానితోపాటు సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి కలిగిన రోగి తగినంత నిద్రపోవాలని , క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయాలని వివరించారు. దానితోపాటు సికిల్ సెల్ వ్యాధి కలిగిన వ్యక్తులు పొగ త్రాగకూడదు అని ,వైద్యుని సలహాలు మేరకే మందులు వాడలని, తీవ్రమైన వేడి చలిమి ప్రాంతాలకు పోకూడదని తెలిపారు, నిపుణులైన డాక్టర్లచే క్రమమం తప్పకుండా పరీక్షలు చేయించుకొని జీవన ప్రమాణాన్ని పెంపొందించుకోవచ్చని శిక్షకులు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ వి బి డి సి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ రణధీర్ జయశంకర్ భూపాలపల్లి జనరల్ మెడిసిన్ నిపుణులు డాక్టర్. పవన్ కుమార్ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్. సురేందర్ జిల్లా సికిల్ సేల్ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రమోద్ డెమో సంపత్ అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు డీడియం ప్రవీణ్ నిఖిల్ డీఈవో కిరణ్ ములుగు జిల్లా , జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఫార్మసిస్టులు ల్యాబ్ టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు.

# చట్టవ్యతిరేక కార్యకలపాలపై ముందస్తూ సమాచారం సేకరిండమే మీ లక్ష్యం: పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్



వరంగల్ బ్యూరో(భారత శక్తి)మార్చి20: చట్టవ్యతిరేక కార్యకలపాలపై ముందస్తూ సమాచారాన్ని సేకరించడం స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది ప్రధాన కర్తవ్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. గురువారం వరంగల్ కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్ విభాగానికి చెందిన అధికారులు, సిబ్బంది పోలీస్ కమిషనర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా పోలీసు అధికారులు నిర్వహిస్తున్న విధుల తీరు తెన్నులపై పోలీస్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడతూ క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించే స్పెషల్ బ్రాంచ్ అధికారులు ఖచ్చితమైన సమాచారాన్ని ఖచ్చితమైన సమయానికి అందజేయాలని, స్థానికంగా ఏం జరుగుతుందో ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాలని,రౌడీ షీటర్ల ప్రస్తుత స్థితిగతులపై ఆరా తీయడం, భూకబ్జా దారులకు పాల్పడే వారి సమాచారాన్ని సేకరించాలని, అధికారులు క్షేత్ర స్థాయిలో ఎక్కువ సమయాన్ని కేటాయించాలని,భవిష్యత్తులో జరిగే సంఘటనలపై నిఘా వుండాలని. తక్కువ మాట్లాడుతూ ఎక్కువ సమాచారాన్ని సేకరించాలని, పాస్‌పోర్ట్ విచారణ త్వరగా పూర్తి చేయాల్సిన మీ బాధ్యత మీపై వుందని. ముఖ్యంగా నీజాయితీగా పనిచేయాలని, ప్రతిభ కబరిచిన వారికి రివార్డు అందజేయబడుతాయని, వరంగల్ పోలీస్ కమిషనరేట్ కిర్తీ ప్రతిష్టలు స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పైనే అధారపడి వున్నాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపిలు జితేంద్ రెడ్డి, పార్ధసారధి, రాజు, గురుస్వామి,శేకర్, సంజీవ్,చంద్రమోహన్,డి.ఏ.ఓ ఇషాక్‌తో పాటు ఎస్.ఐలు, ఏ.ఎస్.ఐలు, హెడ్‌కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

# విద్యార్థుల దృష్టి లోప సమస్యలకు మెరుగైన చికిత్స:జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, మార్చి 20 :విద్యార్థులలో కంటి చూపు లోపాలని ముందుగా గుర్తించి మెరుగైన చికిత్సలు అందేలా ప్రభుత్వం ఉచిత కంటి పరీక్షలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్




క్రాంతి వల్లూరు అన్నారు.గురువారం సంగారెడ్డి శాంతినగర్ లోని మహాత్మ జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ గురుకుల బాలికల పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆర్ బి ఎస్ కె కార్యక్రమం కింద దృష్టి లోపం ఉన్న పిల్లలకు కళ్లద్దాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కళ్లద్దాల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. విద్యార్థులు మొబైల్, టాబ్, కంప్యూటర్, టివి వంటి ఎలక్ట్రానిక్ ఐటమ్స్ పై ఎక్కువ సమయం కేటాయించడంతో విద్యార్థులలో కంటి సమస్యలు ఎక్కువ అవుతున్నాయని వాటి నివారణకు జిల్లాలో సంవత్సరం 2024 లో రెసిడెన్షియల్ హాస్టల్స్ , ప్రభుత్వ పాఠశాల లలో విద్యార్థులకు కంటి పరీక్షల నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో 9 టీం ల ద్వారా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.జిల్లాలో అన్ని పాఠశాల లో దృష్టిలోపం ఉన్న 4792 మంది విద్యార్థులు మొదటి దశ స్క్రీనింగ్ తర్వాత దృష్టిలోపం ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు తెలిపారు. వీరిని కంటి వైద్యులు పరిశీలించగా వీరిలో 4396 విద్యార్థులకు కంటి అద్దాల అవసరమవుతాయని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమం త్వరలో అంగన్వాడీ కేంద్రాల్లో కూడా ప్రారంభించడం జరుగుతుందన్నారు. దృష్టిలోపం సమస్యను ముందుగానే గుర్తించి సరైన సమయంలో చికిత్స తీసుకుంటే చాలావరకు సమస్య మెరుగుపడుతుందన్నారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు చదువుపై దృష్టి సాధించి మంచి మార్కులతో ఉత్తర్వులు కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిని గాయత్రి దేవి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు: జిల్లా ఎస్పీ శబరిష్


ములుగు జిల్లా ప్రతినిధి, మార్చి 20(భారత శక్తి): ములుగు జిల్లాలో నేటి నుండి ఏప్రిల్ 4 వరకు జరగనున్న పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లతో పాటు పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి డా. శబరిష్.వి తెలిపారు.ములుగు జిల్లాలో 08 మండలాలలో 21 పరీక్షా కేంద్రాలలో 3134 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని అన్నారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని అన్నారు. పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 200 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దు అని అన్నారు. పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు,



ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు,వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించాలని కోరారు.

# విడాకులు తీసుకున్న చాహల్, ధన శ్రీ వర్మ

భారత స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ ( ధనశ్రీ వర్మ విడాకులు తీసుకున్నారు. ముంబయిలోని బాంద్రా ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేసినట్లు చాహల్ తరఫు న్యాయవాది నితిన్ కుమార్ గుప్తా వెల్లడించారు. విడాకుల పిటిషన్ విచారణ కోసం చాహల్, ధన శ్రీ ఇవాళ మధ్యాహ్నం కోర్టుకు వచ్చారు. పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకుంటున్నందున ఆరు నెలల తప్పనిసరి విరామ (కూలింగ్ ఆఫ్ పీరియడ్) గడువును బాంబే హైకోర్టు రద్దుచేసింది. మార్చి 20లోగా విడాకుల పిటిషన్‌పై నిర్ణయం తీసుకోవాలని ఫ్యామిలీ కోర్టును ఆదేశించింది. ఈ క్రమంలో విచారణ చేపట్టిన కోర్టు విడాకులు మంజూరు చేసింది. ధన శ్రీకి భరణం కింద రూ.4.75 కోట్లు ఇవ్వడానికి చాహల్ అంగీకరించినట్లు సమాచారం. ఆ మొత్తంలో ఇప్పటివరకు రూ.2.37 కోట్లు చెల్లించినట్లు తెలుస్తోంది.



చాహల్, ధన శ్రీల వివాహం 2020లో జరిగిన సంగతి తెలిసిందే. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ జంట.. గతంలో పెట్టిన పోస్టులు అభిమానులను గందరగోళానికి గురిచేశాయి. సామాజిక మాధ్యమాల్లో వీరిద్దరూ ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకోవడం, ధనశ్రీ తన పేరు నుంచి 'చాహల్' పదాన్ని తొలగించడంతో వీరు విడిపోతున్నారని వార్తలొచ్చాయి.

# అవన్నీ క్యాన్సిల్... అదీ ధోనీ నిబద్ధత... రైనా ఆసక్తికర వ్యాఖ్యలు

: అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన తర్వాత ఎంఎస్ ధోనీ ( కేవలం ఐపీఎల్‌లోనే ఆడుతున్న సంగతి తెలిసిందే. గత రెండు సీజన్ల నుంచి అదే చివరిదని ప్రచారమూ సాగింది. ఇప్పుడు కూడా అలాగే అనుకొన్నప్పటికీ.. ధోనీ మాత్రం ఉత్సాహంగా ప్రాక్టీస్ చేస్తూ ఆ అనుమానాలన్నింటినీ పటాపంచలు చేసేశాడు. మరో నాలుగు సీజన్లు ఆడేలా ఉన్నాడని మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప ఇప్పటికే వ్యాఖ్యానించాడు. తాజాగా ఆటపై ధోనీకి ఉన్న నిబద్ధతపై ఒకప్పటి సహచరుడు సురేశ్ రైనా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. వీరిద్దరూ కలిసి చెన్నై సూపర్ కింగ్స్‌కు చాలా ఏళ్లు కలిసి ఆడిన సంగతి తెలిసిందే.





" గతేడాది ధోనీ భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. సిక్సర్లతో ప్రత్యర్థిపై ఆధిపత్యం ప్రదర్శించాడు. ఇప్పుడు సీఎస్కే చాలా బలంగా ఉంది. టాప్-6 వరకు స్ట్రాంగ్‌గా కనిపిస్తోంది. ధోనీ లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేయడం ఆ జట్టుకు కలిసొస్తుంది. ఫిట్‌నెస్‌పరంగా చూస్తే ధోనీ కనీసం రెండు సీజన్లు ఆడేలా ఉన్నాడు. అతడినుంచి మరిన్ని హెలికాప్టర్ షాట్లను చూసే అవకాశం లేకపోలేదు" అని రైనా తెలిపాడు

అవన్నీ రద్దు చేసేస్తాడు..

"ఇప్పుడు మీ అందరికీ ఓ రహస్యం చెబుతున్నా. ప్రతిఒక్కరూ అతడి ఫిట్‌నెస్, వికెట్ కీపింగ్ నైపుణ్యాలు, నాయకత్వం గురించి మాట్లాడుతూ ఉంటారు. అయితే, చాలామంది గుర్తించని మరో అంశం ఉంది. అతడి బ్యాట్ నుంచి ఎంత పవర్ వస్తుందో చెప్పండి. ఐపీఎల్ కోసం కనీసం ఒక నెల ముందే చెన్నైకి చేరుకోవడం చాలామంది గమనించి ఉండరు. నేను భారత జట్టుతోపాటు సీఎస్కేకు ధోనీతో కలిసి ఆడా. అప్పుడు కూడా అంతే. ఏవైనా షూటింగ్‌లు ఉంటే వాటిని రద్దు చేసేస్తాడు. కనీసం మూడు గంటల పాటు బ్యాటింగ్ ప్రాక్టీస్ చేసేవాడు. వారంలో కనీసం ఐదు రోజులు సాధన చేసేవాళ్లం. మిగతా రెండు రోజులు మ్యాచ్‌ల్లో ఎలాంటి పరిస్థితులు ఉంటాయనేది అంచనా వేసి ప్రాక్టీస్ చేసేవాళ్లం. రఫ్ పిచ్‌లను సిద్ధం చేయించుకొని.. స్పిన్నర్లను ఎదుర్కొనేవాళ్లం" అని రైనా వ్యాఖ్యానించాడు.

ఈసారి బలంగా ఉంది..

"ప్రస్తుత సీజన్ కోసం సిద్ధమవుతోన్న సీఎస్కే జట్టు చాలా బలంగా ఉందని అనుకుంటున్నా. ఇటీవల రవీంద్ర జడేజా ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచి వచ్చాడు. లోకల్ బాయ్ అశ్విన్ మళ్లీ సొంత జట్టులోకి అడుగుపెట్టాడు. సీఎస్కే తరఫున అత్యుత్తమ ముగింపు ఉండాలని కోరుకుంటున్నాడు. పవర్‌ప్లేతోపాటు మిడిల్ ఓవర్లలో బౌలింగ్ చేయగలడు. జడేజా, నూర్ అహ్మద్ నాణ్యమైన స్పిన్నర్లు. ఈ ముగ్గురు జట్టులో ఉంటే 12 ఓవర్ల హైక్వాలిటీ స్పిన్ బౌలింగ్‌ను వేసినట్లే" అని మాజీ క్రికెటర్ విశ్లేషించాడు.

# ఐపీఎల్.. బంతికి ఉమ్మి రాయడంపై నిషేధం ఎత్తివేసిన బీసీసీఐ

ఐపీఎల్ 2025 (%ఖ్రూా% 2025) సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభంకానుంది. ఈ క్రమంలో ఫాస్ట్ బౌలర్లకు అనుకూలంగా బీసీసీఐఓ నిర్ణయం తీసుకుంది. బంతికి ఉమ్మి రాయడంపై ఉన్న నిషేధాన్ని తొలగించింది. గురువారం ముంబయిలో ఐపీఎల్ కెప్టెన్ల సమావేశం జరిగింది. మెజార్టీ కెప్టెన్‌లు బంతికి లాలజలం రాయడంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయాలనే ప్రతిపాదనకు అంగీకరించారు. దీంతో బీసీసీఐ తాజా నిర్ణయం తీసుకుంది.





బంతిని రివర్స్ స్వింగ్ చేసే క్రమంలో పేసర్లు ఉమ్మిని బంతికి రాస్తుంటారు. ప్రధానంగా టెస్టు క్రికెట్లో దీని ప్రభావం ఎక్కువ. కానీ, కరోనా సమయంలో ఐసీసీ బంతిపై ఉమ్మి రాయడాన్ని నిషేధించింది. తర్వాత ఐపీఎల్‌లోనూ దీన్ని అమలు చేశారు. భారత స్టార్ పేసర్ మహ్మద్ షమి, టిమ్ సౌథీతో పాటు చాలా మంది పేసర్లు ఈ మధ్య ఉమ్మిపై నిషేధాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. ఐపీఎల్‌లో నిషేధం ఎత్తివేయడంతో ఐసీసీ కూడా ఆ దిశగా చర్యలు తీసుకోక తప్పకపోవచ్చు.

10 ఓవర్ల తర్వాత బంతి మార్పు

బీసీసీఐ మరో కీలక నిర్ణయం కూడా తీసుకుంది. ఐపీఎల్‌లో సాయంత్రం వేళ జరిగే మ్యాచ్‌ల్లో మంచు ప్రభావం ఎక్కువగా ఉంటుంది. మంచు కురిసి బంతి తడవడంతో బాల్‌పై బౌలర్లకు పట్టు దొరకదు. ముఖ్యంగా రెండో ఇన్నింగ్స్ సమయంలో బౌలర్లకు ఇది ఇబ్బందికరంగా మారింది. దీంతో ఇక నుంచి ఐపీఎల్‌లో సాయంత్రం వేళ జరిగే మ్యాచ్‌ల్లో రెండో ఇన్నింగ్స్‌లో రెండు బంతులను వినియోగించుకునే అవకాశాన్ని కల్పించారు. కొత్త మార్గదర్శకాల ప్రకారం రెండో ఇన్నింగ్స్‌లో పదో ఓవర్ తర్వాత బంతిని మార్చమని అడిగే హక్కు కెప్టెన్లకు ఉంటుంది. అయితే, ఔట్‌ఫీల్డ్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని అంపైర్ తన విచక్షణతో నిర్ణయం తీసుకుంటాడు. అంతేకాకుండా రీప్లేస్‌మెంట్ కోసం కొత్త బంతిని ఇవ్వరు. మార్చాలని కోరుతున్న బంతి ఎలా ఉందో దాదాపు అలానే ఉన్న మరో బంతిని ఇస్తారు.




# టీమ్ఇండియాకు బీసీసీఐ భారీ నజరానా.. ఆ ప్రైజ్‌మనీకి మూడు రెట్లు

దాదాపు 12 ఏళ్ల తర్వాత టీమ్ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచింది. ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను చిత్తు చేసి కప్‌ను సొంతం చేసుకుంది. అద్భుతమైన ప్రదర్శన చేసిన భారత జట్టుకు బీసీసీఐ కూడా భారీ నజరానాను ప్రకటించింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా కీలక ప్రకటనను బీసీసీఐ జారీ చేసింది. జట్టు సభ్యులకు రూ.58 కోట్లను క్యాష్ రివార్డుగా అందించనుంది.

"రోహిత్ శర్మ నాయకత్వంలోని భారత జట్టు టోర్నీ ఆసాంతం ఆధిపత్యం ప్రదర్శించింది. ఒక్క ఓటమి లేకుండా కప్‌ను సొంతం చేసుకుంది. బంగ్లాదేశ్‌తో విజయం సాధించి ట్రోఫీని ఘనంగా ప్రారంభించిన టీమ్ఇండియా.. పాకిస్థాన్, న్యూజిలాండ్ కూడా చిత్తు చేసింది. ఇక సెమీస్‌లో ఆస్ట్రేలియాను మట్టి కరిపించి ఫైనల్‌కు చేరుకుంది. అక్కడా కివీస్‌ను ఓడించి కప్‌ను సొంతం చేసుకుంది. వరుసగా రెండు ఐసీసీ ట్రోఫీలను దక్కించుకున్న టీమ్ఇండియా ఆటగాళ్ల నిబద్ధతను బోర్డు గుర్తించకుండా ఉండదు. వారి శ్రమకు ఈ క్యాష్ ప్రైజ్‌ను అందిస్తుంది. ఆటగాళ్లు, సపోర్ట్ సిబ్బందికి నజరానా ప్రకటించడం ఆనందంగా ఉంది. దీనికి వారంతా అర్హులే. అంతర్జాతీయ వేదికపై భారత క్రికెట్ ఉన్నతస్థానాలకు దూసుకెళ్తోంది" అని బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు.

విజేతగా నిలిచిన భారత్‌కు రూ.19.50 కోట్ల వరకు ఐసీసీ నుంచి ప్రైజ్‌మనీ లభించిన సంగతి తెలిసిందే. ఫైనల్‌లో ఓటమి పాలైన కివీస్‌కు రూ.9.70 కోట్ల వరకు దక్కాయి. రోహిత్ శర్మ నాయకత్వంలో భారత్ వరుసగా ఏడాది వ్యవధిలో రెండో ఐసీసీ టైటిల్‌ను గెలుచుకోవడం గమనార్హం.





# హార్దిక్ మానసిక క్షోభ అనుభవించాడు.. బయోపిక్ తీయొచ్చు: కైఫ్

: సరిగ్గా ఏడాది కిందట గత ఐపీఎల్ సందర్భంగా భారత క్రికెటర్ హార్దిక్ పాండ్య (%ఖుతీఎఱ ్ఖుఅఎఖు%)పై తీవ్ర విమర్శలు రేగాయి. తమ అభిమాన క్రికెటర్ రోహిత్‌ను కాదని.. ముంబయి ఇండియన్స్ సారథ్య బాధ్యతలను పాండ్యకు అప్పగించడంపై ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మ్యాచుల సమయంలో హార్దిక్‌ను హేళన చేస్తూ కవ్వించారు. అయినా, ఎక్కడా నోరు జారకుండా ముందుకుసాగాడు. తన ఆటతీరుతోనే టీమ్ఇండియాలో తానెంత కీలక ఆటగాడినో నిరూపించాడు. విమర్శలు చేసినవారే ప్రశంసించేలా పాండ్య ఎదిగాడు. ముంబయి జట్టు తరఫున హార్దిక్ పాండ్య ప్రెస్ కాన్ఫరెన్స్‌లోనూ చాలా హుందాగా మాట్లాడాడు. ఒక్క ఏడాదిలోనే రెండు దశలను చూసిన పాండ్య జీవితాన్ని తప్పకుండా బయోపిక్ లేదా డాక్యుమెంటరీ తీయొచ్చని భారత మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ వ్యాఖ్యానించాడు.

"ఎంత బాధ కలిగినా దానిని తనలోనే ఉంచుకొన్నాడు. బయట ఏమనుకున్నా పట్టించుకోకుండా ముందుకుసాగాడు. గొప్పగా సత్తా చాటి కమ్‌బ్యాక్ ఇచ్చాడు. ఈ క్రమంలో కొన్ని రోజులు అతడి ప్రయాణం దారుణంగా ఉంది. ప్రేక్షకుల నుంచి హేళనలు ఎదుర్కొన్నాడు. అతడిని తక్కువ చేసి సోషల్ మీడియాలో తమకు ఇష్టం వచ్చినట్లు రాసేశారు. ఎన్నో అవమానాలు బాధించినా ప్లేయర్‌గా ముందుకుసాగాడు. ఆటగాడు ఎప్పుడూ వాటిని మరిచిపోలేదు. అతడిని పక్కనపెట్టినా ఫర్వాలేదు. కానీ, అవమానించడం మాత్రం సరైంది కాదు. మానసికంగా చాలా క్షోభ అనుభవించాడు.

# 300 చూస్తామా?

అప్పుడెప్పుడో 2013లో బెంగళూరు 263/5తో నెలకొల్పిన ఐపీఎల్ (%ఖ్రూా% 2025) అత్యధిక స్కోరు రికార్డు పుష్కర కాలం పాటు చెక్కు చెదరలేదు. క్రిస్ గేల్ ఐపీఎల్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు (175లి) నమోదు చేసింది ఆ మ్యాచ్‌లోనే. టీ20 క్రికెట్ మరింత వేగం పుంజుకున్నా.. బ్యాటర్ల దూకుడు ఇంకా పెరిగినా.. ఆటలో నిబంధనలు, పిచ్‌లు కూడా బ్యాటర్లకు అనుకూలంగా మారినా.. ఐపీఎల్‌లో ఇన్నేళ్ల పాటు అత్యధిక స్కోరు రికార్డు నిలిచి ఉండడమే విశేషం. కానీ గత ఏడాది మాత్రం బ్యాటర్ల దూకుడు మామూలుగా లేదు. ముఖ్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ (%ాబఅతీఱంవతీం ఎఎవతీుఖుఎ%) బ్యాటర్ల విధ్వంసానికి మారుపేరు అయిపోయారు. బంతి మీద కక్షగట్టినట్లు ఆ జట్టు ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ ఎలా రెచ్చిపోయారో తెలిసిందే. కొన్ని మ్యాచ్‌ల్లో హెన్రిచ్ క్లాసెన్, నితీశ్ కుమార్ రెడ్డి సైతం చెలరేగిపోయారు. దీంతో నిరుడు నమోదైన నాలుగు అత్యధిక స్కోర్లలో మూడు సన్‌రైజర్స్ ఖాతాలోనే చేరాయి. పన్నెండేళ్ల పాటు అత్యధిక స్కోరు రికార్డుతో ఉన్న బెంగళూరు మీదే హైదరాబాద్ 287/3 స్కోరుతో సరికొత్త రికార్డు నెలకొల్పింది. అంతే కాక ముంబయిపై 277/3, దిల్లీపై 266/7 స్కోర్లు సాధించింది. మరోవైపు కోల్‌కతా 272/7తో లీగ్‌లో మూడో అత్యధిక స్కోరు నమోదు చేసింది.

గత ఏడాది బ్యాటర్ల దూకుడు చూస్తే లీగ్‌లో 300 స్కోరు (%ఒష్ట్రతీవవ ఎబఅ-ఎతీవఎ ాఎశతీవ%) నమోదయ్యే రోజు దగ్గర్లోనే ఉన్నట్లు అనిపించింది. అప్పుడు సాధ్యం కాకపోయినా ఈ ఏడాది ఆ మైలురాయిని అందుకోవడానికి అవకాశాలు మెండుగానే కనిపిస్తున్నాయి. ముఖ్యంగా సన్‌రైజర్స్ జట్టు ఈసారి 300 రికార్డును వదిలేలా లేదు. హెడ్, అభిషేక్, క్లాసెన్, నితీశ్‌లకు తోడు ఇషాన్ కిషన్, అభినవ్ మనోహర్‌ల రాకతో ఆ జట్టు బ్యాటింగ్ ఇంకా బలోపేతమైంది.



# నాలుగో రోజూ అదే జోష్.. భారీ లాభాల్లో సూచీలు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ లాభాల పరుగు కొనసాగుతోంది. బెంచ్ మార్క్ సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ వరుసగా నాలుగోరోజూ లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా బ్యాంకింగ్, ఐటీ రంగాల షేర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను స్థిరంగా ఉంచినప్పటికీ.. ఈ ఏడాది రెండుసార్లు కీలక రేట్ల కోత ఉంటుందని సంకేతాలివ్వడం మన మార్కెట్లకు బూస్ట్ ఇచ్చినట్లయ్యింది. దీంతో సెన్సెక్స్ ఓ దశలో వెయ్యి పాయింట్ల మేర లాభపడగా.. నిఫ్టీ కూడా 23,200 స్థాయిని దాటింది. మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు మాత్రం స్వల్ప స్థాయిలోనే కదలాడాయి. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.3 లక్షల కోట్ల మేర పెరిగి రూ.408 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 75,917.11 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 75,449.05) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 76,456.25 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 899.01 పాయింట్ల లాభంతో 76,348.06 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 283.05 పాయింట్ల మేర లాభంతో 22,190.65 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.33గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్ మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. భారతీ ఎయిర్‌టెల్, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, హిందుస్థాన్ యూనిలీవర్, టీసీఎస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 71 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3049 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

కారణాలు ఇవే..

అందరూ ఊహించినట్లే ఫెడ్ ఈ సారి వడ్డీ రేట్లను స్థిరంగా ఉంచింది. అయితే, ఈ ఏడాది రెండు సార్లు కోత ఉంటుందని ప్రకటించడం పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. అమెరికాలో వడ్డీ రేట్లు తగ్గితే డాలర్‌తో పాటు, అక్కడి బాండ్ రాబడులు కూడా తగ్గుతాయి. ఇలాంటి సందర్భాల్లో భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల మార్కెట్ల వైపు విదేశీ మదుపర్ల దృష్టి సారించే అవకాశం ఉంటుంది.

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు రాణించడంలో ఐటీ స్టాక్స్‌లో కొనుగోళ్లు కూడా కీలక భూమిక పోషించాయి. ఈ ఏడాది దాదాపు 16 శాతం మేర పతనమైన నిఫ్టీ ఐటీ ఇండెక్స్ ఇవాళ దాదాపు 2 శాతం మేర రాణించింది.

నిన్నటి అమెరికా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో ఇతర ప్రపంచ మార్కెట్లు లాభాల్లో కదలాడాయి. దీంతో మన మార్కెట్లూ అదే బాటలో పయనించాయి. ఓ వైపు ట్రంప్ వాణిజ్య భయాలు ఉన్నా.. రేట్ల కోత ఉంటుందని సంకేతాలు ఇవ్వడం ప్రపంచ మార్కెట్లకు ఫెడ్ ఊపిరిపోసింది.

అమెరికాలో బాండ్ రాబడులు, డాలరు ఇండెక్స్ బలహీన పడడం కూడా మన మార్కెట్లకు పాజిటివ్‌గా మారింది. పదేళ్ల బాండ్ రాబడులు 4.24 శాతానికి చేరగా.. డాలర్ ఇండెక్స్ 103.36 చేరడం మన మార్కెట్లకు నిధులు ప్రవాహానికి వీలు కల్పించినట్లయ్యింది.

గమనిక: ఈనాడు.నెట్‌లో కనిపించే వ్యాపార ప్రకటనలు వివిధ దేశాల్లోని వ్యాపారస్తులు, సంస్థల నుంచి వస్తాయి. కొన్ని ప్రకటనలు పాఠకుల అభిరుచిననుసరించి కృత్రిమ మేధస్సుతో పంపబడతాయి. పాఠకులు తగిన జాగ్రత్త వహించి, ఉత్పత్తులు లేదా సేవల గురించి సముచిత విచారణ చేసి కొనుగోలు చేయాలి. ఆయా ఉత్పత్తులు / సేవల నాణ్యత లేదా లోపాలకు ఈనాడు యాజమాన్యం బాధ్యత వహించదు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకి తావు లేదు.

# కేబుల్ బిజినెస్‌లో మరో బిగ్ ప్లేయర్.. ఈ షేర్లు మళ్లీ పతనం




వైర్లు, కేబుళ్ల విభాగంలోకి బిగ్ ప్లేయర్లు ఎంట్రీ ఇస్తున్నారు. ఇప్పటికే ఆదిత్య బిర్లా గ్రూప్‌నకు చెందిన అల్ట్రాటెక్ సిమెంట్ ఈ విభాగంలోకి అడుగుపెడుతున్నట్లు ప్రకటించింది. తాజాగా అదానీ గ్రూప్ కూడా ఈ రంగంలో తన సత్తా చాటాలని నిర్ణయించుకుంది. అందులోభాగంగా జాయింట్ వెంచర్‌ని ఏర్పాటు చేసినట్లు స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలిపింది. ఈనేపథ్యంలో మార్కెట్‌లో ఇప్పటికే ప్రధాన ప్లేయర్లుగా ఉన్న పాలీక్యాబ్ ఇండియా లిమిటెడ్, కేఈఐ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఆర్ఆర్ కేబుల్ లిమిటెడ్, ఫినోలాక్స్ కేబుల్స్, హావెల్స్ ఇండియా లిమిటెడ్ తదితర కంపెనీల షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి.

అదానీ గ్రూప్ అనుబంధ కచ్ కాపర్ లిమిటెడ్ (%ఖజూ%), ప్రణీత వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (%్రజూ%)తో కలిసి ప్రణీత ఎకోకేబుల్స్ పేరిట జాయింట్ వెంచర్‌ని ఏర్పాటుచేసినట్లు అదానీ గ్రూప్ స్టాక్ ఎక్స్ఛేంజీలకు ఇచ్చిన సమాచారంలో పేర్కొంది. ఈ ఒప్పందంలో భాగంగా కచ్ కాపర్ లిమిటెడ్‌కు కొత్తగా ఏర్పాటైన ప్రణీత ఎకోకేబుల్స్ కంపెనీలో 50 శాతం ఈక్విటీ షేర్లను కలిగి ఉంటుంది. ఇప్పటికే సిమెంట్ వ్యాపారంలోకి ప్రవేశించిన అదానీ గ్రూప్.. ఈ జాయింట్ వెంచర్ ద్వారా అదానీ గ్రూప్ మెటల్ ఉత్పత్తులు, కేబుల్స్, వైర్ల తయారీ, మార్కెటింగ్, పంపిణీ.. వ్యాపారంలోకి ప్రవేశించింది. ఈనేపథ్యంలో కేఈఐ ఇండస్ట్రీస్ షేర్లు ఇంట్రాడేలో 14.55 శాతానికి పైగా పతనమయ్యాయి. ఎన్ఎస్ఈలో కంపెనీ షేరు విలువ ఒక్కరోజే రూ.461 మేర క్షీణించి రూ.2,802 వద్ద కనిష్ఠాన్ని తాకింది. పాలీక్యాబ్ షేర్లు 9.58 శాతం పతనమై రూ.4,920 వద్ద ట్రేడవుతున్నాయి. హావెల్స్ ఇండియా 5.5 శాతం, ఫినోలెక్స్ కేబుల్స్ 4.7 శాతం చొప్పున నష్టపోయాయి.

వైర్లు, కేబుళ్ల విభాగంలోకి అడుగుపెడుతున్నట్లు అల్ట్రాటెక్ సిమెంట్ ప్రకటించిన నెల వ్యవధిలో అదానీ నుంచి ఈ ప్రకటన రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. అల్ట్రాటెక్ ఎంట్రీ ఇస్తున్నట్లు ప్రకటించిన సమయంలోనూ కేబుళ్లు, వైర్ల తయారీలో ఉన్న ప్రధాన కంపెనీల షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఆ నష్టాల నుంచి బయటపడేలోపే తాజా ప్రకటన నేపథ్యంలో మరోసారి కుంగాయి. ఓవైపు బిర్లా, మరోవైపు అదానీ గ్రూప్ వంటి పెద్ద సంస్థలు ఈ వ్యాపారంలోకి ఎంట్రీ ఇస్తుండడంతో పోటీ వాతారణం నెలకొంటుందన్న భయాలు ఈ షేర్ల పతనానికి కారణమని అనలిస్టులు చెబుతున్నారు.

# యూపీఐ మోసాలకు చెక్

హైదరాబాద్: డిజిటల్ చెల్లింపుల్లో ముఖ్యంగా యూపీఐ విధానంలో మోసాలను అరికట్టేందుకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) కీలక చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతోంది. యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) ద్వారా జరిగే లావాదేవీల్లో కొన్ని మార్పులు చేసేందుకు యోచిస్తోంది. ఇందులో భాగంగానే, వినియోగదారుల నుంచి వ్యాపారులు డబ్బు వసూలు చేసుకునేందుకు అమల్లో ఉన్న 'కలెక్ట్/పుల్ రిక్వెస్ట్' పద్ధతిని దశలవారీగా నిలిపి వేయాలని యోచిస్తోంది. ఈ విషయమై బ్యాంకులు, సంబంధిత భాగస్వాములతో ఎన్‌పీసీఐ చర్చలు నిర్వహిస్తోంది.




ఏమిటిది?: మీరు ఒక దుకాణానికి వెళ్లారనుకోండి.. అక్కడ కొనుగోళ్లు పూర్తి చేశాక, బిల్లింగ్ చేసే వ్యక్తి యూపీఐతో అనుసంధానమైన మీ ఫోన్ నంబరు అడుగుతారు. మీరు చెప్పిన యూపీఐ యాప్‌లోకి లేదా సంక్షిప్త సందేశం రూపంలో ఆ మొత్తాన్ని చెల్లించేందుకు వీలుగా 'కలెక్ట్ /పుల్ రిక్వెస్ట్' పంపిస్తారు. మీరు దాన్ని క్లిక్ చేసి, యూపీఐ పిన్ నమోదు చేస్తే, చెల్లింపు పూర్తవుతుంది. దీంతోపాటు సంస్థలు వినియోగదారుల అనుమతితో, వారి బ్యాంకు ఖాతాల నుంచి నేరుగా డబ్బు డెబిట్ చేసుకుంటున్నాయి. ఉదాహరణకు ప్రతినెలా/ఏడాదికోసారి చెల్లింపులు చేయాల్సి ఉన్నప్పుడు ఏర్పాటు చేసుకునే ఆటో డెబిట్ లాంటి ఏర్పాటన్నమాట. ఈ విధానాన్ని దుర్వినియోగం చేస్తూ మోసగాళ్లు వినియోగదారుల నుంచి డబ్బు కాజేస్తున్న సంఘటనలు ఇటీవల పెరిగాయి. ఈ నేపథ్యంలోనే, వినియోగదారుల ఆర్థిక భద్రత మెరుగుపర్చేందుకు ఎన్‌పీసీఐ ఈ కీలక నిర్ణయం తీసుకోనుంది.

ప్రత్యామ్నాయం ఉందా?: 'పుల్' లావాదేవీలను తొలగిస్తే, వినియోగదారులు 'పుష్' విధానాన్ని వినియోగించాల్సి ఉంటుంది. అంటే.. వినియోగదారులు తమ ఖాతాల నుంచి స్వయంగా డబ్బును వ్యాపారులు/వ్యక్తులకు పంపించాలి. అంటే, మనం ఎవరికైనా డబ్బు పంపాల్సి వచ్చినప్పుడు, వారి ఫోన్ నంబరు తీసుకుని.. దానికి నగదు పంపడం లేదా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి, చెల్లింపు చేయడం. నిజానికి ఇవే సురక్షిత మార్గాలు. ఇందువల్ల మోసపూరిత లావాదేవీల సంఖ్య తగ్గుముఖం పడుతుందని నిపుణులు భావిస్తున్నారు.

ప్రభావం ఎలా?: పుల్/కలెక్ట్ రిక్వెస్ట్ లావాదేవీలను తొలగిస్తే.. ఆటో డెబిట్, రికరింగ్ చెల్లింపులపై ప్రభావం పడే అవకాశం ఉంది. దీనికి ప్రత్యామ్నాయంగా ఎన్‌పీసీఐ కొత్త పద్ధతి తీసుకొచ్చే అవకాశం లేకపోలేదు. వీటిపై త్వరలోనే అధికారిక ప్రకటన రావచ్చు.




# భారత్‌లో ఊబకాయం, మధుమేహానికి ఔషధం.. ధర ఎంతంటే

%దిల్లీ: ఊబకాయం మధుమేహంతో బాధపడేవారికి ఊరట కలిగించే వార్త. వీటికి సంబంధించి భారత్‌లో తొలిసారిగా ఔషధాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ఎలీ లిల్లీ సంస్థ వెల్లడించింది. మౌంజారో (బ్రాండ్ పేరుతో మార్కెట్లో విడుదల చేసినట్లు తెలిపింది. ఇందుకు సంబంధించి కేంద్ర ఔషధ ప్రామాణిక నియంత్రణ సంస్థ ) అనుమతి లభించిందని పేర్కొంది. మౌంజారో సింగిల్ డోసు బాటిల్‌లో లభిస్తుంది. 2.5మి.గ్రా ధర రూ.3500 కాగా.. 5 మి.గ్రా రూ.4375 ఉన్నట్లు తెలుస్తోంది.

మధుమేహం, బరువు తగ్గించే చికిత్సలో ఉపయోగించే ఈ మౌంజారో ఔషధం టిర్జెపటైడ్ (%అతీఓవజూఫఱనవ%) పేరుతో బ్రిటన్, యూరప్ దేశాల్లో ఇప్పటికే అందుబాటులో ఉంది. అమెరికాలో మాత్రం జెఫ్‌బౌండ్ పేరుతో విక్రయిస్తున్నారు. కాగా భారత్‌లో మాత్రం ఇదే మొట్టమొదటిది. జీఐపీ (గ్లూకోజ్ ఆధారిత ఇన్సులినోట్రోపిక్ పోలిపెప్టైడ్), జీఎల్‌పీ-1 (గ్లూకాగాన్ మాదిరి పెప్టైడ్) హార్మోన్ గ్రాహకాలను ఉత్తేజపరచడం ద్వారా మౌంజారో పనిచేస్తుందని నిపుణులు వెల్లడించారు.

ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన భారత్‌లో.. ఊబకాయం, అధికబరువు, టైప్-2 మధుమేహం వంటి ఆరోగ్య సమస్యలు విపరీతంగా పెరుగుతున్నాయి. కేవలం మధుమేహం, ఊబకాయం సమస్యలు ఎదర్కొంటున్న వారి సంఖ్య దేశంలో దాదాపు 10కోట్లు ఉన్నట్లు అంచనా. అధిక బరువుతో మధుమేహం ముప్పు పొంచివుండగా.. హైపర్‌టెన్షన్, హృద్రోగ సమస్యలు, నిద్రలేమి వంటి దాదాపు 200 రకాల ఆరోగ్య సమస్యలతో ఇవి ముడిపడి ఉన్నాయని వైద్యనిపుణులు చెబుతున్నారు.

# వివో కొత్త మొబైల్.. ఫీచర్లు ఇవే

చైనాకు చెందిన మొబైల్ తయారీ కంపెనీ వివో సిరీస్‌లో కొత్త స్మార్ట్‌ఫోన్‌ను లాంచ్ చేసింది. వివో వై19 ఈ ) పేరిట, ఆకర్షణీయమైన లుక్‌తో విడుదల చేసింది. డ్యూయల్ కెమెరాతో బడ్జెట్ ధరలో దీన్ని తీసుకురావడం విశేషం. 4జీబీ ం64జీబీ వేరియంట్ ధర రూ.7,999గా కంపెనీ నిర్ణయించింది. గ్రీన్, సిల్వర్ రంగుల్లో ఈ మొబైల్ లభిస్తుంది. ఫ్లిప్‌కార్ట్, వివో ఇండియా ఇ-స్టోర్‌తో పాటు ఇతర రిటైల్ స్టోర్‌లలో అందుబాటులో ఉంటుంది.



ఆండ్రాయిడ్ 14 ఆధారిత ఫన్‌టచ్ ఓఎస్14తో వై19ఈ మొబైల్‌ని వివో లాంచ్ చేసింది. ఆక్టాకోర్ యూనిసోక్ %ు%7225 ప్రాసెసర్‌తో దీన్ని తీసుకొచ్చారు. 6.74 అంగుళాల హెచ్‌డీం ఎల్‌సీడీ డిస్‌ప్లే ఇచ్చారు. ఇక ఫోన్ కెమెరా విషయానికొస్తే.. ఇందులో 13 ఎంపీ ప్రధాన కెమెరా, 0.08 ఎంపీ కెమెరా ఇచ్చారు. సెల్ఫీ కోసం ముందు వైపు 5 ఎంపీ కెమెరా అమర్చారు. ఏఐ ఎరేజ్, ఏఐ ఫొటో ఎన్‌హాన్స్ వంటి ఏఐ ఫీచర్లకు ఈ మొబైల్ సపోర్ట్ చేస్తుంది. 5,500%మొూష్ట్ర% బ్యాటరీ, 15%ఔ% ఫాస్ట్ ఛార్జింగ్‌తో దీన్ని తీసుకొచ్చారు. సింగిల్ ఛార్జింగ్‌తో 19 గంటల పాటు యూట్యూబ్ వీడియో ప్లే బ్యాక్ టైమ్ వస్తుందని కంపెనీ తెలిపింది.

# తల్లిగా ఆ సవాల్‌ను ఎలా ఎదుర్కోవాలని ఆలోచిస్తున్నా: దీపికా పదుకొణె



బాలీవుడ్ నటి దీపికా పదుకొణె గతేడాది ఆడబిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. తన బిడ్డతో కొంతకాలంగా సరదాగా గడిపిన దీపికా తిరిగి షూటింగ్‌లలో పాల్గొనేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈనేపథ్యంలో తల్లిగా తన కుమార్తెతో సమయం గడపడం, చిత్రీకరణలో పాల్గొనడం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు.

"ఒక తల్లిగా చిత్రీకరణలో పాల్గొనడం అనేది ఎప్పుడూ సవాలే. ప్రస్తుతం నేను నా జీవితంలో మాతృత్వపు మాధుర్యాన్ని ఆస్వాదిస్తున్నాను. ఇకపై షూటింగ్‌లలో పాల్గొనేందుకు సిద్ధమవ్వాలి. నా కుమార్తెకు తల్లిగా నా బాధ్యతలను నిర్వర్తిస్తూనే చిత్రీకరణల్లో పాల్గొనాలి. ఈ విషయంలో సలహాలు ఇచ్చేందుకు ఎంతోమంది మహిళలు ఉన్నారని నాకు తెలుసు. కానీ, ఇది నాకు అతిపెద్ద సవాలుగా కనిపిస్తోంది. దీన్ని ఎలా ఎదుర్కోవాలో ఆలోచిస్తున్నాను. కచ్చితంగా దీన్ని ఎదుర్కొంటాననే నమ్మకం నాకు ఉంది. మాతృత్వం అనేది గొప్ప అనుభూతి. ఇది నేను ఎంచుకొనే సినిమాలపై ప్రభావం చూపుతుందని నాకు తెలుసు. నేను తల్లి కాకముందు కూడా సినిమాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకున్నాను. ఇకపై కూడా అలానే తీసుకుంటాను" అని దీపికా చెప్పారు.

దీపికా చివరిసారిగా 'సింగం అగైన్' లో శక్తిమంతమైన పాత్రలో కనిపించారు. రోహిత్ శెట్టి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అజయ్ దేవ్‌గణ్, కరీనాకపూర్‌ఖాన్, రణ్‌వీర్‌సింగ్, అక్షయ్‌కుమార్‌లు కీలకపాత్రలు పోషించారు. దీనితో పాటు గతేడాది 'కల్కి 2898 ఏడీ'లో సుమతి పాత్రలో కనిపించి సందడి చేశారు. ప్రస్తుతం దీని సీక్వెల్ పనులు జరుగుతున్నాయి.



# 'లూసిఫర్'లో ఆ సీన్‌కు రజనీకాంతే స్ఫూర్తి: పృథ్వీరాజ్ సుకుమారన్

: మోహన్‌లాల్ (%వీశీష్ణుఅశ్రీఖశ్రీ%) ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'లూసిఫర్2: ఎంపురాన్ (రాజు కన్నా గొప్పవాడు)'. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో ముస్తాబవుతోంది. 2019లో విడుదలై బ్లాక్‌బస్టర్ సొంతం చేసుకున్న 'లూసిఫర్'కు (%నాబఎఅటవతీ%) సీక్వెల్‌గా ఇది రానుంది. తాజాగా 'లూసిఫర్'లోని ఓ సన్నివేశం గురించి పృథ్వీరాజ్ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు.

'లూసిఫర్' సినిమా మొత్తానికి మోహన్‌లాల్ ఎంట్రీ సన్నివేశం హైలైట్‌గా నిలిచింది. ఆ సన్నివేశానికి రజనీకాంత్ స్ఫూర్తి అని దర్శకుడు తెలిపారు. "మోహన్‌లాల్ అంటే ఎవరో చెప్పడానికి లూసిఫర్‌లో ఒక్క సన్నివేశం సరిపోతుంది. ఆ ఎంట్రీ సీన్ మొత్తాన్ని రజనీకాంత్ గురించి విన్న కథను స్ఫూర్తిగా తీసుకొని తెరకెక్కించాను. రజనీ నివాసం ఉండే పోయెస్ గార్డెన్ వీధిలో ఎప్పుడూ ఎలా ఉంటుందో ఒక వార్తా కథనంలో చదివాను. ఆ కథనాన్ని చదివిన తర్వాత రజనీకాంత్‌ని స్ఫూర్తిగా తీసుకొని ఒక సీన్ రాశాను. అదే మోహన్‌లాల్ ఎంట్రీ సీన్. సినిమాలో దానికి మంచి ఆదరణ లభించింది" అని చెప్పారు.

రజనీకాంత్‌కు పృథ్వీరాజ్ (%ూతీతీఞ్తజఅతీఖియ నాబనఎబఝతీఖఅ%) వీరాభిమాని అని తెలిసిందే. గతంలోనూ ఎన్నో సందర్భాల్లో రజనీకాంత్‌పై తనకున్న అభిమానాన్ని వ్యక్తంచేశారు. 'లూసిఫర్ 2' ట్రైలర్‌ను కూడా ఆయన మొదట రజనీకాంత్‌కు చూపించారు. రజనీ ఈ ట్రైలర్ చూసి తననెంతో ప్రశంసించారని ఆ మాటలు ఎప్పటికీ మర్చిపోలేనని ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. తాను రజనీ సినిమాకు దర్శకత్వం వహించే అవకాశం కోసం ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. ఒకసారి ఆ అవకాశం వచ్చినా డేట్స్ సర్దుబాటు చేయలేక డైరెక్ట్ చేయలేకపోయినట్లు తెలిపారు.

# 'లూసిఫర్'లో ఆ సీన్‌కు రజనీకాంతే స్ఫూర్తి: పృథ్వీరాజ్ సుకుమారన్



మోహన్‌లాల్ ( ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'లూసిఫర్2: ఎంపురాన్ (రాజు కన్నా గొప్పవాడు)'. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో ముస్తాబవుతోంది. 2019లో విడుదలై బ్లాక్‌బస్టర్ సొంతం చేసుకున్న 'లూసిఫర్'కు ( సీక్వెల్‌గా ఇది రానుంది. తాజాగా 'లూసిఫర్'లోని ఓ సన్నివేశం గురించి పృథ్వీరాజ్ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు.

'లూసిఫర్' సినిమా మొత్తానికి మోహన్‌లాల్ ఎంట్రీ సన్నివేశం హైలైట్‌గా నిలిచింది. ఆ సన్నివేశానికి రజనీకాంత్ స్ఫూర్తి అని దర్శకుడు తెలిపారు. "మోహన్‌లాల్ అంటే ఎవరో చెప్పడానికి లూసిఫర్‌లో ఒక్క సన్నివేశం సరిపోతుంది. ఆ ఎంట్రీ సీన్ మొత్తాన్ని రజనీకాంత్ ) గురించి విన్న కథను స్ఫూర్తిగా తీసుకొని తెరకెక్కించాను. రజనీ నివాసం ఉండే పోయెస్ గార్డెన్ వీధిలో ఎప్పుడూ ఎలా ఉంటుందో ఒక వార్తా కథనంలో చదివాను. ఆ కథనాన్ని చదివిన తర్వాత రజనీకాంత్‌ని స్ఫూర్తిగా తీసుకొని ఒక సీన్ రాశాను. అదే మోహన్‌లాల్ ఎంట్రీ సీన్. సినిమాలో దానికి మంచి ఆదరణ లభించింది" అని చెప్పారు.

రజనీకాంత్‌కు పృథ్వీరాజ్ (వీరాభిమాని అని తెలిసిందే. గతంలోనూ ఎన్నో సందర్భాల్లో రజనీకాంత్‌పై తనకున్న అభిమానాన్ని వ్యక్తంచేశారు. 'లూసిఫర్ 2' ట్రైలర్‌ను కూడా ఆయన మొదట రజనీకాంత్‌కు చూపించారు. రజనీ ఈ ట్రైలర్ చూసి తననెంతో ప్రశంసించారని ఆ మాటలు ఎప్పటికీ మర్చిపోలేనని ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. తాను రజనీ సినిమాకు దర్శకత్వం వహించే అవకాశం కోసం ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. ఒకసారి ఆ అవకాశం వచ్చినా డేట్స్ సర్దుబాటు చేయలేక డైరెక్ట్ చేయలేకపోయినట్లు తెలిపారు.

# ఈ సినిమా విడుదల తర్వాత నాకూ పెళ్లవుతుందేమో

నవ్వించడం కోసమే చేసిన సినిమా ఇదన్నారు సప్తగిరి. సందర్భోచితంగా పండే హాస్యం ఈ సినిమాకి ప్రధానబలం అని చెప్పారు. సహాయ దర్శకుడిగా తన ప్రయాణాన్ని ప్రారంభించిన సప్తగిరి . ఆ తర్వాత హాస్యనటుడిగా, కథానాయకుడిగా తనదైన ముద్ర వేశారు. ఇటీవల ఆయన కథానాయకుడిగా తెరకెక్కిన మరో చిత్రమే...'పెళ్లి కాని ప్రసాద్'( . ఈ నెల 21న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా సప్తగిరి బుధవారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు. ఆ విషయాలివీ... "నాకు నచ్చిన వాణిజ్య ప్రధానమైన సినిమాల్ని స్ఫూర్తిగా తీసుకొని, అదే తరహా వాణిజ్యాంశాలతో 'సప్తగిరి ఎక్స్‌ప్రెస్', 'సప్తగిరి ఎల్.ఎల్.బి', 'వజ్ర కవచధార గోవిందా' చిత్రాలు చేశా. అవి ప్రేక్షకుల్ని మెప్పించాయి. ఆ తర్వాత మళ్లీ హాస్యం ప్రధానంగా సాగే సినిమా చేయాలనుకున్నా. హాస్యనటుడిగా నేను కొత్తగా నిరూపించుకోవాల్సింది ఏమీ లేదు. కానీ స్క్రిప్ట్ ఎంపిక పరంగా నా అభిరుచిని చాటుకోవడమే ఇప్పుడున్న ఓ పెద్ద సవాల్. అందుకే మంచి కథ కోసం చాలా రోజులు ఎదురు చూశా. ఆ క్రమంలోనే వచ్చిన 'పెళ్లి కాని ప్రసాద్' కథ నచ్చి రంగంలోకి దిగా. హాస్యనటుడైన నన్ను ఈ కథ చెప్పి కడుపుబ్బా నవ్వించాడు దర్శకుడు. ఈ పాత్రని అంతే బలంగా చేసి ప్రేక్షకుల్ని నవ్వించాలనుకున్నా. ఆద్యంతం నవ్వించే చిత్రమిది. చివర్లో భావోద్వేగాలకి ఆస్కారం ఉన్నా, ఆ సన్నివేశాలు కూడా హాస్యానికి తగ్గట్టుగా మార్చి చేశాం. సమాజాన్ని ప్రతిబింబించేలా ఓ సామాజిక వ్యాఖ్యానాన్ని మేళవించిన ఈ కథతో నవ్వించాలన్న మా ప్రయత్నం వంద శాతం నెరవేరుతుంది". "పెళ్లి కాని ప్రసాద్ అనగానే హీరో వెంకటేశ్ గుర్తొస్తారు. మనం ఎప్పటికీ మరిచిపోలేని ఓ గొప్ప పాత్ర అది. కథకి తగ్గట్టుగా ఆ పాత్ర పేరే దీనికి సరైందని భావించాక, ఆ పేరుకున్న బలాన్ని పెంచేలా ఈ సినిమా ఉండాలనుకుని పనిచేశాం.



# హీరో పాత్రకు కొత్త స్టైల్ తీసుకువచ్చింది పవన్ కల్యాణే: సిద్ధు జొన్నలగడ్డ

సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా.. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'జాక్' వైష్ణవి చైతన్య కథానాయిక. ఏప్రిల్ 10న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ సినిమాలోని యూత్‌ఫుల్ సాంగ్‌ను ( విడుదల చేశారు. ఈ పాట లాంచ్ ఈవెంట్‌లో సిద్ధు జొన్నలగడ్డ, వైష్ణవి చైతన్య పాల్గొని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఆ విశేషాలు మీకోసం.

సిద్ధు: ప్రతి మనిషికి ఒక గోల్ ఉంటుంది. దాన్ని ఎలా సాధిస్తామనేది ముఖ్యం. అదే ఈ సినిమాలో చూపించారు. ఆడియన్స్‌కు వినోదాన్ని పంచడమే మా ముఖ్య ఉద్దేశం.

'ఆరెంజ్' సినిమాలో ఒక పాత్రలో నటించారు. ఇన్నేళ్ల తర్వాత బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో చేయడం ఎలా అనిపిస్తోంది?

సిద్ధు: ఆయనతో మాట్లాడినప్పుడు 'ఆరెంజ్' రోజులను గుర్తుచేసుకున్నాం.

మీ పేరు చెప్పగానే 'టిల్లు' గుర్తొస్తుంది. ఎలా అనిపిస్తుంది?

సిద్ధు: ప్రతి హీరో కెరీర్‌లో ఒక ప్రత్యేక పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుంది. నా జీవితంలో అది 'టిల్లు'.

ఇటీవల ఓ నిర్మాత తెలుగు హీరోయిన్స్ గురించి చేసిన కామెంట్స్ మిమ్మల్ని ఉద్దేశించి అని కొందరు అన్నారు. మీ అభిప్రాయం ఏంటి?

వైష్ణవి: ఆయన అలా ఎందుకు మాట్లాడారో నాకు తెలియదు. తర్వాత ఆయన క్లారిటీ ఇచ్చారు కదా!.

'బేబి' తర్వాత మీ కాంబో మరోసారి రిపీట్ అవుతుంది అన్నారు? నిజమేనా?

వైష్ణవి: ఆ ప్రాజెక్ట్ ముందుకుసాగలేదు. భవిష్యత్తులో మా కాంబోలో మరో సినిమా వస్తుందేమో చూడాలి. ఆయనతో చేయడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉన్నాను.

రామ్‌చరణ్‌తో మల్టీస్టారర్ చేసే అవకాశం ఉందా?

సిద్ధు: ఆయన 'ఆరెంజ్' సినిమాలో నటించాను. భవిష్యత్తులో అవకాశం వస్తే కచ్చితంగా చేస్తాను. రామ్‌చరణ్‌తో నటించడం నాకు ఇష్టం.

దర్శకుడు భాస్కర్‌కు ప్రస్తుతం సక్సెస్ రేట్ లేదు. ఆయనతో చేయాలని ఎందుకు అనిపించింది?

సిద్ధు: దర్శకుడి ప్రతిభను చూస్తాను కానీ.. ఆయన హిట్ సినిమాలు తీస్తున్నారా, లేదా అని నేనెప్పుడూ ఆలోచించలేదు. బొమ్మరిల్లు భాస్కర్ ఎప్పుడూ కొత్త కాన్సెప్ట్‌తోనే చేస్తారు. ఆ నమ్మకంతోనే చేశాను.

వైష్ణవి చైతన్యతో చేయడం ఎలా అనిపించింది?

సిద్ధు: బేబి సినిమాలో వైష్ణవి పాత్రకు ఎంత ప్రాధాన్యం ఉందో 'జాక్'లో కూడా అలానే ఉంటుంది.

పవన్ కల్యాణ్ 'ఖుషి'లో ఒక స్టైల్ ఉంటుంది. మళ్లీ అలాంటి స్టైల్ మీ సినిమాల్లో కనిపిస్తుంది.. ఎలా అనిపిస్తుంది?

సిద్ధు: ఆయనతో నన్ను పోల్చడమే నాకు ప్రశంసతో సమానం. సినిమాల్లో హీరో పాత్రకు ఒక స్టైల్ తీసుకువచ్చింది పవన్‌కల్యాణే. ఆయనలా నేను కనిపించడం ప్లాన్ చేసుకున్నది కాదు. నాకు తెలిసినట్లు నటించాను. అలా గుర్తింపు వచ్చిందంతే.

పాట హిట్ కావాలంటే హుక్ స్టెప్స్ ఉండాలని తమన్ అన్నారు? దీనిపై మీ అభిప్రాయం?

సిద్ధు: కచ్చితంగా ఒక పాట హిట్ కావాలంటే హుక్ స్టెప్ ఉండాల్సిందే.

గమనిక: ఈనాడు.నెట్‌లో కనిపించే వ్యాపార ప్రకటనలు వివిధ దేశాల్లోని వ్యాపారస్తులు, సంస్థల నుంచి వస్తాయి. కొన్ని ప్రకటనలు పాఠకుల అభిరుచిననుసరించి కృత్రిమ మేధస్సుతో పంపబడతాయి. పాఠకులు తగిన జాగ్రత్త వహించి, ఉత్పత్తులు లేదా సేవల గురించి సముచిత విచారణ చేసి కొనుగోలు చేయాలి. ఆయా ఉత్పత్తులు / సేవల నాణ్యత లేదా లోపాలకు ఈనాడు యాజమాన్యం బాధ్యత వహించదు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకి తావు లేదు.

# 10వ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ అమలు: పోలీసు కమీషనర్ గౌస్ ఆలం

కరీంనగర్, మార్చి 20(భారత శక్తి):మార్చి 21 నుండి ఏప్రిల్ నెల 4వ తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 %దీచీూ% యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబందించిన ఉత్తుర్వులు గురువారంనాడు వెలువడ్డాయని చెప్పారు. ఈ ఉత్తుర్వుల ప్రకారం పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు ఐదు వందల మీటర్ల దూరం వరకు ఇద్దరికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు.అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, మూసివేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు కరీంనగర్ పోలీసు కమీషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్



పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని కరీంనగర్ పోలీసు కమీషనర్ తెలిపారు.

# కస్తాల శ్రావణ్ కుమార్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



భారత శక్తి సూర్యాపేట జిల్లా బ్యూరో, మార్చి 20:ఇటీవలే హుజూర్ నగర్ రోడ్డు ప్రమాదం లో మరణించిన హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ 11 వార్డ్ మాజీ కౌన్సిలర్ కస్తాల శ్రావణ్ కుమార్ పెదకర్మ సందర్భంగా గురువారం శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి హుజూర్ నగర్ నియజకవర్గం మైనార్టీ ప్రెసిడెంట్ షేక్ సైదా,గౌడ్ సొసైట్ ప్రెసిడెంట్ 19వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వల్లపుదాస్ కృష్ణ గౌడ్ లు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రవణ్ కుమార్ అందర్నీ ప్రేమ సోదర భావంతో పలకరిస్తారని, ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ప్యారానగర్ డంపింగ్ యార్డ్ సమస్యపై ప్రజా బ్యాలెట్

గుమ్మడిదల(సంగారెడ్డి )భారతశక్తి ప్రతినిధి, మార్చి 20: సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని నల్లవల్లి ప్యారానగర్ లో ఏర్పాటు చేస్తున్నటువంటి డంపింగ్ యార్డ్ ను వ్యతిరేకిస్తూ 21 మార్చ్ శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రజా బ్యాలెట్ నిర్వహిస్తున్నట్లు మండల జేఏసీ నాయకులు చిమ్ముల జైపాల్ రెడ్డి, మల్లేష్ గౌడ్ తెలిపారు.ఈ ఓటింగ్ లో మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జేఏసీ పిలుపునిచ్చింది. ప్రజాసంఘాల పోరాట వేదిక నిర్ణయం మెరకు



ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని గ్రామాల ప్రజలు సహకరించాలని జెఏసి కోరారు.

# ఆకతాయిలాట కట్టించి మహిళలకు రక్షణ కల్పించేది షీ టీం: ఎస్సై హైమ.




మంచిర్యాల, మార్చి 20 (భారతశక్తి): పట్టణంలోని విశ్వనాథ ఆలయ కాలక్షేప మండపంలో మహిళా తరంగణి మహిళా దినోత్సవ వేడుకల్లో షీ టీం ఎస్ ఐ హైమ పాల్గొని షీ టీ%శీ% మీద అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా షీ టీం ఎస్ ఐ మాట్లాడుతూ ఆకతాయిల ఆట కట్టించి మహిళలకు రక్షణ కల్పించేది షి టీం కర్తవ్యం అన్నారు.

పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్గురించి, మహిళలు ఏదైనా సమస్య వస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, అలాగే సైబర్ నేరాల గురించి తెలిపారు. వచ్చిన ఫిర్యాదు పై తక్షణమే షీ టీం పోలీసులు స్పందించి సంబంధిత విభాగాలకు సమాచారం అందజేయడం ద్వారా ఫిర్యాదు చేసిన మహిళకు షీ టీం బృందాలు సహాయం చేస్తాయని తెలిపారు. ఆకతాయిల నుండి మరి ఏ ఇతర వేధింపులకు గురవుతున్న మహిళలు ఫిర్యాదు చేయాలనుకుంటే 6303923700 నెంబర్ సంప్రదించాలని కోరారు. అలాగే అత్యవసర సమయంలో డయల్ 100 కి ఫిర్యాదు చేయాలన్నారు, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి అర్పిత రెడ్డి గారు, షీ టీం సభ్యులు కానిస్టేబుల్ శ్రావన్ కుమార్ మరియు మహిళా కానిస్టేబుల్ జ్యోతి, శ్రీలత,మమత సభ్యులు, పాల్గొన్నారు.

# ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సీపీ గౌష్ ఆలం



కరీంనగర్, మార్చి 20(భారత శక్తి):కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని రూరల్ డివిజన్ ఏసీపీ కార్యాలయాన్ని బుధవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం సందర్శించారు. ముందుగా సీపీని పులాబొకేతో ఎసిపి స్వాగతం పలికారు.డివిజన్ పరిధిని అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. అర్బన్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతున్నందున, వాటి బారిన పడకుండా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హొల్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు.గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా, పి.డి.ఎస్. బియ్యం, పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం, వంటి వాటిని గుర్తించి తగిన కేసులు నమోదు చేసి, వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ తో పాటు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# చార్లెట్ చారిటబుల్ ఫౌండేషన్ జాటోత్ డేవిడ్ రాజు ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఫ్యాడ్స్, పెన్నులు,కంబాక్స్ లు పంపిణి

నూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) మార్చి 20:సూర్యాపేట జిల్లా మునగాల మండల కేంద్రం లోని ట్రినీటి ఇంగ్లిష్ మీడియాం హై స్కూల్ విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు, కంభాక్స్ లు చార్లేట్ చారిటబుల్ ఫౌండేషన్ సూర్యాపేట సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు జాటోతు డేవిడ్ రాజు, జనరల్ సెక్రటరీ జాటోతు శేఖర్ ల ద్వారా అందించగా ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధి గా మునగాల సబ్ - ఇన్స్పెక్టర్ బి. ప్రవీణ్ కుమార్ పాల్గొని వారి చేతుల మీదుగా పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ప్యాడ్లు, పేన్నులు ,జామెంట్రీ బాక్స్ లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్లు ఎక్కువ గా వాడటం ద్వారా సైబర్ నేరాలకు గురి కావాల్సి వస్తుందని,పదవ తరగతి వరకు ఫోన్లు అతిగా వాడకుండా అవసరము మేరకే వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం ఏ.ఎ.స్సై శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డయాల్ నెం. 100 మరియు సైబర్ నెం 1930 నెంబర్లను ప్రతి విద్యార్థి గుర్తుపెట్టుకొని అవసరమున్న మేరకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం చార్లేట్ చారిటబుల్ పౌడేషన్ అధ్యక్షులు డేవిడ్ రాజు



మాట్లాడుతూ సెల్ పోన్ కంటే పుస్తకము భవిషత్ ను తీర్చి దిద్దుతుందని, మీరు బాగా పరీక్షలు రాసి ఉన్నతమైన మార్కులు సంపాదించి తల్లి తండ్రులకు, స్కూల్ కు మంచి పేరు తేవాలని, మీ భౌవిషత్ కు పదవ తరగతి మార్కులు చాలా ఉపయోగ పడతాయాన్ని అన్నారు.ఈ కార్యక్రమం లో జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్. ఎన్. హెచ్. ఆర్. ఎఫ్) మీడియా కన్వీనర్ దుర్గం ప్రభాకర్, పాఠశాల అధినేత శ్రీమతి జానకీ వనజ, ప్రిన్సిపాల్ ముల్లంగి జాకబ్ రాజు ఉపాధ్యాయ బృందం, ఏర్పుల క్రిస్టోఫర్, జిల్లపెల్లి సైదులు తదితరులు పాల్గోన్నారు.

# అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యానిధికి దరఖాస్తుల స్వీకరణ:జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి పోటు రవీందర్ రెడ్డి.

మంచిర్యాల, మార్చ్ 20 (భారత శక్తి):రాష్ట్ర ప్రభుత్వం 2025 సంవత్సరానికి గాను జిల్లాలోని ఎస్.సి. విద్యార్థినీ, విద్యార్థుల ఉన్నత చదువుల కొరకు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం ద్వారా ఆర్థిక సహాయం కోసం అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి పోటు రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్య నిధి (స్ప్రింగ్ సీజన్ కొరకు) క్రింద ప్రభుత్వ ఆర్థిక సహాయం కోసం ఏదేని 4 సం? డిగ్రీ చదివిన / వివరి సం? చదువుతున్న వారు దరఖాస్తు చేసుకోవాలని, ఎస్.సి. విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత చదువుల కొరకు అమెరికా, ఇంగ్లాండ్, స్విట్జర్లాండ్, కెనడా, న్యూజిలాండ్, సింగపూర్, సౌత్ కొరియా తదితర దేశాలలో ఉన్నత చదువులు చదివేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు వే 19వ తేదీ లోగా ఆన్లైన్లో %https:/ telanganaepass.cgg.gov.in% వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

# చిన్నపాపకు ఈ టెస్టులు, స్కాన్లు చేయించడం అవసరమా?



మా పాపకు ఆర్నెల్లు. జ్వరంగా ఉందంటే పీడియాట్రిషన్ దగ్గరకు తీసుకెళ్లాం. జలుబు, దగ్గు లాంటివేం లేవు. పరీక్షలు చేస్తే యూరిన్లో ఇన్ఫెక్షన్ ఉందని తెలిసింది. యాంటిబయాటిక్స్ ఇస్తే జ్వరం తగ్గింది. అయినా కూడా ఇంకా వేరే టెస్టులు, స్కాన్లు చేయాలని వైద్యులు సూచించారు. చిన్నపాపకు ఈ టెస్టులు, స్కాన్లు చేయించడం అవసరమా? సలహా ఇవ్వండి.

%మీరు చెప్పిన వివరాల ప్రకారం మీ పాపకు యూరినల్ ఇన్ఫెక్షన్ ఉన్నట్టు తెలుస్తున్నది. మామూలుగా జలుబు, దగ్గుతో జ్వరం ఉన్నట్లయితే వాటికి సంబంధించిన వైరస్ కారణంగా భావించొచ్చు. కానీ, జలుబు లేకుండా జ్వరం వస్తే యూరిన్ ఇన్ఫెక్షన్ కావొచ్చని అనుమానిస్తారు. అటువంటి సమయంలోనే మీ వైద్యుడు యూరిన్ టెస్టులు చేయించారు.

యూరిన్ ఇన్ఫెక్షన్ నిర్ధారణ అయ్యింది. అది మూత్రాశయానికే పరిమితమయ్యిందా? లేక మూత్రపిండాల వరకు పాకిందా? అనే విషయం తెలుసుకునేందుకు అల్ట్రాసౌండ్ స్కాన్ చేస్తారు. అంతేకాకుండా మూత్రనాళాలు, మూత్రపిండాలు, మూత్రాశయంలో ఏమైనా పుట్టుకతోనే నిర్మాణపరమైన లోపాలేమైనా ఉన్నాయేమో పరిశీలిస్తారు. ఇంకా ఎంసీయూజీ (మైక్చురేటింగ్ సిస్టోయూరెత్రోగ్రామ్) చేయడం కూడా చాలా ముఖ్యం. ఎందుకంటే ఒకవేళ మూత్రపిండాల్లో తయారైన మూత్రం మూత్రనాళాల ద్వారా మూత్రాశయంలోకి చేరుతుంది.

మూత్రాశయం నుంచి మూత్రం తిరిగి మూత్రనాళాల్లోకి రాకూడదు. అలా రావడం వల్ల తరుచూ ఇన్ఫెక్షన్లు వస్తుంటాయి. అందుకే టెస్టులు చేస్తారు. ఇన్ఫెక్షన్ ప్రభావం ఏ మేరకు ఉంటుందో తెలుసుకునేందుకు డీఎంఎస్ఏ (డైమెర్క్యాప్టో సక్సినిక్ యాసిడ్) స్కాన్ చేస్తారు. దీనిద్వారా కిడ్నీల్లో స్కార్ ఏమైనా ఏర్పడిందా? అని తెలుసుకునేందుకు కూడా టెస్టులు చేయిస్తారు. కాబట్టి ఈ టెస్టులన్నీ చేయించడం మంచిది.

# భద్రకాళి చెరువు పూడికతీత పనులను మరింత వేగవంతం చేయాలి: రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

వరంగల్ బ్యూరో(భారత శక్తి)మార్చి20: వచ్చే వానకాలం సీజన్ రాకకు ముందుగానే భద్రకాళి చెరువు పూడికతీత పనులు పూర్తి కావాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం భద్రకాళి చెరువు పూడికతీత పనులను వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె అర్.నాగరాజు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య



శారద, సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు పూడికతీత పనుల వివరాలను కలెక్టర్, అధికారులు మంత్రికి వివరించారు. ప్రతిరోజు చెరువు పూడికతీత పనులు కొనసాగుతున్నాయని, సోమవారం నుండి విద్యుత్ లైట్లను, తగినంత సిబ్బందిని ఏర్పాటు చేసి రాత్రి వేళలోనూ పూడికతీత మట్టి తరలింపు ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య మంత్రి కి వివరించారు. అదేవిధంగా పూడిక మట్టిని తీసుకుని వెళ్లి వచ్చే వాహనాలకు రెండు వైపులా అంతర్గత రోడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు ఉన్న మార్గం ద్వారా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా మరో మార్గాన్ని సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. చెరువు పూడికతీత పనులు, అందుకు సంబంధించిన ఏర్పాట్లను సాగునీటి పారుదల శాఖ ఈఈ శంకర్ మంత్రికి వివరించారు. అదేవిధంగా జూ పార్క్ వైపు నుండి వచ్చే మురుగునీరును భద్రకాళి చెరువులో చేరకుండా ప్రణాళికను రూపొందిస్తే బాగుంటుందని కుడా ఛైర్మన్ వెంకట్రాంరెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి స్పందిస్తూ చెరువులోకి మురుగు నీరు చేరకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా బయటికి వెళ్లేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం నాటికి చెరువు పూడికతీత పనులు పూర్తయ్యే విధంగా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. చెరువు పూడికతీయడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కుడా పీవో అజిత్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy